జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి | శుక్రవారం 21 ఫిబ్రవరి 2025 | సంపుటి : 17 | సంచిక : 294 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516
విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి
Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# ఇష్టానుసారం చేస్తానంటే కుదరదు



- జగన్ ఎన్నికల కోడ్ ఉల్లంఘించారు
- మీడియాతో సీఎం చంద్రబాబు
- జగన్ కు చంద్రబాబు కౌంటర్
- ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పుడు జగన్ గుంటూరు మిర్చి యార్డుకు వెళ్లడంపై చంద్రబాబు మండిపాటు
- అక్రమాలు చేసేందుకు పోలీసుల రక్షణ ఇవ్వాలంటే ఎలాగని ప్రశ్న

ప్రజాజ్యోతి ఢిల్లీ,

వైసీపీ అధినేత జగన్ కు ముఖ్యమంత్రి చంద్రబాబు కౌంటర్ ఇచ్చారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా జగన్ గుంటూరు మిర్చి యార్డు పర్యటనకు వెళ్లడంపై సీఎం మండిపడ్డారు. ఈసీ ఆదేశాలను ఉల్లంఘించి ఇష్టానుసారం చేస్తానంటే కుదరదని చెప్పారు. అక్రమాలు చేస్తా... పోలీసుల రక్షణ ఇవ్వాలంటే ఎలాగని ప్రశ్నించారు. రాజకీయ నాయకులు ప్రజాస్వామ్యయుతంగా ప్రవర్తించాలని అన్నారు. రౌడీయిజం చేయడం సరికాదని అన్నారు. ఈ ఏడాది ఎప్పుడూ లేనంతగా మిర్చి రేట్లు పడిపోయాయని చంద్రబాబు చెప్పారు. విదేశాల్లో - మిగతా3లో



## ఢిల్లీ సీఎంగా రేఖ గుప్తా.. ప్రమాణం

- రేఖా గుప్తాతో ప్రమాణం చేయించిన లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనా
- ఢిల్లీ 9వ ముఖ్యమంత్రిగా హిందీలో ప్రమాణం చేసిన రేఖ గుప్తా..
- ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా సహా బీజేపీ, ఎన్డీఏ కూటమికి చెందిన ముఖ్యనేతలు హాజరు



## ప్రతి జిల్లా కేంద్రాల్లో ఇ.ఎస్.ఐ. డిస్పెన్సరీ

విశాఖ ఫార్మాసిటీలో సి.ఎస్.ఆర్. నిధులతో మొబైల్ ఐ.సి. యూనిట్

రాష్ట్ర కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్

ప్రజాజ్యోతి అమరావతి

కార్మికులకు ఉచితంగా ఉత్తమ వైద్య సేవలు అందజేయాలనే లక్ష్యంతోనే ఇ.ఎస్.ఐ. ఆసుపత్రులను ఏర్పాటు చేయడం జరిగిందని, అయితే అటు వంటి లక్ష్యానికి విఘాతం కల్పించే విధంగా ప్రవర్తించే వైద్యులు, సిబ్బందిని ఏమాత్రం ఉపేక్షించబోమని రాష్ట్ర కార్మిక, ప్యాక్టరీలు, బాయిలర్స్, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ శాఖా మంత్రి వాసంశెట్టి సుభాష్ హెచ్చరించారు. రాజమండ్రి ఇ.ఎస్.ఐ. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల చూపుతున్న నిర్లక్ష్య ధోరణిని స్వయంగా గమనించిన తదుపరే ఐదుగురు వైద్యులను, నలుగురు ఔట్ సోర్సింగ్ సిబ్బందిని సస్పెండ్ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. గురువారం - మిగతా3లో



## లోక్‌పాల్ జారీ చేసిన ఉత్తర్వులపై స్టే

- లోక్‌పాల్ ఆదేశాలపై ఆందోళన వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు
- న్యాయవ్యవస్థ స్వాతంత్ర్యంపై ఆందోళన కలిగించే అంశం
- లోక్‌పాల్ రిజిస్ట్రార్, హైకోర్టు న్యాయమూర్తిపై ఫిర్యాదు చేసిన వ్యక్తికి సైతం నోటీసులు
- కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు..!



## వెలిగొండ పనులు పూర్తికాకనే జాతికి అంకితం చేశారు

ప్రాజక్టు పూర్తికి మరో రూ.4 వేల కోట్లు కావాలి

అదనంగా 2 ఏళ్ల సమయం

జగన్ ప్రభుత్వ పనితీరుపై ధ్వజమెత్తిన జలవనరుల శాఖ మంత్రి రామానాయుడు

ప్రజాజ్యోతి అమరావతి

వెలిగొండ ప్రాజక్టు పనులను పూర్తి చేయకుండానే జాతికి అంకితం చేసిన ఘనత గత జగన్ ప్రభుత్వానిదని, ఆ ప్రాజక్టు పూర్తి కావాలంటే దాదాపు రూ.4 వేల కోట్ల నిధులతో పాటు 2 ఏళ్ల సమయం పడుతుందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ 4.50 లక్షల ఎకరాలకు సాగు నీరు, 25 లక్షల మందికి త్రాగు నీరు అందజేసే వెలిగొండ ప్రాజక్టు ప్రధాన పనులు ఏవీ పూర్తి చేయకుండా రైతులను గృహనిర్బంధ చేసి పటిష్టమైన బందోబస్తు మద్య ఆ ప్రాజక్టును జాతికి అంకితం చేయడం జరిగిందన్నారు. శ్రీ శైలం వద్ద నున్న హెడ్ రెగ్యులేటరీ, రిటైనింగ్ వాల్ పనులు, మొదటి, రెండవ సొరంగం పనులను, - మిగతా3లో

# ఏపీలో హాట్ పాలిటిక్స్

ఆంధ్రప్రదేశ్‌లో ఎండలతోపాటు రాజకీయం కూడా వేడెక్కింది. అసెంబ్లీకి ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నిస్తున్న ప్రభుత్వానికి జనంలో ఉంటూనే జగన్ మోహన్ రెడ్డి బదులిస్తున్నారు. ప్రశ్నలు సంధిస్తున్నారు. అటు నుంచి అధికార పార్టీ నేతలు కూడా ఘాటుగానే బదులిస్తున్నారు. మరోవైపు షర్మిల ఇద్దరిపై విరుచుకుపడుతున్నారు. మొత్తానికి ఆంధ్రప్రదేశ్ రాజకీయం మిర్చి మసాలగా మారింది. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి స్పీడ్ పెంచినట్టు కనిపిస్తున్నారు.




ప్రజాజ్యోతి విజయవాడ

ఆంధ్రప్రదేశ్‌లో ఎండలతోపాటు రాజకీయం కూడా వేడెక్కింది. అసెంబ్లీకి ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నిస్తున్న ప్రభుత్వానికి జనంలో ఉంటూనే జగన్ మోహన్ రెడ్డి బదులిస్తున్నారు. ప్రశ్నలు సంధిస్తున్నారు. అటు నుంచి అధికార పార్టీ నేతలు కూడా ఘాటుగానే బదులిస్తున్నారు. మరోవైపు షర్మిల ఇద్దరిపై విరుచుకుపడుతున్నారు. మొత్తానికి ఆంధ్రప్రదేశ్ రాజకీయం మిర్చి మసాలగా మారింది. మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి స్పీడ్ పెంచినట్టు కనిపిస్తున్నారు. మంగళవారం జైల్లో వంశీని పరామర్శించారు. బుధవారం గుంటూరు మిర్చియార్డ్‌కు వెళ్లారు. అక్కడ రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన... ఆంధ్రప్రదేశ్‌లో రైతులు సంతోషంగా లేరని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి న్యాయం జరగడం లేదని విమర్శించారు. - మిగతా3లో



## రైతులకు ఇచ్చిన హామీలు ఏవి

- యూపీ బడ్జెట్‌పై అఖిలేష్ యాదవ్ కీలక వ్యాఖ్యలు
- ఇది 2024-2025 సంవత్సరపు బడ్జెట్ కంటే 9.8 శాతం ఎక్కువ కావడం విశేషం
- యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి సంబంధించి అనేక హామీలు ఇచ్చినప్పటికీ, అవన్నీ నెరవేరలేదు

# ఒకటో తేదీ నుంచి ఇంటర్ పరీక్షలు



1535 పరీక్ష కేంద్రాల ఏర్పాటు

పరీక్షా కేంద్రాల్లో అవసరమైన కనీస సౌకర్యాలు కల్పనకు ఏర్పాట్లు

ఫిర్యాదులు స్వీకరణకు రాష్ట్ర స్థాయిలో కంట్రోల్ రూమ్ నంబరు:1800 425 1531

ఏర్పాట్లను సమీక్షించిన సీఎస్ విజాయనంద్

# ఢిల్లీ సీఎంగా రేఖ గుప్తా.. ప్రమాణం




**న్యూఢిల్లీ :** ఢిల్లీ నూతన ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా ప్రమాణ స్వీకారం చేశారు. రేఖా గుప్తాతో లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనా ప్రమాణం చేయించారు. ఢిల్లీ 9వ ముఖ్యమంత్రిగా రేఖ గుప్తా.. హిందీలో ప్రమాణం చేశారు. సీఎంతోపాటు.. ఆరుగురు మంత్రులుగా ప్రమాణం చేశారు. పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ, మంజీందర్ సింగ్ సిర్సా, రవీంద్ర ఇంద్రరాజ్, కపిల్ మిశ్రా, ఆశిష్ సూద్, పంకజ్ సింగ్ కూడా మంత్రులుగా ప్రమాణం చేశారు. వీరితో లెఫ్టినెంట్ గవర్నర్ సక్సేనా ప్రమాణం చేయించారు రామ్‌లీలా మైదానంలో ఢిల్లీ సీఎం ప్రమాణస్వీకారోత్సవం ఘనంగా జరిగింది.. ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా సహా బీజేపీ, ఎన్డీఏ కూటమికి చెందిన ముఖ్యనేతలు హాజరయ్యారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తోపాటు.. ఎన్డీఏ పాలిత రాష్ట్రాల సీఎంలు, పలువురు డిప్యూటీ సీఎంల హాజరయ్యారు. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో.. ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది.. పవన్ కల్యాణ్, చంద్రబాబుతో ప్రధాని మోదీ ప్రత్యేకంగా ముచ్చటించారు.. సీఎం రేఖా గుప్తా బిజెపి నుంచి ఢిల్లీకి నాల్గో ముఖ్యమంత్రిగా, కేంద్ర పాలిత ప్రాంతానికి నాల్గో మహిళా ముఖ్యమంత్రి. ఆమె కంటే ముందు బ్రహ్మ ప్రకాష్ యాదవ్, గుర్ముఖ్ నిహాల్ సింగ్, మదన్ లాల్ ఖురానా, సాహిబ్ సింగ్ వర్మ, సుష్మా స్వరాజ్, షీలా దీక్షిత్, అరవింద్ కేజ్రీవాల్, అతిషి ఢిల్లీకి ముఖ్యమంత్రులుగా పని చేశారు. ప్రకాష్ యాదవ్, నిహాల్ సింగ్, షీలా దీక్షిత్ కాంగ్రెస్ నుంచి సీఎంలు అయితే కేజ్రీవాల్, అతిషి ఆప్ నుంచి ముఖ్యమంత్రులు అయ్యారు. మదన్ లాల్ ఖురానా, సాహిబ్ సింగ్ వర్మ, సుష్మా స్వరాజ్ బిజెపి నుంచి సీఎం సీటులో కూర్చొన్నారు. ఇందులో ఒక్క షీలా దీక్షిత్ మాత్రమే మూడు పర్యాయాలు పదవీ కాలంం పూర్తి చేసుకున్నారు. తర్వాత కేజ్రీవాల్ ఒకరు మాత్రమే ఐదేళ్లు పదవీ కాలం పూర్తి చేసుకున్నారు. మిగతా వాళ్లు ఎవరూ ఐదేళ్ల కాలం పదవిలో ఉండలేకపోయారు. రేఖ గుప్తా తర్వాత ఇతర క్యాబినెట్ సభ్యులతో ఒఉ వినయ్ కుమార్ సక్సేనా పదవీ ప్రమాణం చేయించారు. రేఖ గుప్తా తర్వాత పర్వేష్ వర్మ ఢిల్లీ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. మంత్రిగా ఆశిష్ సూద్ ప్రమాణ స్వీకారం చేశారు. మంజీందర్ సింగ్ సిర్సా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. రవీందర్ సింగ్ ఇంద్రాజ్ కూడా మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తర్వాత కపిల్ మిశ్రా, పంకజ్ సింగ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ వారందరి పేర్లను ఈ ఉదయం ప్రకటించారు. ప్రమాణ స్వీకారం తర్వాత, ప్రతి ఒక్కరి మంత్రిత్వ శాఖలు నిర్ణయిస్తారు. బిజెపి తన మంత్రివర్గంలో జాట్‌లు, పంజాబీలు, పూర్వాంచల్ నాయకులను తీసుకునేలా జాగ్రత్తలు తీసుకుంది.

షాలిమార్ బాగ్ నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన రేఖా గుప్తా గతంలో మున్సిపల్ కౌన్సిలర్‌గా ఉన్నారు. హర్యానాలోని జింద్ జిల్లాలో జన్మించిన ఈమె రెండేళ్ల వయసులోనే కుటుంబంతో కలిసి ఢిల్లీలో స్థిరపడ్డారు. తండ్రి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఉద్యోగి. 1993లో దౌలత్ రామ్ కళాశాలలో చదువుతూ ఆర్ఎస్ఎస్ భావజాలానికి ఆకర్షితులయ్యారు. ంఃఖలో చేరారు. అలా వివిధ పదవుల్లో పని చేశారు. ఆమె ఢిల్లీ విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘం (ఆజూజ)కి 1995 నుంచి 1996 వరకు జనరల్ సెక్రటరీగా పని చేశారు. 1996 నుంచి 1997 వరకు అధ్యక్షురాలిగా కూడా ఉన్నారు. 2002లో బిజెపిలో చేరి త్వరగా ఎదిగి భారతీయ జనతా యువ మోర్చా ఢిల్లీ యూనిట్ కార్యదర్శి అయ్యారు. 2005 వరకు ఆ సంస్థ జాతీయ కార్యదర్శిగా పనిచేశారు. ఆమె ఢిల్లీ బిజెపి మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి, బిజెపి మహిళా మోర్చా జాతీయ ఉపాధ్యక్షురాలు, ఉత్తరప్రదేశ్ మహిళా మోర్చా జాతీయ ఇన్‌ఛార్జ్‌తో సహా వివిధ పదవులు చేపట్టారు. బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యురాలిగా కూడా ఉన్నారు. 2015లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఆప్ అభ్యర్థి బందన కుమారి చేతిలో ఓడిపోయారు. 2020లో ఆమె మళ్లీ పోటీ చేసినా అదే ఫలితం వచ్చింది. 2022లో జరిగిన ఢిల్లీ మున్సిపల్ ఎన్నికల్లో షాలిమార్ బాగ్ వార్డు నుంచి విజయం సాధించారు. తరువాత మేయర్ ఎన్నికకు నామినేట్ అయ్యారు. ఆప్ అభ్యర్థి షెల్లీ ఒబెరాయ్ చేతిలో ఓడిపోయారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సీటు వచ్చింది. మరోసారి బందన కుమారిపై పోటీ చేశారు. 29,595 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. ఆమెకు ఇద్దరు పిల్లల. కుమార్తె ఆస్ట్రేలియాలో పోస్ట్ గ్రాడ్యుయేట్ చేస్తున్నారు. కుమారుడు తమిళనాడులోని వెల్లూరులో ఇంజనీరింగ్ డిగ్రీ చదువుతున్నాడు. ఢిల్లీ అసెంబ్లీలో మొత్తం 70 స్థానాలుంటే ఏకంగా 48 చోట్ల ఃఏఖ అభ్యర్థులు ఘన విజయం సాధించారు. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ గడ్డపై ఇంతటి ఘన విజయాన్ని అందించిన ఓటర్లకు ప్రధాని మోదీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. అద్భుతమైన విజయం తర్వాత ఢిల్లీ అఓగా ఎవరికి ఛాన్స్ ఇస్తారనే దానిపై చాలా చర్చలే జరిగాయి. ఫిబ్రవరి 8న ఫలితాలు వస్తే నిన్న రాత్రి వరకూ అఓ ఎవరనే సస్పెన్స్ కొనసాగింది. చివరికి తొలిసారి ఓంంగా గెలిచినా రేఖా గుప్తా వైపే ఃఏఖ అధిష్టానం మొగ్గుచూపింది.

# లోక్‌పాల్ జారీ చేసిన ఉత్తర్వులపై స్టే



**న్యూ డిల్లీ :** హైకోర్టు న్యాయమూర్తులను విచారించే అధికారం ఉందని పేర్కొంటూ లోక్‌పాల్ జారీ చేసిన ఉత్తర్వులపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. లోక్‌పాల్ ఇచ్చిన ఆదేశాలపై ఈ సందర్భంగా సుప్రీంకోర్టు అసంతృప్తిని, ఆందోళనను వ్యక్తం చేసింది. ఇది చాలా ఆందోళనకరమైన విషయమని పేర్కొంది. న్యాయవ్యవస్థ స్వాతంత్ర్యంపై కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. అదే సమయంలో లోక్‌పాల్ రిజిస్ట్రార్, హైకోర్టు న్యాయమూర్తిపై ఫిర్యాదు చేసిన వ్యక్తికి సైతం నోటీసులు ఇచ్చింది. వాస్తవానికి, హైకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తిపై వచ్చిన ఫిర్యాదును లోక్‌పాల్ విచారించింది. లోకాయుక్త చట్టం 2013 ప్రకారం హైకోర్టు న్యాయమూర్తులను విచారించే అధికారం ఉందంటూ జనవరి 27న ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకొని విచారణ చేపట్టింది. లోక్‌పాల్ ఉత్తర్వులపై స్టే ఇచ్చిన కోర్టు.. సదరు హైకోర్టు న్యాయమూర్తి పేరును బహిర్గతం చేయొద్దని, జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ అభయ్ ఓకా ధర్మాసనం ఆదేశించింది. న్యాయమూర్తి పేరును గోప్యంగా ఉంచాలని ఫిర్యాదుదారుడికి స్పష్టం చేసింది. కేసు విచారణను మార్చి 18 వరకు వాయిదా వేసింది. కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా విచారణకు హాజరయ్యారు. హైకోర్టు న్యాయమూర్తులు లోక్‌పాల్, లోకాయుక్త చట్టం 2013 పరిధిలోకి ఎప్పటికీ రారని స్పష్టం చేశారు. జనవరి 27న, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఏఎం ఖాన్విల్కర్ నేతృత్వంలోని లోక్‌పాల్ తన ఉత్తర్వులో లోక్‌పాల్ చట్టం ప్రకారం.. హైకోర్టు న్యాయమూర్తులు కూడా లోక్‌పాల్ పరిధిలోకి వస్తారని పేర్కొన్నారు. ఓ ఫిర్యాదుపై విచారణ సందర్భంగా ఆదేశాల్లో పేర్కొన్నారు. ఒక ప్రైవేట్ కంపెనీకి సంబంధించిన కేసులో సిట్టింగ్ హైకోర్టు న్యాయమూర్తి అదనపు జిల్లా న్యాయమూర్తి, మరొక హైకోర్టు న్యాయమూర్తిని ప్రభావితం చేయడానికి ప్రయత్నించారని ఆరోపించారు. లోక్‌పాల్ ఆదేశాలను సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకొని విచారణ జరుపుతున్నది. లోక్‌పాల్ వివరణ సైతం కోరింది.

# భారత్‌లో మరెవర్నో గెలిపించేందుకే ఆ నిధులు

**భారత్‌లో ఓటింగ్ శాతం కోసం మనమెందుకు ఖర్చు చేయాలి?**

**బైడెన్ ప్రభుత్వంపై ట్రంప్ ఆరోపణలు**



**వాషింటోన్ :** భారత్‌లో ఓటర్ల సంఖ్యను పెంచడానికి అమెరికా ప్రభుత్వం అందజేసే 21 మిలియన్ డాలర్లను ఇక నుంచి నిలిపివేస్తున్నట్టు ట్రంప్ యంత్రాంగంలో కీలక పాత్ర పోషిస్తున్న మస్క్ నేతృత్వంలోని డోజ్ విభాగం ఇటీవలే ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ అంశం ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. నిధులు నిలిపివేతపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా మరోసారి స్పందించారు. ఈ మేరకు గత బైడెన్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. భారత్‌లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ఉద్దేశించిన 21 మిలియన్ డాలర్ల నిధులతో అక్కడున్న 'మరెవరి' గెలుపు కోసమో బైడెన్ పనిచేశారని ఆయన ఆరోపించారు. బుధవారం రాత్రి మియామిలో నిర్వహించిన ఎఫ్ఐఐ ప్రియారిటీ సదస్సులో ట్రంప్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నిధుల అంశాన్ని ప్రస్తావించారు. భారత్‌లో ఓటింగ్ శాతం కోసం మనమెందుకు 21 మిలియన్ డాలర్లను ఖర్చు చేయాలి? అని ప్రశ్నించారు. ఆ దేశం (భారత్‌ను ఉద్దేశించి)లో మరెవర్నో గెలిపించేందుకు వారు (బైడెన్ ప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ) ప్రయత్నించినట్లు అర్థమవుతోందని వ్యాఖ్యానించారు. ఈ విషయాన్ని భారత ప్రభుత్వానికి తప్పనిసరిగా తెలియజేయాలన్నారు. అదే కీలక ముందడుగు అవుతుందని ట్రంప్ వ్యాఖ్యానించారు. కాగా, నిధుల నిలిపివేత అంశంపై అంతకుముందు ఫ్లోరిడాలోని తన నివాసమైన మార్ ఎ లాగోలో ట్రంప్ మీడియాతో మాట్లాడారు. భారత్ వద్ద చాలా డబ్బులు ఉన్నాయని.. అలాంటప్పుడు ఇండియాకు 21 మిలియన్ డాలర్ల సాయం ఎందుకు చేయాలంటూ ప్రశ్నించారు. తనకు భారత ప్రజలు, ప్రధాని పట్ల ఎంతో గౌరవం ఉందని చెప్పారు. 'భారత్‌కు 21 మిలియన్ డాలర్లు ఎందుకు ఇవ్వాలి..? వారివద్ద చాలా డబ్బు ఉంది. ప్రపంచంలోనే అత్యధికంగా పన్ను విధించే దేశాల్లో భారత్ ఒకటి. వారు విధించే సుంకాలు కూడా చాలా ఎక్కువ. సుంకాల విషయంలో అమెరికా ఎన్నడూ భారత్‌ను చేరుకోలేదు. కానీ, వారి ఓటర్ల సంఖ్యను పెంచేందుకు మాత్రం మనం 21 మిలియన్ డాలర్లు ఇవ్వాలా..? మరి మన దేశంలో ఓటర్ల పరిస్థితి ఏంటి..?' అంటూ ట్రంప్ ప్రశ్నించారు.

## ఏడాదికి రెండు సార్లు సీబీఎస్ఈ పరీక్షలు

**న్యూఢిల్లీ :** విద్యార్థులకు సెంట్రల్ బోర్ట్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) గుడ్‌న్యూస్ చెప్పింది. ఇకపై ఏడాదికి రెండు సార్లు బోర్డు పరీక్షలు రాసేందుకు అవకాశం కల్పించనుంది. అన్నీ కుదిరితే 2026 నుంచే ఈ విధానం కార్యరూపం దాల్చనున్నట్లు తెలుస్తుంది. ఈ మేరకు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అధ్యక్షతన స్కూల్ ఎడ్యుకేషన్ కార్యదర్శి, సీబీఎస్ఈ, ఎన్సీఈఆర్టీ, కేంద్రీయ విద్యాలయ సంఘటన్ (కేవీఎస్), నవోదయ విద్యాలయ సమితి (ఎన్వీఎస్) ఉన్నతాధికారులతో మంగళవారం సమావేశం జరిగింది. దీనికి సంబంధించిన ముసాయిదాను ఏర్పాటుచేయగా.. వచ్చే సోమవారం నుంచి దీనిపై ప్రజాభిప్రాయాన్ని సేకరించనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఇది అమలులోకి వస్తే విద్యార్థులకు పరీక్షల స్ట్రెస్ ఇక ఉండదనే చెప్పాలి. అంతేకాదు వారి స్కోర్ మరింత పెంచుకోవడానికి కూడా అవకాశం ఉంటుంది. అంతేకాకుండా 2026-27 విద్యా సంవత్సరం నుంచి గ్లోబల్ కరిక్యులమ్ కూడా అందుబాటులోకి తీసుకురావలని సీబీఎస్సీ బోర్డు యోచిస్తుంది. అంటే ప్రపంచవ్యాప్తంగా అన్ని సీబీఎస్సీ అనుబంధ స్కూళ్లలో ఒకే విధమైన సిలబస్ ఉంటుందన్నమాట. ఏడాదికి రెండుసార్లు నిర్వహించే బోర్డు పరీక్షల్లో.. విద్యార్థులు ఏ పరీక్షల్లో ఎక్కువ మార్కులు సాధిస్తే, వాటినే పరిగణనలోకి తీసుకొంటారు. ఏడాదికి రెండుసార్లు బోర్డు పరీక్షలు నిర్వహించినా.. విద్యార్థులు రెండుసార్లూ పరీక్షలకు హాజరవ్వడం తప్పనిసరికాదు. జేఈఈ మాదిరిగా 10, 12 తరగతుల విద్యార్థులు కూడా బోర్డు పరీక్షలకు రెండుసార్లు హాజరవ్వొచ్చు. ఇది పూర్తిగా విద్యార్థుల ఛాయిస్. అలాగే ఇలా ఏడాదికి రెండుసార్లు బోర్డు పరీక్షల నిర్వహించడం వల్ల విద్యార్థులపై ఒత్తిడి తగ్గుతుందని ధర్మేంద్ర ప్రధాన్ అన్నారు. సీబీఎస్ఈ పది, పన్నెండో తరగతి పరీక్షలను ప్రస్తుతం ఫిబ్రవరి-మార్చిలో నిర్వహించి మేలో ఫలితాలు వెల్లడిస్తున్నారు. ఫెయిలైన విద్యార్థులకు జూలైలో సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ పరీక్షల్లోనే ఏదైనా ఒక సబ్జెక్ట్‌లో తమ మార్కులను మెరుగుపర్చుకోవడానికి పాసైన విద్యార్థులకూ అవకాశం కల్పిస్తున్నారు. ఇప్పటి వరకు ఈ విధానం అమలులో ఉంది. అయితే తాజా విధానం అమల్లోకి వస్తే రెండు బోర్డు పరీక్షల మధ్య నిర్ణీత కాల వ్యవధి ఉంటుంది. అండర్ గ్రాడ్యుయేషన్ (యూజీ) ప్రవేశాలపై దీని ప్రభావం ఏ మాత్రం పడకుండా నూతన విద్యా క్యాలెండర్‌ను రూపొందించే అవకాశం ఉంది. దీంతో విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధమవడానికి తగిన సమయం లభిస్తుంది. ఏడాదికి 2 సార్లు బోర్డు పరీక్షలు నిర్వహించే విధానం 2026 నుంచి అమలు చేసేందుకు కేంద్రం ముమ్మర ఏర్పాట్లు చేస్తుంది.

## రైతులకు ఇచ్చిన హామీలు ఏవి



ఉత్తర్‌ప్రదేశ్ యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం 2025-2026 ఆర్థిక సంవత్సరానికి రూ. 8 లక్షల 8 వేల 736 కోట్ల 6 లక్షల బడ్జెట్‌ను ఈరోజు సమర్పించింది. ఇది 2024-2025 సంవత్సరపు బడ్జెట్ కంటే 9.8 శాతం ఎక్కువ కావడం విశేషం. అయితే ఈ బడ్జెట్‌పై ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్ కీలక వ్యాఖ్యలు చేశారు. యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి సంబంధించి అనేక హామీలు ఇచ్చినప్పటికీ, అవన్నీ నెరవేరలేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు పెరిగిపోతున్నాయి తప్ప, రైతుల సమస్యలు మాత్రం అలాగే ఉంటున్నాయని అఖిలేష్ విమర్శించారు.

**ఈ హామీలు ఏవి..**

ఈ క్రమంలో రైతుల సంక్షేమం కోసం ఇచ్చిన హామీల గురించి ప్రస్తావించారు అఖిలేష్ యాదవ్. బీజేపీ తన మ్యానిఫెస్టోలో రాబోయే ఐదు సంవత్సరాల్లో రైతులకు నీటిపారుదల కోసం ఉచిత విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చింది. కానీ ఈ హామీ నెరవేర్చలేదని అఖిలేష్ యాదవ్ అన్నారు. మరోవైపు సర్దార్ వల్లభాయ్ పటేల్ వ్యవసాయ మౌలిక సదుపాయాల మిషన్ కోసం రూ. 25 వేల కోట్లను కేటాయించడం. ఈ నిధుల ద్వారా రైతుల మౌలిక సదుపాయాలు మెరుగుపడే అవకాశం ఉన్నప్పటికీ, ఈ హామీ కూడా పూర్తిగా అమలు కాలేదని అఖిలేష్ అన్నారు.

**కనీస మద్దతు ధర**

అంతేకాదు రైతుల సహాయం కోసం కేంద్ర ప్రభుత్వం టమోటాలు, బంగాళాదుంపలు, ఇతర కూరగాయలకు కనీస మద్దతు ధర (%మీఎూ%) ఇస్తామని హామీ ఇచ్చింది. ఈ పథకానికి వేల కోట్ల నిధులను కేటాయించామని బీజేపీ ప్రకటించింది. కానీ ఈ పథకం ఇంకా అమల్లోకి రాలేదని అఖిలేష్ గుర్తు చేశారు. అంతేకాదు గత కొన్ని సంవత్సరాలుగా రైతుల సంక్షేమానికి సంబంధించి తీసుకున్న చర్యలు ఆశించిన ఫలితాలను ఇవ్వలేకపోయాయని ఆరోపించారు.

**జనాభా పరంగా టాప్..**

ఈ క్రమంలో రైతుల సంక్షేమం గురించి మాట్లాడిన బీజేపీ, వారు ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు అఖిలేష్. జనాభా పరంగా దేశంలోనే అతిపెద్ద రాష్ట్రం యూపీ. విస్తీర్ణం పరంగా నాల్గో స్థానంలో ఉంది. కానీ తలసరి ఆదాయం పరంగా మాత్రం యూపీ టాప్ 10లో లేదని విమర్శలు చేస్తున్నారు. జనాభా పరంగా దేశంలో చివరి స్థానంలో ఉన్న సిక్కిం, తలసరి వార్షిక ఆదాయం పరంగా మొదటి స్థానంలో ఉందని నివేదికలు చెబుతుండటం విశేషం.

## డిల్లీ స్పీకర్‌గా విజేందర్ గుప్తా ..



**న్యూఢిల్లీ :** పదేళ్ల క్రితం ఈ బీజేపీ నేతను.. అసెంబ్లీ నుంచి లాక్కెళ్లి.. ఎత్తుకెళ్లి.. మార్షల్ ఆయన్ను బయటపడేశారు. 2015, నవంబర్ 30న ఈ ఘటన చోటుచేసుకున్నది. ఆమ్ ఆద్మీ పార్టీ నేత అల్కా లంబాపై బీజేపీ నేత ఓపీ శర్మ ఓ కామెంట్ చేశారు. దాన్ని నిరసిస్తూ అసెంబ్లీలో రగడ జరిగింది. ఆ సమయంలో విజేందర్ గుప్తా .. సభలో ఆప్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తెల్ల కుర్తా వేసుకుని ఆందోళన చేస్తున్న విజేందర్ గుప్తాను.. అసెంబ్లీ నుంచి మార్షల్ ఎత్తుకెళ్లారు. ఫర్నీచర్‌ను పట్టుకుని ఉన్నా.. ఆయన్ను అరడజను మంది గుంజుకెళ్లారు. తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఆ రాష్ట్ర సీఎంగా ఇవాళ రేఖా గుప్తా ప్రమాణ స్వీకారం చేశారు. ఆ ప్రభుత్వానికి ఇప్పుడు విజేందర్ గుప్తా స్పీకర్‌గా వ్యవహరించనున్నారు. రోహిణి నియోజకవర్గం నుంచి ఆయన గెలుపొందారు. 2015 నుంచి ఆయన అదే స్థానంలో ఉన్నారు. పార్టీ తనకు స్పీకర్ బాధ్యతను అప్పగించినందుకు థ్యాంక్స్ చెప్పారు. తన బాధ్యతలను నిర్వర్తించనున్నట్లు వెల్లడించారు. సభలో అర్థవంతమైన, ఆరోగ్యకరమైన చర్చలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఆమ్ ఆద్మీకి చెందిన 14 కాగ్ రిపోర్టులు పెండింగ్‌లో ఉన్నాయని, ఆ ప్రభుత్వం చేసిన అక్రమాలను వెలికి తీయనున్నట్లు ఇటీవల విజేందర్ గుప్తా పేర్కొన్నారు. తప్పుడు వాగ్దానాలతో ఢిల్లీ ప్రజల్ని ఆమ్ ఆద్మీ పార్టీ ఎలా మోసం చేసిందో బహిర్గతం చేయనున్నట్లు ఆయన చెప్పారు. వాస్తవానికి విజేందర్ గుప్తా.. సీఎం పోస్టుకు షార్ట్‌లిస్టులో ఉన్నట్లు ఆరంభంలో ఊహాగానాలు వినిపించాయి. కానీ సీఎం పోస్టు రేఖా గుప్తాను వరించింది.

# ఇష్టానుసారం చేస్తానంటే కుదరదు

-మొదటిపేజీ తరువాయి

డిమాండ్ తగ్గడం వల్ల మిర్చి రేట్లు తగ్గాయని అన్నారు. మిర్చి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. మిర్చి ఎగుమతులు ఎందుకు తగ్గాయో సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. సాగు ఖర్చులను రియలిస్టిక్ గా వేసి ధరలు నిర్ణయించాలని అన్నారు. దీనిపై కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తో చర్చించామని తెలిపారు. ధరల స్థిరీకరణకు ఏం చేయాలో ఆలోచిస్తామని చెప్పారు. కేంద్ర వాణిజ్యశాఖతో మరిన్ని సంప్రదింపులు జరుగుతాయని తెలిపారు.

గతంలో ఎప్పుడూ లేనంతగా ఈ ఏడాది అనూహ్యంగా మిర్చి ధరలు పడిపోయాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దిల్లీలో కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ ఏడాది విదేశాల్లో డిమాండ్ తగ్గడం వల్ల మిర్చి రైతులు చాలా నష్టపోయే పరిస్థితి వచ్చిందన్నారు. మిర్చి ఎగుమతులు ఎందుకు తగ్గాయో ఆలోచించాల్సిన అవసరముంది. మిర్చి రైతులను ఆదుకోవాలి, వారికి మేలు చేయాల్సిన అవసరం ఉంది. రైతులను ఏ విధంగా ఆదుకోవాలో కేంద్రమంత్రి దృష్టికి తెచ్చాం. మార్కెట్ ఇంటర్‌వెన్షన్ స్కీమ్ కింద 25 శాతం మాత్రమే ఇస్తారు. అది కూడా ఐసీఏఆర్ గైడ్‌లైన్స్ ప్రకారం ఏపీలోని కాస్ట్ ఆఫ్ కల్టివేషన్ తీసుకోకుండా.. ధర నిర్ణయించే పరిస్థితికొ చ్చారు. సాగు ఖర్చులను రియలిస్టిక్‌గా లెక్కలు వేసి ధరలు నిర్ణయించాలి. అవన్నీ సరిచేయాలని కేంద్రమంత్రిని కోరాం. శుక్రవారం సమావేశమై చర్చించిన తర్వాత.. దీనిపై స్పష్టత ఇస్తామని చెప్పారు. ధరల స్థిరీకరణ కోసం ఏం చేయాలో ఆలోచిస్తాం" అని చంద్రబాబు తెలిపారు. జగన్ కోడ్ ఉల్లంఘించారు.. పోలవరం ప్రాజెక్టు గురించి కేంద్రం మంత్రి సీఆర్ పాటిల్‌తో చర్చించాం. 2027లోపు

**ప్రాజెక్టు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.**

రాష్ట్రంలో జల్‌జీవన్ మిషన్ అమలు గురించి కూడా చర్చించాం. వైకాపా ప్రభుత్వం జల్‌జీవన్ మిషన్ పథకాన్ని సరిగా వినియోగించుకోలేదు.



ఇంటింటికీ నల్లా ద్వారా నీరు ఇచ్చే పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసింది. మేం కొత్తగా డీపీఆర్ రూపొందించి జల్‌జీవన్ మిషన్ నిధులు వినియోగించుకుంటాం. 93 కేంద్ర ప్రాయోజిత పథకాలను పూర్తిగా వినియోగించు కుంటాం. గత ప్రభుత్వం చేతకానితనం వల్ల కేంద్ర పథకాల నిధులు వాడుకోలేదు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉల్లంఘించి జగన్.. గుంటూరు మిర్చి యార్డుకు వెళ్లారు. కోడ్ అమల్లో ఉంది.. రావొద్దని పోలీసులు చెప్పినా వినలేదు. ఈసీ నిబంధనలు పాటించకుండా మరో వైపు భద్రత కల్పించాలని కోరడం కరెక్ట్‌కాదు. ప్రజా సమస్యలపై స్పందించేందుకు వివిధ వేదికలు ఉన్నాయి అని సీఎం చంద్రబాబు అన్నారు.

కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ తో పోలవరం ప్రాజెక్టు గురించి చర్చించామని చంద్రబాబు వెల్లడించారు. 2027లోపు పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.

గత ప్రభుత్వ చేతకానితనం వల్ల కేంద్ర నిధులను వాడుకోలేకపోయామని విమర్శించారు. అన్ని కేంద్ర ప్రభుత్వ పథకాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు.

# ఏపీలో హాట్ పాలిటిక్స్...

-మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణితో పంటలకు గిట్టుబాటు ధర రావడం లేదని ధ్వజమెత్తారు. వైయస్ఆర్‌సీపీ హయాంలో రైతులకోసం ప్రవేశపెట్టిన సంస్కరణలన్నీ కనపడకుండా పోయాయి. గ్రామాల్లో ఆర్బీకే వ్యవస్థ నిర్వీర్యం అయిపోయింది. మా ప్రభుత్వ హయాంలో ఇతర పంట కొనుగోళ్లకు రూ.7,000 కోట్లు ఖర్చు చేసి ప్రతి రైతునూ ఆదుకున్నాం. నేడు కల్తీ విత్తనాలు, ఎరువులు బ్లాక్‌లో కొనాల్సిన పరిస్థితి.?
జూతిఇ.బిలితిబిబివతీ.ఇనీఎ/ని99బిజీటూబ0ఈకొత్తప్రభుత్వం వచ్చిన తర్వాత పెట్టుబడి సాయం రావడం లేదని, సున్నా వడ్డీకి రుణాలు ఇవ్వలేకపోయారని జగన్ మండిపడ్డారు. కల్తీ విత్తనాలు సరఫరా ప్రభుత్వమే చేస్తోందని ఆరోపించారు. మిర్చి రైతుల కష్టాలు చంద్రబాబుకు కనిపించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గిట్టుబాటు ధర లేకపోవడంతో దళారులు ఇష్టారాజ్యంగా దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకుంటే రైతులకు అండగా వైసీపీ పోరుబాట పడుతుందన్నారు జగన్.

టూర్ తర్వాత సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన జగన్ కూటమి ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. రాష్ట్రంలో మొన్నటి వరకు ధాన్యం రైతులు ఇబ్బంది పడ్డారని ఇప్పుడు మిర్చి రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. చంద్రబాబు వచ్చినప్పటి నుంచి రైతులను పట్టి పీడిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వ హయాంలో క్వింటా ధర రూ.21-27 వేలు పలికిందని ఇప్పుడు రూ.8-11వేలకు పడిపోయిందన్నారు. ఈ ఏడాది తెగుళ్లు కారణంగా మిర్చి పంట దిగుబడి పడిపోయిందని ఎకరాకు పది క్వింటాళ్లకు మించి రాలేదన్నారు. కౌలు రైతు పరిస్థితి మరింత దయనీయంగా ఉందన్నారు. ముఖ్యంగా కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, ప్రకాశం, కర్నూలు, అనంతపురం జిల్లా రైతులు మరిన్ని ఇబ్బందు పడతున్నారని ఆరోపించారు. పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి పట్టించుకోవడం లేదని జగన్ ఆరోపించారు. దీనిపై రివ్యూ కూడా చేయలేదన్నారు. రైతులకు సాయం చేయకపోగా తాము తీసుకొచ్చిన విప్లవాత్మక పథకాలు కూడా మూల పడేశారని ధ్వజమెత్తారు. జగన్ చేసిన ఆరోపణలపై ప్రభుత్వం ఘాటుగా రియాక్ట్ అయ్యింది. అధికారంలో ఉన్నప్పుడు కనీసం అడుగు బయట పెట్టని వ్యక్తి ఇప్పుడు ఏదో రాజకీయం చేయడానికి బయటకు వస్తున్నారని అన్నారు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు. జగన్ చేసిన కామెంట్స్ చూస్తుంటే మానసికస్థితి సరిగా లేదని అర్థమవుతుందని ధ్వజమెత్తారు. జగన్ చెప్పే అబద్దాలు విన్న ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. జగన్‌కు పని లేకపోవడంతోనే ఇలాంటి విమర్శలు చేస్తున్నారని అన్నారు. వ్యవసాయం కోసం జగన్ చేసిందేంటని ప్రశ్నించారు. దీనికి తోడు భారీగా బకాయిలు పెట్టి వెళ్లిపోయారని మండిపడ్డారు.ఇద్దరీ ప్రజల పట్ల చిత్త శుద్ధి లేదని ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల ధ్వజమెత్తారు. ప్రభుత్వానికి ఎన్నికల హామీలు అమలు చేసి ప్రజలను ఆదుకోవడం తెలియడం లేదని ఆక్షేపించారు. అసెంబ్లీకి వెళ్లి ప్రభుత్వాన్ని నిలదీసే సత్తా జగన్‌కు లేదని మండిపడ్డారు.

# ఎట్టకేలకు ప్రభల తీర్థానికి గుర్తింపు

**కాకినాడ :** నాలుగు శతాబ్ధాల నాటి ఉత్సవమది. ఎన్నో తరాల నుంచి సంప్రదాయంగా కొనసాగిస్తోన్న మహోత్సవం. నేటికీ ఏ మాత్రం తగ్గని భక్తిపారవశ్యం. తెలుగు వారి పెద్ద పండుగ సంక్రాంతిని పురస్కరించుకుని ఏటా జరిగే తీర్థమహోత్సవం. అదే జగ్గన్నతోట ప్రభల తీర్థ మహోత్సవం. లక్షల మంది భక్తుల కోలాహలం మధ్య అంగరంగ వైభవంగా జరిగే ఈ ప్రభల తీర్థమహోత్సవం ఎంతో ప్రత్యేకం. పచ్చని తీవాచీ పరిచినట్లుగా ఉండే కోనసీమ నేలపై జరిగే ఈ వేడుక చూసేందుకు దేశ విదేశాల నుంచి భక్తులు, పర్యాటకులు తరలి వస్తారు. అద్భుత ఘట్టం కోసం ఎదురు చూస్తు ఉంటారు. ఇప్పుడు ఈ ఉత్సవం రాష్ట్ర పండుగగా మారబోతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబుతో రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి కమిషన్ ఛైర్మన్ పి.తేజస్వి ఈ మధ్య సమావేశమయ్యారు. జగ్గన్నతోట ప్రభల తీర్థాన్ని రాష్ట్ర ఉత్సవంగా ప్రకటించాలని ఓ నివేదిక అందించారు. ఈ ప్రతిపాదనకు ముఖ్యమంత్రి నుంచి సానుకూల స్పందన వచ్చినట్టు ఆమె తెలిపారు. దీనిపై కోనసీమ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.అంబాజీపేట మండల పరిధిలోకి వచ్చే జగ్గన్నతోట కేవలం ఖాళీ కొబ్బరి తోట మాత్రమే. సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని కనుమ రోజున జరిగే ఈ వేడుకకు వేలాది మంది భక్తులు తరలి వస్తారు. ఏకాశ రుద్రులుగా పిలిచే ప్రభలు అక్కడికి తరలిరాగా వారిని సమావేశపరిచి తిరిగి వెళ్లిపోవడమే ఈ తీర్థమహోత్సవంలోని ప్రధాన ఘట్టం. కేవలం తీర్థమహోత్సవం రోజునే అక్కడ ఇసుక వేస్తే రాలనంత మంది భక్తులు తరలి వస్తారు. ఇది నాలుగు శతాబ్ధాలుగా జరుగుతుండగా ఇక్కడికి తీసుకువచ్చే ప్రభలను భుజాలపై మోసుకురావడం, పంటచేలు, కౌశిక కాలువలను దాటించుకుంటూ రావడం మరో ప్రత్యేకం.. మకర సంక్రమణ ఉత్తరాయణ మహా పుణ్యకాలంలో కనుమ నాడు కోనసీమలోని మొసలిపల్లి శివారు జగ్గన్నతోటలో జరిగే ఏకాదశ రుద్రుల సమాగమం ప్రాచీనమైనది. ప్రాచీన కాలంలో మొట్టమొదటిగా ఈ తోటలోనే ఈ పదకొండు గ్రామాల రుద్రులు సమావేశమయ్యారని ప్రతీతి. ఈ తోటలో ఏ విధమైన గుడి గానీ, గోపురం గానీ ఉండదు. ఇది పూర్తిగా కొబ్బరితోట. ఈ ఏకాదశరుద్రులు సంవత్సరానికి ఒకసారి ఇక్కడ సమావేశం అవ్వడంతో ఈ తోట విశేష ప్రాధాన్యత సంతరించుకుంది. ఇది ఏకాదశరుద్రుల కొలువు. హిందూధర్మశాస్త్రాల ప్రకారం.. ఏకాదశరుద్రులు ఒక్కచోటకొలువు తీరేది ప్రపంచం మొత్తం మీదా ఒక్కచోటే అదీ వేదసీమ అయినటువంటి కోనసీమలోనే అంటారు. లోక కల్యాణార్థం ఈ పదకొండు గ్రామాల శివుళ్లు జగ్గన్నతోటలో



సమావేశమై లోక విషయాలు చర్చిస్తారని ప్రతీతి. సుమారు 425 సంవత్సరాల క్రితం నుంచి ఈ సంప్రదాయం ఉందనీ తీవ్రమైన పరిస్థితులు వచ్చిన 17వ శతాబ్ధంలో ఈ 11 గ్రామాల రుద్రులు ఈ తోటలోనే సమావేశమై లోక రక్షణ చేపట్టారని అంటారు. అప్పటి నుంచి క్రమం తప్పకుండా ప్రతీ ఏటా కనుమ రోజు ఎన్ని అవాంతరాలు ఎదురైనా ఈ రుద్రులను ఒక్కచోట చేర్చుతారు ఈ గ్రామస్తులు. సంస్థానదీశులైన శ్రీరాజావత్సవాయి జగన్నాధమహారాజుకు చెందిన ఈ తోట జగ్గన్నతోట అనే పేరుతో స్థిరపడింది.జగ్గన్నతోట ప్రభల తీర్థానికి అరుదైన గుర్తింపు లభించింది. భారత పర్యాటక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని 'ఉత్సవ్' విభాగంలో ఈవెంట్ అండ్ ఫెస్టివల్స్ జాబితాలో స్థానం దక్కింది. గంగలకుర్రు అగ్రహారానికి చెందిన శివకేశవ యూత్ ఏకాదశ రుద్రప్రభల తీర్థం విశిష్టతపై ప్రధాని నరేంద్ర మోదీ, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి గజేంద్రసింగ్ శెఖావత్‌కు లేఖ రాయగా, కేంద్ర ప్రభుత్వం పరిశీలించి, ఈ గుర్తింపునిచ్చింది. 2023 జనవరి 26న గణతంత్ర వేడుకల్లోనూ ఏకాదశ రుద్రప్రభల నమూనాను ఏపీ తరపున శకటంగా ప్రదర్శించారు.

## ఒకటో తేదీ నుంచి ఇంటర్ పరీక్షలు

**అమరావతి :** ఇంటర్ పరీక్షలు మార్చి 1వ తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నామని, అందుకు అవసరమైన చర్యలు తీసుకున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ వెల్లడించారు. పరీక్ష ఏర్పాట్లపై గురువారం ఆయన కలెక్టర్లు, ఎస్పీలతో సమీక్షించారు. మార్చి 1నుండి 19 వరకూ ప్రథమ సంవత్సర పరీక్షలు,3 నుండి 20 వరకూ ద్వితీయ సంవత్సర పరీక్షలు రోజూ ఉదయం 9గం.ల నుండి మధ్యాహ్నం 12 గం.ల వరకూ జరగనుండగా 26 జిల్లాల్లో 1535 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా మొత్తం 10 లక్షల 58వేల 892 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారు.అదే విధంగా ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటికి సంబంధించిన ఇంటర్మీడియెట్ పరీక్షలు మార్చి 3 నుండి 15వ తేదీ వరకూ జరగనుండగా 325 కేంద్రాల్లో ఈపరీక్షలకు మొత్తం 67వేల 952 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారు. ఈసందర్భంగా విజయానంద్ మాట్లాడుతూ మార్చి-ఏప్రిల్ నెలలు పరీక్షల మాసాలని కావున ఆయా పరీక్షలు సజావుగా సాగేందుకు తగిన విస్తృత ఏర్పాట్లు చేయాలని కలక్టర్లు,ఎస్పిలను ఆదేశించారు. ఈపరీక్షలకు సంబంధించి 1535 కేంద్రాలను ఏర్పాటు చేయగా వాటిలో 68 కేంద్రాలను సెన్సిటివ్,36 కేంద్రాలు వల్నరబుల్ కేంద్రాలుగా గుర్తించడం జరిగిందని అక్కడ గతంలో జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకుని కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సిఎస్ విజయానంద్ ఆదేశించారు. వేసవి దృష్ట్యా ఆయా పరీక్షా కేంద్రాల్లో తాగునీరు,ప్రథమ చికిత్స ఏర్పాట్లు, విద్యుత్, బెంచ్ లు వంటి కనీస సౌకర్యాలు అందుబాటులో ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని సిఎస్ విజయానంద్ కలక్టర్లకు స్పష్టం చేశారు.పరీక్షల సమయంలో పేపరు లీకేజి వంటి వదంతలు తప్పుడు వార్తలు ప్రసారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు వీలుగా పరీక్షా కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో 144వ సెక్షన్ కింద నిషేధాజ్ఞలు జారీ చేయాలని ఆదేశించారు.పరీక్షా కేంద్రాల పరిధిలో పరీక్షల సమయంలో జిరాక్సు కేంద్రాలు,నెట్ కేంద్రాలు మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు. విద్యాశాఖ కార్యదర్శి కె.శశిధర్ మాట్లాడుతూ ఇంటర్మీడియెట్ మరియు ఎపి ఓపెన్ స్కూల్ ఇంటర్మీడియెట్ పరీక్షల నిర్వహణకు విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. పరీక్షలు జరిగే రోజుల్లో ఆయా పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుకునే విధంగా ఆర్టీసీ తగిన బస్సులను నడపాలని చెప్పారు.పరీక్షల నిర్వహణలో ఫిర్యాదుల స్వీకరణకు రాష్ట్ర స్థాయిలో టోల్ ఫ్రీ నంబరు 1800 425 1531 కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.అదే విధంగా జిల్లా కేంద్రాల్లో కూడా కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలని కలక్టర్లకు సూచించారు. వయోజన విద్యాశాఖ డైరెక్టర్ కృతికా శుక్ల పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఏర్పాట్లను వివరిస్తూ పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు,ఇతర ఎలక్ట్రానిక వస్తువులేవీ అనుతించ కూడదని స్పష్టం చేశారు.తగిన తాగునీరు అందుబాటులో ఉంచడం తోపాటు తగిన వెలుతురు ఉండాలని,విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని సూచించారు.అన్ని పరీక్షా కేంద్రాలను సిసిటివి కవరేజ్ తో అనుసంధానించి చీఫ్ సూపరింటిండెంట్ ఆ సిసి కమెరాలను లైవ్ స్ట్రీమింగ్ ద్వారా పర్యవేక్షించాలని తెలిపారు.అంతేగాక ప్రథమ చికిత్స సౌకర్యాన్ని అందుబాటులో ఉంచడం తోపాటు అత్యవసర సమయాల్లో చికిత్సకై 108 అంబులెన్సును కూడా అందుబాటులో ఉంచేలా చూడాలని తెలిపారు. ప్రశ్నాపత్రాలను పోలీస్ స్టేషన్ సేఫ్ కస్టడీ ఉంచి ఆయా పరీక్షా కేంద్రాలకు తీసుకువెళ్ళాలని పరీక్ష అనంతరం జవాబు పత్రాలను సీల్ చేసి చీఫ్ సూపరింటిండెంట్,డిపార్టుమెంటల్ అధికారి ఆయా జవాబు పత్రాల బండిళ్ళను స్పీడు పోస్టు ద్వారా పంపాలని చెప్పారు. ఈసమావేశంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ హిమాన్షు శుక్ల, వర్చువల్ గా జిల్లా కలెక్టర్లు, ఎస్పిలు, సిపిలు,డిఇఓలు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి జిల్లా కేంద్రాల్లో ఇ.ఎస్.ఐ. డిస్పెన్సరీ

-మొదటిపేజీ తరువాయి

పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజమండ్రి ఇ.ఎస్.ఐ. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల చూపుతున్న నిర్లక్ష్య ధోరణి వల్ల ఆ ఆసుపత్రిలో ఓ.పి. గరిష్టంగా 50 కూడా లేదని, అయితే వీరిని సస్పెండ్ చేసిన తదుపరి ఓ.పి. 170 కి పెరిగిందనే విషయాన్ని ఆయన స్పష్టం చేశారు. తిరుపతి ఇ.ఎస్.ఐ. ఆసుపత్రి వైద్యులు విధుల ప్లట ప్రత్యేక శ్రద్ద చూపడం వల్ల ఆ ఆసుపత్రిలో చాలా మంచి వైద్య సేవలు అందజేయడం జరుగుచున్నదని, అక్కడ ఓ.పి. దాదాపు 350 దాకా ఉందన్నారు. గత ప్రభుత్వం ఇ.ఎస్.ఐ. ఆసుపత్రులను పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరిగిందని, కాకినాడ ఇ.ఎస్.ఇ. ఆసుపత్రిని కేంద్ర ప్రభుత్వానికి అప్పగించిందన్నారు. రాష్ట్రంలోని కార్మికుల భద్రతకు, సంక్షేమానికి, ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను ఇస్తోందని, ప్రస్తుతం ఉన్న 78 డిస్పెన్సరీలకు అదనంగా మరో 18 డిస్పెన్సరీలను తమ ప్రభుత్వం మంజూరు చేయడం జరుగుచున్నదన్నారు. అదే విధంగా ప్రతి జిల్లా కేంద్రంలోనూ ఇ.ఎస్.ఐ. డిస్పెన్సరీ పెట్టే యోచనలో తమ ప్రభుత్వం ఉందన్నారు. ఏడాది కాలంలో ఐ.పి. హోల్డర్లను 30 లక్షలకు పెంచాలనేది తమ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడిన కేవలం తొమ్మిది మాసాల కాలవ్యవధిలోనే అమరావతిలో 500 పడకల ఇ.ఎస్.ఐ. సెకండరీ కేర్ ఆసుపత్రితో పాటు ఇ.ఎస్.ఐ. మెడికల్ కళాశాలను మరియు 150 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేసే ప్రతిపాదనలను ఇ.ఎస్.ఐ.సి. డైరెక్టర్ జనరల్ కు పంపడం జరిగిందన్నారు. తిరుపతి ఇ.ఎస్.ఐ. ఆసుపత్రిని 50 పడకల నుండి 100 పడకల సామర్థ్యానికి పెంచే చర్యలు చేపట్టామన్నారు. తద్వారా 97 రెగ్యులర్ పోస్టులు, 94 అవుట్సోర్సింగ్ పోస్టులు మంజూరు చేయడం జరిగిందన్నారు. కార్మికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని విశాఖ ఫార్మాసిటీలో సి.ఎస్.ఆర్. నిధులతో మొబైల్ ఐ.సి. యూనిట్ ఏర్పాటు చేయడం చేస్తామన్నారు. ఇ.ఎస్.ఐ. సంచాలకులు ఆంజనేయులు సమావేశంలో పాల్గొన్నారు.

## వెలిగొండ పనులు పూర్తికాకనే జాతికి అంకితం చేశారు

-మొదటిపేజీ తరువాయి

ఫీడర్ కెనాల్ పనులను మరియు నిర్వాసితుల కాలనీల నిర్మాణ పనులను ఏ మాత్రం పూర్తి చేయకుండా వెలిగొండ ప్రాజక్టును జాతికి అంకితం చేయడం జరిగిందన్నారు. సొరంగం-1 లో 1.20 లక్షల క్యూబిక్ మీటర్ల మేర రోడ్డును మరియు సొరంగం-2 లో 2.00 లక్షల క్యూబిక్ మీటర్లు మట్టిని తొలగించాల్సి ఉందని, అందుకు దాదాపు తొమ్మిది మాసాలు పడుతుందన్నారు. సొరంగం -2 లో ఇంకా డ్రిల్లింగ్ అండ్ బ్లాస్టింగ్ చేయాల్సిన పనులు ఉన్నాయని అందుకు దాదాపు ఎనిమిది మాసాలు పడుతుందన్నారు. అదే విధంగా సొరంగం-2 లో 6.8 కి.మి.మేర లైనింగ్ పనులు ఉన్నాయని, భారీ టన్నెల్ బోరింగ్ మిషన్ కూడా ఉందని, దాన్ని తొలగించేందుకు చాలా సమయం పడుతుందన్నారు. 21.8 కి.మి. మేర ఫీడర్ కెనాల్ పనులను కూడా నిర్వహించా ల్సి ఉందన్నారు. ఇన్ని పనులు పెండింగ్ లో ఉంటే వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేయడం ఎంతో విడ్డూరంగా ఉందన్నారు. అదే విధంగా ఈ ప్రాజెక్టు విషయంలో తమ ప్రభుత్వంపై బురద జల్లే విధంగా ప్రతి పక్షపార్టీ నాయకులు మాట్లాడం వింతగా ఉందన్నారు. 1996 సంవత్సరంలో ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆ ప్రాజెక్టుకు భూమి పూజచేసి, 2014 లో రూ.1,373 కోట్లను కేటాయింది అందులో 96 శాతం నిధులు అంటే రూ.1,319 కోట్లను వెచ్చించి 30 శాతం పనులను పూర్తి చేయడం జరిగిందన్నారు. అయితే గత ప్రభుత్వ హయాంలో భారీ స్థాయిలో బడ్జెట్ రూ.3,518 కోట్లు కేటాయిస్తున్నట్లు చూపించినప్పటికీ అందులో కేవలం 18 శాతం నిధులు అంటే రూ.647 కోట్లను మాత్రమే ఖర్చు చేశారని నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

## అప్ డేట్ కానీ సర్వర్లు.. అవస్థల్లో జనాలు

**విజయవాడ :** వాట్సాప్‌లో ప్రభుత్వ సేవలన్నీ అందిస్తున్నామని చెప్పుకునే ఏపీలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ సర్వర్లు మొరాయిస్తుండటంతో జనానికి చుక్కలు కనిపిస్తున్నాయి.బుధవారం గంటల పాటు సర్వర్లు నిలిచిపోవడంతో రిజిస్ట్రేషన్లు ఆగిపోయాయి.దీంతో క్రయ, విక్రయాల కోసం వచ్చిన వారికి చుక్కలు కనిపించాయి. ఆంధ్రప్రదేశ్ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ సేవలు జనానికి చుక్కలు చూపిస్తున్నాయి. ఎప్పుడు అందుబాటులో ఉంటాయో, ఎప్పుడు మొరాయిస్తాయో తెలియని పరిస్థితిలో ఆ శాఖ నడుస్తోంది. బుధవారం ఉదయం సరిగ్గా రిజిస్ట్రేషన్లు ప్రారంభం అయ్యే సమయానికి సర్వర్లు ఆగిపోయాయి. దీంతో క్రయ, విక్రయాలు, ఇతర రిజిస్ట్రేషన్ సేవల కోసం వచ్చిన వారికి ఇబ్బందులు తప్పలేదు. ఐదు పది నిమిషాల్లో సర్వర్లు అందుబాటులోకి వస్తాయని

## సంపాదకీయం

# ‘ఆపరేషన్ కగార్’తో జరిగేదేమిటి?

నక్సలైట్ ఉద్యమం పూర్తిగా హింసను వది లిపెట్టి ప్రజాస్వామ్య వ్యవస్థలో పాల్గొనా ల్సిన అవసరం ఉంది. అలాగే, ప్రభుత్వం తిరుగుబాటుదారుల ప్రాథమిక సమస్యల ను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవా లి. భూసంస్కరణలు, గ్రామీణ అభివృద్ధి, సామాజిక, –ఆర్థిక, న్యాయం వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలి. తిరుగుబాటుదారులకు సామాజిక జీవితంలో తిరిగి చేర్చేందుకు పునరావాస ప్రణాళికలు రూపొందించాలి. సాయుధ పోరాటం ద్వారానే మార్పును తేవగలదనే లక్ష్యంగా ఉండవచ్చు. కానీ, చారిత్రకంగా చూస్తే ప్రజాస్వామ్య మార్గమే స్థిరమైన పరిష్కారం. హింసను వదిలిపెట్టి ప్రజా స్వామ్య వ్యవస్థలో సమస్యలను పరిష్కరిం చుకోవడం ద్వారా సమగ్ర అభివృద్ధిని, శాంతిని సాధించవచ్చు. సమాజ మార్పును సాయుధ పోరాటం ద్వారా సాధించాలని ప్రయత్నించడం ఒక సిద్ధాంతానికి ఆచరణ రూపం కావచ్చు. కానీ చారిత్రక క్రమంలో దీర్ఘకాలిక సంఘర్షణలు భారీ ప్రాణ నష్టం చేకూరుస్తాయి. సామాజిక అస్థిరతలకు దారితీస్తుంది. దీనికి విరుద్ధంగా ప్రజాస్వామ్య విధానాలను అనుసరిస్తే ఆ సమస్యలను పరిష్కరించేందుకు, రాజకీయ లక్ష్యాలను సాధించేందుకు స్థిరమైన, సమగ్ర మార్గాన్ని అందిస్తుంది. గ్లోబల్ పీస్ ఇండెక్స్ నివేదికల ప్రకారం గత దశాబ్దంలో ప్రపంచ వ్యాప్తంగా పెరిగిన వివిధ సాయుధ సంఘర్షణలు ప్రధానంగా అధికారం పట్ల నిషేధం విధించే ప్రబలమైన పాలక వ్యవస్థల కిందే చోటుచేసుకున్నాయి. ముఖ్యం గా మధ్యప్రాచ్యం, ఉత్తరాఫ్రికా, ఉప సహారా ఆఫ్రికాలో ఇవి మరింత తీవ్రంగా కనబడుతున్నాయి. ఈ హింస తీవ్ర మానవీయ సంక్షోభాలకు కారణమవ్వడంతో పాటు, ఆర్థిక పురోగతిని అడ్డుకుంటూ, సామాజిక సమగ్రతను చెదరగొట్టాయి. దీని విరుద్ధంగా, ప్రజాస్వామ్య పాలనను స్వీకరించిన దేశాలు ఎక్కువ స్థిరతను, అభివృద్ధిని సాధించాయి. ఉదాహరణగా కోల్డ్‌వార్ ముగిసిన తర్వాత, ప్రజాస్వామ్య మార్గాన్ని అవలంబించిన తూర్పు యూరోప్ దేశాలు, రాజకీయ స్థిరతను, ఆర్థిక వృద్ధిని అనుభవించాయి. మార్పు సులభంగా రాకపోయినా, దీర్ఘకాలికంగా ప్రజాస్వామ్యం, పౌరసంబంధాల పెరుగుదల, ప్రభుత్వ జవాబుదారీతనం, మానవ హక్కుల పరిరక్షణ వంటి ప్రయోజనాలను అందించింది.

అరబ్ స్ప్రింగ్ ప్రజాస్వామ్య పోరాటానికి, సాయుధ పోరాటానికి మధ్య వ్యత్యాసాన్ని బహిరంగంగా చూపిస్తుంది. ట్యునీషియాలో ప్రశాంత ఉద్యమం ప్రజాస్వామ్య సంస్కరణలకు దారి తీసింది. అయితే సిరియా లాంటి దేశాలు సాయుధ పోరాటంలో నలిగిపోగా, అవి తీవ్ర మానవీయ సంక్షోభాలను ఎదుర్కొంటూ తీవ్ర అస్థిరతను అనుభవించాయి. సమాచార విశ్లేషణలు కూడా ప్రజాస్వామ్య మార్గాన్నే సమర్థిస్తున్నాయి. జర్నల్ ఆఫ్ పీస్ రీసెర్చ్‌లో ప్రచురితమైన అధ్యయనంలో ప్రజాస్వామ్య దేశాలు, నియంతృత్వ పాలన కలిగిన దేశాలతో పోలిస్తే అంతర్గత సంఘర్షణలను తక్కువగా ఎదుర్కొంటాయని కనుగొన్నారు. భారతదేశంలోని నక్సలైట్, మావోయిస్టు తిరుగుబాటు, సామాజిక–, ఆర్థిక అసమానతలు, రాజకీయ వివక్షను ఎదుర్కొనే అసంతృప్తుల నుండి జన్మించింది. అయితే, ఇది సాయుధ పోరాటాన్ని ఆశ్రయించడంతో వేలాది మంది మరణించగా ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి కుంటుపడింది. 1967లో పశ్చిమ బెంగాల్‌లోని నక్సల్బరీలో భూస్వామ్య వ్యవస్థ వ్యతిరేకంగా రైతుల తిరుగుబాటు నక్సలైట్ ఉద్యమానికి ఆరంభంగా మారింది. ఆ తర్వాత, ఇది పెద్ద ఎత్తున రక్తపాతం, విధ్వంసం సృష్టిస్తూ దేశంలోని తూర్పు, మధ్య, దక్షిణ భారత ప్రాంతాల్లో విస్తరించింది. 1980 నుండి 2015 మధ్యకాలంలో ఈ ఉద్యమం 20,012 మంది మరణాలకు కారణమైంది. ఇందులో 4,761 మంది నక్సలైట్లు, 3,105 మంది భద్రతా సిబ్బంది, 12,146 మంది సాధారణ పౌరులు ఉన్నారు. 2010 నుండి సంవత్సరానికి సగటున 417 మంది సాధారణ పౌరులు మావోయిస్టుల హింసకు బలయ్యారు. నక్సలైట్ హింస వల్ల పలు రాష్ట్రాల్లో పెట్టుబడులు తగ్గిపోయాయి, మౌలిక వసతుల అభివృద్ధి నిలిచిపోయింది, విద్య–, ఆరోగ్య సేవలు ప్రభావితమయ్యాయి. పేదరికం, వెనుకబడిన ప్రాంతాలు మరింత వెనుకపడటం జరిగింది. ఈ పరిస్థితిని ఎదుర్కోవడానికి భారత ప్రభుత్వం అనేక వ్యూహాలను ప్రయోగించింది. 2009లో ప్రారంభమైన ఆపరేషన్ గ్రీన్ హంట్ కింద 75,000 మంది సైనికులు, పారామిలిటరీ దళాలను నక్సలైట్ ప్రభావిత రాష్ట్రాల్లో ప్రవేశపెట్టారు. అయితే, దీనివల్ల కొంతమంది తిరుగుబాటుదారులను నిర్మూలించినా, అనేక మందిపై మానవ హక్కుల ఉల్లంఘనల ఆరోపణలు రావడంతో ఈ పోరాటం మరింత సంక్లిష్టంగా మారింది. పార్టీలు వేరైనా కాంగ్రెస్, బిజెపి నేతల అసలు లక్ష్యం ఈ దేశంలో అడవులు, గనులు, పోర్టులు, ప్రభుత్వరంగ సంస్థలను, ప్రజల సహజ సంపదను అదానీ, అంబానీ లాంటి కార్పొరేట్లకు ధారాదత్తం చేయడమే. కనుక ఈసారి చత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్ల సందర్భంగా హోం మంత్రి అమిత్ షా ‘మావోయిస్టు రహిత భారత్ అనే స్వప్నం సాకారమవుతోంది’ అన్నారు. త్వరలో దేశంలో ‘మావోయిస్టు ఉద్యమం’ అంతరిస్తుంద’ని అన్నారు. ఇంతకు ముందు చత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు, ఇప్పుడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉన్నప్పుడు నక్సల్స్‌ను రూపుమాపేందుకు ఫేక్ ఎన్‌కౌంటర్లతో సైనిక బలగాలతో వైమానిక దాడులు చేశారు. ఆధునిక ఆయుధాలతో ఉద్యమాన్ని అణచివేసేందుకు గట్టిగా కృషి చేస్తూనే ఉన్నారు. అయినా అది కొనసాగుతూనే ఉంది. కానీ ఎందరో నక్సల్స్ మరణించినా ఈ ఉద్యమం ఏం సాధించింది? ఆత్మపరిశీలన చేసికొని సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటే మంచిది. రాజ్యం బలంగా ఉంది. కక్షతో ఉంది. ఇప్పుడు ఉన్న దారి వెనుకకు తగ్గటం మంచిది. నక్సలైట్ ఉద్యమం దశాబ్దాలుగా సాగుతున్నా తన లక్ష్యాలను సాయుధ పోరాటం ద్వారా సాధించలేకపోయింది. దీని విరుద్ధంగా ప్రజాస్వామ్యాన్ని స్వీకరించిన రాష్ట్రాలు మేలైన అభివృద్ధిని సాధించాయి. ఉదాహరణగా కేరళను పరిశీలిస్తే అక్కడ వామపక్ష రాజకీయాలు ప్రభావవంతంగా ఉన్నప్పటికీ ప్రజాస్వామ్య రాజకీయ వ్యవస్థకు కట్టుబడి ఉండటం వల్ల అది నక్సలైట్ హింసను నివారించగలిగింది. సమగ్ర భూసంస్కరణలు, సమాజ సంక్షేమ కార్యక్రమాలు, విద్య –ఆరోగ్య రంగాల్లో మెరుగైన అభివృద్ధి కేరళను మిగిలిన రాష్ట్రాల కంటే ముందుకు నడిపించాయి. ఇక ఢిల్లీలో అవినీతికి వ్యతిరేక ఉద్యమం నుండి ఉద్భవించిన ఆమ్‌ఆద్మీ పార్టీ (ఆప్) ప్రజాస్వామ్య ప్రక్రియను అనుసరించి విజయాన్ని సాధించింది. ఎన్నికల ద్వారా అధికారంలోకి వచ్చి విద్య, ఆరోగ్యం, ఇతర ప్రజాసేవలను మెరుగుపరిచింది. ఇది ప్రజాస్వామ్య మార్గంలో మార్పు సాధ్యమనే విషయాన్ని నిరూపించింది. నక్సలైట్ ఉద్యమం పూర్తిగా హింసను వదిలిపెట్టి ప్రజాస్వామ్య వ్యవస్థలో పాల్గొనాల్సిన అవసరం ఉంది. అలాగే, ప్రభుత్వం తిరుగుబాటుదారుల ప్రాథమిక సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి. భూసంస్కరణలు, గ్రామీణ అభివృద్ధి, సామాజిక, –ఆర్థిక, న్యాయం వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలి. తిరుగుబాటుదారులకు సామాజిక జీవితంలో తిరిగి చేర్చేందుకు పునరావాస ప్రణాళికలు రూపొందించాలి. సాయుధ పోరాటం ద్వారానే మార్పును తేవగలదనే లక్ష్యంగా ఉండవచ్చు. కానీ, చారిత్రకంగా చూస్తే ప్రజాస్వామ్య మార్గమే స్థిరమైన పరిష్కారం. హింసను వదిలిపెట్టి ప్రజాస్వామ్య వ్యవస్థలో సమస్యలను పరిష్కరించుకోవడం ద్వారా సమగ్ర అభివృద్ధిని, శాంతిని సాధించవచ్చు. నక్సలైట్ ఉద్యమం అసమానతల సమస్యలనుండి పుట్టినా హింసాత్మక మార్గాన్ని అనుసరించడం వల్ల ప్రజలకు తీవ్ర నష్టం జరిగింది. ప్రజాస్వామ్య మార్గాన్ని స్వీకరించడం ద్వారానే అసమానతలను తగ్గించి, అభివృద్ధి సాధించగలం. నక్సలైట్ ప్రభావిత ప్రాంతాల్లో శాశ్వత శాంతి, న్యాయబద్ధమైన మార్పు రావాలంటే ప్రజాస్వామ్య మార్గాన్నే అనుసరించాలి.

# తెలుగుకు పట్టం కట్టాలి




జంతువుల నుండి మానవుని వేరు చేసేది భాష ఒక్కటే. భాష లేకపోతే మన భావాలను ఇతరులతో వ్యక్తీకరించడం సాధ్యం కాదు. సమాజం ద్వారా వ్యక్తి లోనికి ప్రవేశించి వ్యక్తిని సామాజికుడిని చేసేది మాతృభాష. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న విజ్ఞానాన్ని తెలుసుకోవడం, తెలుసుకున్న జ్ఞానాన్ని అనుభవాన్ని సంస్కృతిని, సంప్రదాయాన్ని తర్వాతి తరాలకు అందించడానికి ఉపకరించే సాధనం మాతృభాష. గతానికి వర్తమానానికి భవిష్యత్తుకు వారధి కూడా మాతృభాషే. భాష అనేది చరిత్ర గమనానికి, సామాజిక పరిణామానికి మూలాధారం. మాతృభాష అనగా శిశువుకు తల్లి ఉగ్గుపాలతో నేర్పినటువంటి భాష. ఈ మాతృభాష ప్రతి శిశువుకు సహజంగా ఎలాంటి ప్రయత్నం అవసరం లేకుండానే వస్తుంది. మాతృభాష ద్వారా నేర్చుకున్న విద్య సులభంగా అవగత మవుతోంది. అంతేకాక విద్యార్థిలో ఉన్న సృజనాత్మక శక్తులను వెలికి తీస్తుంది. తద్వారా ఇతర భాషలు నేర్చుకోవడానికి మాతృ భాష ఎంతో సహాయకారిగా ఉంటుంది.. ఇదంతా గత కాలం గురించి పూర్తిగా తెలిసిన తెలుగు వారికి, తెలియనిది ఏమీ కాదు. ఆంగ్ల మాధ్యమంలో చదివితే పిల్లలు గొప్పవారు కాగలరని, తెలుగు మాట్లాడితే చులకన అనే భావన వల్ల, ఆంగ్ల భాషకు ప్రాధాన్యత పెరిగి, తెలుగు భాష నిరంతర నిర్లక్ష్యానికి గురి అవుతున్నది. వెనుజులకు చెందిన వర్తకుడు నికొలో డా కాంటి భారతదేశం గుండా ప్రయాణిస్తూ, తెలుగు భాషలోని పదాలు ఇటాలియన్ భాష వలె అజంతాలు (అచ్చు చివరన కలిగి) గా ఉండటం గమనించి తెలుగును ‘ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ గా 1402 లోనే ప్రశంసించారు. పరభాష ద్వారా ప్రాథమిక తరగతుల విద్యార్థులకు పాఠాలు చెప్పే విధానం పూర్తిగా అశాస్త్రీయమని, కాలహరణ హేతువని, బావి పౌరులను బానిసలుగా చేస్తుందని విద్యా వేత్తలు అభిప్రాయ పడుతున్నారు. పిల్లల సొంత ఆలోచనలను పెంపొందించడానికి, వారి సాంస్కృతిక బానిసత్వానికి మార్గం ఏర్పడుతుందని, విజ్ఞానానికి – విద్యార్థులకు మధ్య ఒక అడ్డుగోడలా సృష్టిస్తుందని, తమ చుట్టూ ఉన్న జీవిత విలువలను తెలియని విద్యార్థులను, విషయ పరిజ్ఞానం లోతుగా తెలీని, ఉపాధ్యాయులు చెప్పింది చెప్పినట్లు, నోట్సు కాపీ చేస్తూ, కంఠస్తం చేసే యంత్రాలుగా మారుస్తుందని విద్యాధికుల, మానసిక శాస్త్ర వేత్తల భావన. తనకు అర్థం కాని, సాధికారికత ఏమాత్రం చేకూర్చని భాషకు సంబంధించిన విషయాలను, బట్టి పట్టి తమ తల్లిదండ్రులను మురిపింప చేస్తూ, తమను తాము, తమ పోషకులను, మోసం చేసుకోవడం అవుతుందని విజ్ఞులు, ప్రాజ్ఞులు ఎంత మొత్తుకున్నా, అర్థం చేసుకునే వారు భూతద్దానికీ అగుపించడం లేదంటే అతిశయోక్తి లేదు...మొగల్ చక్రవర్తి ఔరంగజేబు అరబ్బీ భాషలో తనకు పాఠాలు బోధించి, తన బాల్యం అంతా వృధా పరిచారని, తన గురువుకు రాజ్య బహిష్కరణ లాంటి తీవ్ర శిక్ష విధించిన విషయం చరిత్ర చెప్తుంది. ఔరంగజేబు తన గురువుకు రాసిన నాటి చారిత్రాత్మక ఉత్తరాన్ని 1910లో కొమర్రాజు లక్ష్మణరావు తెలుగులోకి అనుమతించడమే కాక, తన కాలం నాటి ఆంగ్ల మాధ్యమం చదువుల వల్ల భవిష్యత్ తరాలు ఔరంగజేబు లాగా మనలను తప్పు పడతాయని హెచ్చరించారు ... ప్రఖ్యాత ఆంగ్ల కవి విలియం షేక్స్పియర్ ఏమి చదవుకుని, ఆంగ్ల సాహిత్య శిఖరంలా ఎదిగారనేది అర్థం చేసుకోవాలి. ప్రపంచ వ్యాప్తంగా తెలుగు 9.3 కోట్ల మందికి మాతృభాషగా ఉంది. భారతావనిలో హిందీ 366 మిలియన్ల, బెంగాలీ 83 మిలియన్ల, తెలుగు 74 మిలియన్ల, తర్వాత మరాఠీ 72, తమిళం 61, కన్నడం 55, ఉర్దూ 52, గుజరాతీ 46, మలయాళం 33, ఒరియా 33 మిలియన్ల మంది మాట్లాడుతూ 10 స్థానాలలో ఉన్నారు. తెలుగు భాషను 2008 అక్టోబరు 31న భారత ప్రభుత్వం ప్రాచీన భాషగా గుర్తించింది. వాస్తవానికి తెలుగు మాధ్యమాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నది తెలుగు జాతి. ప్రపంచంలో “మా తల్లి భాష మాకొద్దు, ఇతర భాషల ముద్దు” అని చెప్పగలిగే జాతి ఏదైనా ఉంది అంటే నిస్సిగ్గుగా అది తెలుగు జాతి మాత్రమే. “తెలుగుకు” పట్టిన ఈ “తెగులు” ఈనాటిది కాదు. కాలక్రమేణా, అవిభక్త ఆంధ్ర దేశం పూర్తిగా మారిపోయి ప్రస్తుతం ఆంగ్ల దేశంగా రూపుదిద్దు కుంటోంది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో, కేజీ నుండి పూర్తిగా ఆంగ్ల మాధ్యమం పెడదామన్న సీఎం జగన్ ప్రభుత్వ నిర్ణయాన్ని, హై కోర్టు నిర్ద్వందంగా త్రోసి పుచ్చింది. తెలుగు భాషాభిమానులు ప్రపంచ వ్యాప్తంగా ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నిరసనలు వ్యక్తం చేశారు. ఇదైనా పాలకులకు గుణపాఠం కావాలి. ప్రైవేటు పాఠశాలలో తెలుగు మాధ్యమంలో, ప్రాథమిక విద్య దాదాపు కనుమరుగయింది. తెలుగు భాషకు.. తెలుగు తనానికి చోటు లేకుండా పోతున్నది. ఈ తరం విద్యార్థులకు తెలుగు ప్రాచీన వైభవం, సంస్కృతి సంప్రదాయాల పట్ల కనీస అవగాహన లేకుండా పోతున్నది. దేశ భాషలందు “ తెలుగు లెస్స” అన్న నానుడి దేశ భాష లందు “తెలుగు లెస్” అనే దురవస్థకు రాబోతోంది. తెలుగు రాష్ట్రాలలో తెలుగును నిర్లక్ష్యం చేస్తుంటే.... దేశ ప్రధాని నరేంద్ర మోడీ, గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉంటూ, అహమ్మదాబాద్, సూరత్ లాంటి పట్టణాలలో, తెలుగు వారికోసం తెలుగు మాధ్యమ బడులు నడిపారు. ఇప్పటికీ అవి నడుస్తూనే ఉన్నాయి. అంతే కాదు, 2017లో కేంద్ర ప్రభుత్వ బళ్ళలో కూడా తెలుగు తప్పని సరి అని ప్రధాని అన్నారు కూడా. భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, “మాతృ భాష కళ్ళ వంటిది, పరాయి భాష కళ్ళద్దాల వంటిది, కళ్లు లేకుండా, అద్దాలు పెట్టుకోవడం వల్ల ఉపయోగం శూన్యం”. అన్న మాటలను మననం చేసుకోవాలి. మారిషస్ లో తెలుగు పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయ స్థాయి కోర్సుల నిర్వహణబీ ఆస్ట్రేలియా ప్రభుత్వం అక్కడి పాఠశాలల్లో తెలుగును ఐచ్ఛిక అంశంగా చేరుస్తూ, ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలల్లో పన్నెండో తరగతి వరకు తెలుగు భాషను నేర్చుకునే అవకాశం కలుగుతున్నది. అమెరికాలో తెలుగు వారి కోసం బ్యాలెట్లపై ఇటీవలే తెలుగులో ముద్రించడం వంటి అంశాలను గమనించాలి. పరదేశీయుడైనా, ఆంగ్ల భాష మాతృభాష అయినా, ఈస్ట్ ఇండియా కంపెనీ ఉద్యోగిగా భారత దేశానికి వచ్చి, విధి నిర్వహణ కోసం తెలుగు భాష నేర్చుకుని, నాటికి కరడుగట్టి, మినుకు మినుకు మంటూ, ఆరి పోవడానికి సిద్ధంగా ఉన్న తెలుగు భాష ఉద్దరణకు బ్రౌన్ తీసుకున్న చొరవను, సహస్రాధిక వేమన పద్యాలను వెలికితీసి ప్రచురించడం, పాఠశాలలు స్థాపించి, ఉచిత విద్య నేర్చుకునే అవకాశం కల్పించడం, ప్రాచీన గ్రంథాలను అర్థం చేసుకోవడానికి ఏకంగా నిఘంటువుని అందించడం ద్వారా తెలుగు భాషా, సాహిత్య వికాసానికి సి. పి. బ్రౌన్ అందించిన సేవలను ఒకసారి గుర్తు చేసుకోవాలి. గొప్పలను ప్రదర్శించడం కాదు... గొప్పలను నిలబెట్టు కోవడమే గొప్ప.

# మారిషస్‌లో తెలుగు వెలుగు



ఆఫ్రికా ఖండ తీర ఆగ్నేయ తీరప్రాంతాల్లో 2000లో మీటర్ల దూరంలో హిందూ మహా సముద్రంలో ఉన్న ద్వీప దేశం మారిషస్. 2040 చ.కి.మీల వైశాల్యం కలిగి, పోర్టు లూయిస్ రాజధానిగా దాదాపు 12 లక్షల పై చిలుకు జనాభా కలిగి, ఆంగ్లం, తెలుగు అధికార భాషలుగా, మారిషియన్ క్రియోల్, ఫ్రెంచి, చైనీస్ ఉర్దూలతో పాటు, భోజ్ పూరి, మరాఠీ, తమిళం, ఉర్దూ తదితర భారతీయ ప్రాంతీయ భాషలు గా కలిగి ఉంది. 1630 – 1710 డచ్ కాలనీగా 1715 – 1810 మధ్య ఫ్రెంచ్ కాలనీగా తర్వాత 1968 వరకు బ్రిటిష్ కాలనీల నుండి తర్వాత స్వాతంత్రం పొందింది. 1903లో పైచెల్లిసును ప్రత్యేక కాలనీ గా రూపొందించిన తర్వాత మారిషస్ క్రమానుగత అభివృద్ధి జరుగు తున్నది. ఆఫ్రికా దేశాల మానవ అభివృద్ధి జాబితాలో ద్వితీయ స్థానంలో ఉన్న మారిషస్ హిందూ యిజం అతి పెద్ద మతంగా ఉన్న ఏకైక ఆఫ్రికా దేశంగా ప్రత్యేకతను కలిగి ఉంది. రైతులు చెరకు పొలాలలో పని చేయడానికి పెద్దసంఖ్యలో భారత దేశం నుండి కార్మికులను తీసుకు వచ్చారు. 1834 – 1921 మధ్యలో ద్వీపంలో సుమారు 5 లక్షల మంది కార్మికులు పనిచేసారు. నేడు మారిషస్ జనాభాలో 68% కంటే ఎక్కువ మంది భారతీయ మూలానికి చెందిన వారు, సాధారణంగా ఇండో – మారిషియన్లు అని పిలుస్తారు. ప్రైవేటు వ్యవసాయ దారుల క్రింద కూలీలుగా పనిచేయటానికి 1835 లో కిష్టమ్, వెంకటపతి, అప్పయ్య అనే ముగ్గురు తెలుగు వారు కాంది శీకులుగా తొలిసారిగా మారిషస్‌లో అడుగు పెట్టారు. ఆ మరుసటి సంవత్సరం గౌంజన్ అనే ఓడలో దాదాపు 30 మంది తెలుగు వారు ఆ ద్వీపంలో కాలు పెట్టారు. కాకినాడ సమీపాన వున్న ‘కోరంగి’ రేవు నుండి బయలు దేరి వచ్చినందుకు వాళ్లని “కోరంగి వాళ్ళు” అని, వారు మాట్లాడే తెలుగు భాషకు ‘కోరంగి భాష’ అని పిలిచేవారు. 1843 సంవత్సరంలో దాదాపు 35 ఓడల్లో భారతీయులు మారిషసు వలస వచ్చారు. వారిని తీసుకుని వచ్చిన ఓడల పేర్లు సిటీ ఆఫ్ లండన్, కింగ్ స్టన్, ఫ్లవర్ ఆఫ్ ఉగీర్, సుల్తాన్, సిరంగపట్నం, బాబా బ్రాహ్మిన్, కోరంగి పికెట్ మొదలైనవి. 1834లో పుట్టిన ఊళ్లను విడిచి, చెరుకు తోటల్లో పని చేసేందుకు కూలీలుగా మారిషస్ వెళ్లిన తెలుగు వారు మాత్రం తమ తరువాతి తరం వారు కూడా తెలుగు భాషను ప్రేమించి, మాట్లాడేలా పునాది వేశారు. మాతృ భాషకు బ్రహ్మో త్సవం జరిపారు. తెలుగుకు పట్టాభిషేకం చేస్తున్నారు. వారు తమతో తీసుకెళ్లిన వ్యవసాయ పరికరాలైన పలుగు, పారతో పాటు “పెద్ద బాలశిక్ష, రామాయణ, మహాభారతం” వంటి ఇతిహాస గ్రంథాలు, అక్కడి వారిని తెలుగు వారసులుగా తీర్చిదిద్దే ప్రయత్నానికి దోహద పడుతున్నాయి. అవే ఇప్పటి ఆరవ తరం తెలుగువారూ భాషాయజ్ఞంలో మమేకం కావడానికి కొండంత ఆసరాగా నిలుస్తున్నాయి. మారిషస్ దేశానికి వెళ్లిన తెలుగువారు తొలుత తమ భాషా, సాంప్రదాయాలను నిలుపు కోవడానికి ఇబ్బందులను ఎదుర్కొన్నా, అక్కడికి వెళ్లిన వారిలో మేబర్ ప్రాంతానికి చెందిన పండిట్ గుణ్ణయ్య 1930లో తెలుగు భాషా వికాసానికి నడుం కట్టారు. ఇలా 1947లో ముందు మారిషస్ ఆంధ్ర మహా సభ, తర్వాత నామాంతరం చెంది మారిషస్ “తెలుగు మహా సభ”గా ఆవిర్భవించింది. దాన్ని వారు తెలుగు భాషామ తల్లి ఆలయంగా భావిస్తున్నారు.. ప్రస్తుతం మారిషస్ దేశంలో తెలుగు కుటుంబాల్లో ఆరవ తరం వారు సైతం, తమ పెద్దలు వేసిన బాటలో నడుస్తుం డటం ఇక్కడి తెలుగు వారికి స్ఫూర్తిదాయక అంశం. మారిషస్ దీవిలోని మొత్తం జనాభా దాదాపు 13 లక్షలైతే, తెలుగువారు 1లక్షమందికి పైగా ఉన్నారు. వీరికోసం సుమారు 300 తెలుగు పాఠశాలలు నడుస్తుండగా, 190 మంది అధ్యాపకులు పనిచేస్తున్నారు. ప్రాథమిక తరగతులలో దాదాపు 10 వేల మంది విద్యార్థులు తెలుగు మాధ్యమంలో విద్యను అభ్యసి స్తున్నారు. మాధ్యమిక, ఉన్నత విద్య లో తెలుగు ద్వితీయ భాషగా ఉంది. ఉన్నత విద్యకోసం మహాత్మా గాంధీ విశ్వ విద్యాలయం పని చేస్తుంటే, తెలుగు మహాసభ, తెలుగు సాంస్కృతిక మండలి, తెలుగు యువ సంఘం, అనేక ఉప సంఘాలు సమన్వయంతో పని చేస్తున్నాయి. వీటికి మారిషస్ రిపబ్లిక్ ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి, పూర్తిస్థాయిలో ఆర్థికంగా చేయూత నిస్తున్నది. ఫ్రెంచికి దగ్గరగా ఉండే “క్రియోల్” వారి మాతృభాష అయినా, స్వ భాషాభిమానంతో, తెలుగును ద్వితీయ భాషగా ఎంచుకొని తెలుగును బతికిస్తున్నారు. ముఖ్యంగా ధర్మపురి నరసింహ శతకం, వేమన శతక పద్యాలకు వారు పెద్దపీట వేయడం, క్షేత్రయ్య అన్నమయ్య, త్యాగయ్య, రామదాసు కీర్తనలు, నరసింహ శతకం, నేర్చు కోవడంతో పాటు తెలుగు సంప్రదాయాలనూ పూర్తిస్థాయిలో పాటించడం విశేషం. ఇటీవల అక్కడి విద్యార్థులే ఓ కథా సంకలనం వెలువరించడం వారికి తెలుగు గల అభిమానానికి, ప్రేమకు తార్కాణం. మారిషస్‌లో ఓ ఆరాధ్య భావంతో తెలుగుకు బ్రహ్మోత్సవాలు 2018లో ఆగస్టు 20నుండి నిర్వహించి, అందులో భాగంగా, పద్య పఠన పోటీలు, వ్యాసరచన, వక్తృత్వ పోటీల విజేతలకు బహుమతి ప్రదానంతో పాటు ఒక్కోరోజు ఒక్కో తెలుగు సాంప్రదాయంపై అవగాహన కల్పించేందుకు వీలుగా సదస్సులను నిర్వహించారు. మారిషస్ దీవిలో తెలుగు భాషోన్న తికి సర్వస్వాన్ని ఫణంగా పెట్టి “సంజీవ నరసింహ అప్పడు” పని చేస్తున్నారు. ఆయన ఆ దేశ తెలుగు పరీక్షల విద్యాధికారి, రేడియో వ్యాఖ్యాత, జర్నలిస్ట్. మారిషస్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ తెలుగు విభాగ అధికారి. తెలుగు ప్రాంతాలతో నిరంతరం సంబంధాలు కొనసాగిస్తూ అక్కడి తెలుగు వికాసానికి కృషి చేస్తున్నారు. తెలుగు తనాన్ని నిలుపు కొనేందుకు మారిషస్ తెలుగు మహాసభ, అక్కడి ప్రభుత్వం గట్టి సంకల్పంతో పని చేస్తున్నాయి. తెలుగు మహాసభ దేశ రాజధాని పోర్టు లూయిస్ లోని రాయల్ రోడ్డులో ప్రధాన కార్యాలయం కలిగి, ఏడు ప్రాంతీయ కమిటీలు, 90 శాఖలు క్రియా శీలకంగా పని చేస్తున్నాయి అంటే, ఆ సంస్థ తెలుగు భాషాభివృద్ధికి చేస్తున్న కృషి చెప్పకనే చెబుతున్నది. తెలుగు వారికి ప్రీతి పాత్రమైన ఉగాదితో పాటు వినాయక చవితి, దీపావళి, సంక్రాంతి జాతీయ సెలవుదినాలుగా పాటించడం గమనార్హం. తెలుగు వారి సంస్కృతి ప్రతీకలైన పండగలు, పబ్బాలు ఆచరిస్తున్నారు. ప్రస్తుతం తెలుగువారిచే నిర్మితాలైన 350 దేవాలయాలూ తెలుగు భాషా వికాసానికి కేంద్రాలుగా ఉన్నాయి.

# నిబంధనలకు విరుద్ధంగా స్కెలన్సర్స్ వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవు.

**విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్.**

**విజయనగరం జిల్లా, ప్రజాజ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాలకు అమర్చిన 250 స్కెలన్సర్లు సీజ్ చేసిన పోలీసులు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ ఆధ్వర్యంలో రోడ్డు రోలరుతో స్కెలన్సర్లను ధ్వంసం చేసిన ట్రాఫిక్ పోలీసులు.వాహనాలకు స్కెలన్సర్స్ ను మార్పు చేయడం చట్టరీత్యా నేరమని, చట్టాన్ని ఉల్లంఘిస్తే వాహనాలను సీజ్ చేయడంతోపాటు, వాహనాదారులకు రూ.10వేలు జరిమానా విధిస్తామన్న జిల్లా ఎస్పీ. విజయనగరం పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాలను స్కెలన్సర్స్ ను అమర్చడం, కంపెనీ ఇచ్చిన స్కెలన్సర్స్ ను, తొలగించడం, మార్పు చేయడం చట్టరీత్యా నేరమని, అటువంటి వాహనదారులపై చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాలకు అమర్చిన స్కెలన్సర్స్ ను తొలగించి, వాటిని మళ్ళీ వాహనదారులు వినియోగించకుండా వాటిని రోడ్డు రోలర్ ధ్వంసం చేసే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - ద్విచక్ర వాహనాలను సంబంధిక వాహన తయారీ కంపెనీలు ప్రత్యేకంగా డిజైన్ చేసి, స్కెలన్సర్స్ ను అమరుస్తారని, వీటిని మార్పు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. ఇటీవల కాలంలో యువత తమ ద్విచక్ర వాహనాలకు స్కెలన్సర్స్ మార్పులు చేస్తూ, పెద్ద శబ్ధాలతో ఇతర వాహనదారులను, ప్రజలు, పాదచారులను, పిల్లలు, హృద్రోగులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. వీటిని నియంత్రించుటలో భాగంగా గత ఆరు మాసాల్లో ట్రాఫిక్ పోలీసులు పట్టణంలో పలుమార్లు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి, నిబంధనలకు విరుద్ధంగా ఇండోర్, పంజాబ్, రాకెట్ పేర్లుతో అమర్చిన 250 స్కెలన్సర్స్ ను








మెకానిక్ సహకారంతో తొలగించామన్నారు. అంతేకాకుండా, నిబంధనలకు విరుద్ధంగా స్కెలన్సర్స్ ను అమర్చినందుకుగాను ఒక్కొక్కరికి రూ.1000/- చొప్పున రూ.2,50,000/- లను జరిమానా విధించామన్నారు. తొలగించిన స్కెలన్సర్స్ ను మళ్ళీ వాహనదారులు వినియోగించకుండా ఉండేందుకుగాను వీటిని రహదారిపై వేసి, రోడ్డు రోలర్ తో ధ్వంసం చేసే కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. భవిష్యత్తులో ఇదే తరహా కార్యక్రమాన్ని కొనసాగిస్తామని, ప్రత్యేక డ్రైవ్లు చేపట్టి, నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాలకు ఉన్న స్కెలెన్సర్లను తొలగిస్తామన్నారు. అంతేకాకుండా, కొత్త మోటారు వాహన చట్టం ప్రకారం ఈ తరహా స్కెలన్సర్స్ ను అమర్చిన వాహనాలను సీజ్ చేయడంతోపాటు, ఆయా వాహనదారులకు రూ.10వేలు జరిమాన విధిస్తామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు. ప్రతీ వాహనదారులు రహదారి భద్రతను పాటించాలని, వాహనాలను అతివేగంగా నడవకూడదని, హెల్మెట్స్ ధరించాలని, ట్రిపుల్ రైడింగు చేయకూడదని, మన భద్రతతోపాటు ఇతరుల భద్రతకు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, ట్రాన్స్పోర్టు కమీషనరు డి.మణికుమార్, ట్రాఫిక్ సిఐ సూరినాయుడు, ఎస్బీ సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కే. చౌదరి, 1వ పట్టణ సిఐ ఎస్.శ్రీనివాస్, 2వ పట్టణ సిఐ టి.శ్రీనివాసరావు, ఎం.వి.ఐ. మురళీకృష్ణ, ఎస్సైలు శంభాన రవి, ఎస్.భాస్కరరావు, నూకరాజు, అప్పారావు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదివాసి ఎరుకల గిరిజన మహిళకు ఉప కులపతి పదవి ఇవ్వడం హర్షనీయం

డాక్టర్. గేదెల సత్తిబాబు..
ఎరుకల సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు.



**విజయనగరం జిల్లా, ప్రజాజ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** శృంగవరపుకోట. ఆదివాసి ఎరుకల గిరిజన మహిళకు ఉప కులపతి పదవి ఇవ్వడం హర్షనీయమని ఆంధ్రప్రదేశ్ ఎరుకల సేవా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ గేదెల సత్తిబాబు తెలిపారు. గురువారం పట్టణంలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. 76 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో రాష్ట్ర చరిత్రలో కూటమి ప్రభుత్వము ఆదివాసి ఎరుకల గిరిజన సామాజిక వర్గానికి చెందిన సాతుపాటి ప్రసన్న శ్రీ ఈమె ఆంధ్ర యూనివర్సిటీలో ఇంగ్లీష్ డిపార్ట్మెంట్లో ప్రొఫెసర్ గా పని చేస్తున్నారు ఆమెను కూటమి ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన ఆదికవి నన్నయ యూనివర్సిటీకి ఉప కులపతిగా నియమించడం సంతోషమని. ఆమె ఆదివాసి తెగలు ఆదివాసి సమాజము సంస్కృతి సాంప్రదాయం లు వ్యవహారాలపై ఎన్నో పరిశోధన. లు చేశారని మరియు ఆమె ఆదివాసీ తెగల లిపిలేని అంతరించిపోతున్న భాషలకు లిపి కనుగొన్న మొట్టమొదటి మహిళా ఆచార్యులుగా పేర్పొందారని తెలిపారు అందుకుగాను కేంద్ర సాహిత్య అవార్డును రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్న మొట్టమొదటి ఆదివాసి ఏరుకుల గిరిజన మహిళగా కూడా. నిలవడం మాకు ఎంతో గర్వకారణంగా ఉందని తెలిపారు మా ఎరుకల జాతి మహిళకు వైస్ ఛాన్సర్ పదవి ఇచ్చి సామాజిక న్యాయం పాటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్కి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి మరియు కూటమి ప్రభుత్వ పెద్దలకు ఎరుకల గిరిజన ప్రజల తరపున మరియు ఆంధ్రప్రదేశ్ ఏరుకుల సేవా సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.

## ఇన్సూరెన్స్ విభాగంలో జిఎస్టిని తొలగించాలి.




**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** శృంగవరపుకోట. ఇన్సూరెన్స్ విభాగంలో జిఎస్టిని తొలగించాలనీ ఐ సి ఈ యు బేస్ యూనిట్ ప్రెసిడెంట్ టి. జగన్నాథం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎల్ఐసి కార్యాలయం వద్ద గురువారం మూడు నాలుగు తరగతుల ఉద్యోగులు ఒక గంటపాటు వాకౌట్ స్ట్రైక్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ముఖ్యంగా ఎల్ఐసి లో మూడు మరియు నాలుగు తరగతుల ఉద్యోగుల నియామకం చేపట్టాలని, అలాగే మా ఉద్యోగ సంఘం ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ (%ూా × × జు ాూ%) యూనియన్ గుర్తింపు ఇవ్వాలని మరియు ఇన్సూరెన్స్ రంగంలో 100 శాతం %ఫీ ఐ ×% పెంపుదల బిల్లును ఉపసంహరించాలనీ , మరియు ఇన్సూరెన్స్ ప్రీమియంపై జిఎస్టి %+ ూ ు% తొలగించాలని , మొదలగు డిమాండ్లతో మధ్యాహ్నం 12:30 నుండి 1:30 నిమిషాల వరకు ఒక గంట వాకౌట్ స్ట్రైక్ చేయడం జరిగినది .ఈ కార్యక్రమానికి ఎల్ఐసి బ్రాంచ్ ఆఫీస్ శృంగవరపుకోట లో పనిచేయుచున్న మూడు మరియు నాలుగు తరగతి ఉద్యోగులు అందరూ 100% సమ్మెలో పాల్గొని విజయవంతం చేశారు . ఈ కార్యక్రమానికి పట్టాదారులు ఏజెంట్ మిత్రులు మరియు సిబ్బంది అందరూ కూడా సంఘీభావం తెలుపుతూ డిమాండ్ల పరిష్కారం దిశగా మేనేజ్మెంట్ వెంటనే చర్యలు తీసుకోవాలని నిరసన ప్రదర్శన నిర్వహించమన్నారు ఈ కార్యక్రమంలో సెక్రటరీ : కె. శివప్రసాద్ మూడు నాలుగు తరగతుల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# రోస్టర్ క్లియర్ చేసి గ్రూప్-2 మెయిన్ ఎగ్జామ్ నిర్వహించాలి

**విజయనగరం జిల్లా, ప్రజాజ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము :** రోస్టర్ క్లియర్ చేసి గ్రూప్- 2 మెయిన్స్ నిర్వహించాలని సింధు రీడింగ్ హాల్ వద్ద భారత ప్రజాతంత్ర యువజన సమస్య( డివైఎఫ్ఐ ) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ సిహెచ్ .హరీష్ మాట్లాడుతు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ఏపీపీఎస్సీ గ్రూప్ 2 నోటిఫికేషన్ ను 7 డిసెంబర్ 2023 లో డ్రాఫ్ట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. పూర్తి స్థాయి నోటిఫికేషన్ ను డిసెంబర్ చివరి వారంలో విడుదల చేశారు. నోటిఫికేషన్ లో మహిళలు, దివ్యాంగులు, మాజీ సైనికులు, క్రీడాకారులకు ప్రత్యేక రిజర్వేషన్ పాయింట్లు కేటాయించడంపై రోస్టర్ పాయింట్లు తప్పులు ఉన్నాయని, రోస్టర్ పాయింట్లు సరిదిద్దాకే ప్రాథమిక పరీక్ష నిర్వహించాలని ఏపీపీఎస్సీ ని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 2023 ఆగస్టులో జారీ చేసిన %+.శీ అశీ%. 77 కు విరుద్ధంగా రోస్టర్ పాయింట్లు కేటాయించారు. %ూూరాజ% అభ్యర్థుల యొక్క ఆవేదనను పట్టించుకోకుండా 25 ఫిబ్రవరి 2024 న ప్రాథమిక పరీక్షను నిర్వహించింది. ప్రధాన పరీక్షను పలు సార్లు వాయిదా వేసుకుంటూ చివరికి 2025 ఫిబ్రవరి 23 వ తేదీన నిర్వహించడానికి ఏపీపీఎస్సీ సిద్ధం అయింది. అభ్యర్థులు గౌరవ హైకోర్టును ఆశ్రయించారు. కేసు నెం. %ఫ్రూ/4633/2024, ఫ్రూ%/15202/2024. గౌరవ కోర్టు తీర్పు పెండింగ్ లో ఉన్నది. ఏపీపీఎస్సీ ఫిబ్రవరి 23వ తేదీన గ్రూప్-2 ప్రధాన పరీక్షలను నిర్వహించడానికి సిద్ధం అయింది. రోస్టర్ తప్పుల వలన సుమారు 90 వేలమంది మానసిక ఆందోళనకు గురి అవుతున్నారు. గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు రాయబోతున్న అభ్యర్థులకు ఆందోళనకు గురి కాకుండా రోస్టర్ తప్పుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తగిన హామీ ఇచ్చేలా ఇంతవరకు ప్రకటన జారీ చేయలేదు. రోస్టర్ తప్పులను సరి చేయకుండా గ్రూప్-2 ప్రధాన పరీక్షలు నిర్వహిస్తే అభ్యర్థులకు తీవ్రమైన నష్టం వస్తుంది మరియు మరలా న్యాయపరమైన వివాదాలు వస్తాయి.





కావున రోస్టర్ లో నెలకొన్న తప్పులను సవరించి, మరలా అభ్యర్థులకు ఎటువంటి న్యాయపరమైన వివాదాలు రాకుండా గ్రూప్- ప్రధాన పరీక్షలు నిర్వహిం ాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ ఉపాధ్యక్షులు బి . సతీష్ , నాయకులు పాపారావు, సిద్ధార్థ, భాస్కర్ రావు, నిరుద్యోగ యువత 100 మంది పాల్గొన్నారు...

## శ్రామికులకు ఈ శ్రమ్ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేయాలి

**- అసిస్టెంట్ లేబర్ అధికారి బి కొండల రావు**



**పొందూరు , ఫిబ్రవరి 20,ప్రజాజ్యోతి న్యూస్ :** శ్రామికులందరికి ఈ శ్రమ్ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేయాలని అసిస్టెంట్ లేబర్ అధికారి బి.కొండలరావు అన్నారు. పొందూరు మండల కేంద్రంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరం లో మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాది హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ లు , ఇంజనీరింగ్ సహాయకులు తో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాది హామీ పథకం లో పాల్గొంటున్న వేతన దారులకు ఈ శ్రమ్ పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేయాలని సూచించారు..ఈ శ్రమ్ నమోదు చేసుకోవడం ద్వారా బహుళ ప్రయోజనాలు చేకూరుతాయన్నారు. ఈ శ్రమ్ నమోదు చేసుకున్న వారిలో పాక్షిక అంగ వైఖల్యం కలిగిన వారికి లక్ష రూపాయలు,శాస్వత అంగ వైఖల్యం కలిగిన వారికి రెండు లక్షలు,ప్రమాధ వసాత్తూ మరణిస్తే రెండు లక్షలు పొందవచ్చునని తెలిపారు. రిజిస్ట్రేషన్ను మొబైల్ ద్వారా ఈ శ్రమ్. గవర్నమెంట్.ఇన్ అనే ఓపెన్ పోర్టల్ లో చేసుకోవచ్చునని తెలియజేసారు.16 నుండి 59 సంవత్సరాల వయస్సు లోపు వున్న శ్రామికులందరూ ఈ శ్రమ్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చునన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎం మన్మథ రావు , ఏ.పి. ఓ పైల శ్రీనివాస రావు , ఏ.ఈ.పి.ఆర్ అనంత రావు ,ఫీల్డ్ అసిస్టెంట్లు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# జ్ఞానజ్యోతి శిక్షణతో చిన్నారుల సమగ్ర అభివృద్ధి






**నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్య బలోపేతమే ధ్యేయం**

**మండల విద్యాశాఖ అధికారులు జి శ్రీరాములు, పట్నాన రాజారావు**

**పొందూరు ,ఫిబ్రవరి 20,ప్రజా జ్యోతి న్యూస్ :** ఐదేళ్ల చిన్నారులలో సమగ్ర అభివృద్ధి పెంపొందించడమే జ్ఞానజ్యోతి శిక్షణా కార్యక్రమం ఉద్దేశ్యమని మండల విద్యాశాఖ అధికారులు జి శ్రీరాములు, పట్నాన రాజారావు అన్నారు.పొందూరు మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అంగన్వాడీ లకు రెండవ రోజు శిక్షణా నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమం లో భాగంగా అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ప్రీ ప్రైమరీ స్కూల్ లో బోధించడానికి 120 రోజుల పాటు అంగన్వాడీ కార్యకర్తలందరికీ విద్యాశాఖ ఆధ్వర్యంలో శిక్షణా అందించడం జరుగుతుందన్నారు.రెండవరోజు శిక్షణలో భాగంగా సమగ్ర అభివృద్ధి ,శారీరక అభివృద్ధి,భాషాభివృద్ధి, మేధాభి వృద్ధి,సామాజిక అభివృద్ధి,సౌందర్యభివృది మరియు సృజనాత్మకత వంటి అంశాలపై అవగాహన,కృత్యాలు ప్రదర్శన నిర్వహించడం జరిగిందని తెలిపారు. బడిపై ఆసక్తి కలిగేలా అంగన్వాడీ కేంద్రాలలో ఉండే చిన్నారులకు ఆటపాటలతో విద్యను నేర్పించాలని తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న కార్యకర్తలకు శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు అందజేస్తారన్నారు. ఈ శిక్షణ తో అంగన్వాడీ కేంద్రాల్లో విద్య మరింత బలోపేతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్ పి. ఓ అనురాధ ,డి.ఆర్.పి.లు , గురుగుబెల్లి సత్యనారాయణ , గురుగుబెల్లి శ్రీనివాస రావు ,అప్పల రాజు , ఉమెన్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ,సి.ఆర్.ఎం. టి లు , ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్రజా వ్యతిరేక బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ నిరసన



గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:ఈరోజు గుంతకల్ పట్టణంలో వామపక్షాల కేంద్ర బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ ఈనెల 14 నుండి 20 వరకు ప్రచార క్యాంపెయిన్ లో భాగంగా ఈరోజు గుంతకల్లు పట్టణం పొట్టి శ్రీరాములు సర్కిల్ నందు... సిపిఎం, సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ పార్టీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ... ప్రజలకు అనుకూలమైన బడ్జెట్ ను విడుదల చేయాలని. వెనకబడిన రాయలసీమకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మారుతి ప్రసాద్, జగ్గుల రమేష్ నాగరాజు కసాపురం రమేష్ ఐద్వా మహిళా నాయకులు వామపక్ష పార్టీ నాయకులు పాల్గొన్నారు

# వామపక్షాల ఆధ్వర్యంలో బడ్జెట్ వ్యతిరేకిస్తూ నిరసన




**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి..** వామపక్షాల ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ ను వ్యతిరేకిస్తూ ఈనెల 14 నుండి 20 వరకు ప్రచార క్యాంపెయిన్ లో భాగంగా ఈరోజు గుంతకల్ పట్టణం పొట్టి శ్రీరాములు సర్కిల్ నందు సిపిఎం, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.... ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి మారుతి ప్రసాద్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతురు పరమేష్.. మాట్లాడుతూ కేంద్రం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా.. పేదలు, కార్మికులు, కర్షకులకు వ్యతిరేకంగా ఉంది అన్నారు. వెనుకబడిన ప్రాంతం రాయలసీమ అభివృద్ధికి ఏమాత్రం నిధులు కేటాయింపులు లేవు. విభజన చట్టం లోని హామీలలో అనంతపురం జిల్లాకు బుందేల?ండ్ తరహాలో ప్యాకేజీ ఇవ్వాలని కోరినా ఆవూసే లేదు. రైతులకు ఈ బడ్జెట్లో పూర్తిగా అన్యాయమే జరిగింది .వ్యవసాయ కూలీలకు వలసల బాధ తప్పే పరిస్థితి లేదు .ఉపాధి కూలీలకు గతం కంటే ఈసారి ఇంకా తక్కువగానే బడ్జెట్ లో కేటాయించారు అంటే గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడమే కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్టుంది. విద్యా, వైద్యం నిర్వీర్యం చేస్తున్నారు నిరుద్యోగ యువత పెరిగిపోతోంది పరిశ్రమల ఊసే లేదు రైల్వే జోను రాయలసీమ ప్రాంతంలో ఏర్పాటు చేసి అభివృద్ధికి తోడ్పడాలని అనేక ఉద్యమాలు చేస్తూనే ఉన్నాం అయినా కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం గమనంలోకి తీసుకోవడం లేదు అనంతపురం జిల్లాలోని సెంట్రల్ యూనివర్సిటీ, కుదిరే ముక్ ఉక్కు పరిశ్రమ, ఎయిమ్స్ తరహా ఆసుపత్రి. నిర్మిస్తామన్నారు వాటి ఊసే లేదు. గిరిజనులకి, దళితులకు, చేతి వృత్తిదారులు. అభివృద్ధికి బడ్జెట్లో కేటాయింపు లు లేవు అసంఘటిత రంగ కార్మికులకు .స్కీం వర్కర్లకు ఉద్యోగ భద్రత. కనీస వేతనాలు ఊసే లేదు .కౌలు రైతులకు సంక్షేమం మాటే లేదు మరి ఎక్కడ అభివృద్ధి ఎవరికోసం ఈ బడ్జెట్ కార్పొరేట్ సంస్థలకే ఈ బడ్జెట్ అన్నది స్పష్టంగా అర్థం అవుతున్నది ఈ విషయాలన్నీ ఈనెల 14 నుండి 20 తారీకు వరకు క్షేత్రస్థాయిలో వీధివీధిన వాడవాడల్లో ప్రజల్లోకి వెళ్లి వీటిపైన చైతన్యం కల్పించి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ఎండగట్టడానికి ప్రజల్ని సన్నద్ధం చేస్తున్నామన్నారు .ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు సాకే నాగరాజు, కసాపురం రమేష్, జగ్గిలి రమేష్, రంగమ్మ, పట్టణ కమిటీ సభ్యులు జ్యోతి,చంద్ర, షాష, జయమ్మ, వెంకీ, రాము, వీరన్న, ఓబులేసు, శివయ్య, మొగ్బుల్, జాషువా, భాష. సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ పట్టణ నాయకులు నారాయణ,భాష, జిలాన్ మొదలగువారు పాల్గొన్నారు

# జనసంద్రంగా మారిన పాలకొండ





పెద్ద ఎత్తున తరలివచ్చిన వైసిపి శ్రేణులు ,అభిమానులు
అశేష జనవాహినికి వైఎస్ జగన్ అభివాదం
పాలవలస కుటుంబానికి వైఎస్ జగన్ పరామర్శ
కూటమి హయంలో రాష్ట్రంలో కొనసాగుతున్న విధంసకర పాలన
2029 లో రానున్నది వైకాపా ప్రభుత్వమే
కార్యకర్తలకు భరోసా కల్పించిన వైకాపా అధినేత ,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్

**పాలకొండ ( ఆమదాలవలస ),ప్రజా జ్యోతి న్యూస్ :** ప్రభుత్వ భాధ్యతలను విస్మరించి కూటమి ప్రభుత్వ హయంలో రాష్ట్రంలో విధ్వంసకర ,అరాచక పాలన కొనసాగుతుందని వైకాపా అధినేత , మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ అన్నారు.గురువారం పార్వతిపురం మన్యం జిల్లా పాలకొండలో దివంగత మాజీ పార్లమెంట్ సభ్యులు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కో-ఆపరేటివ్ చైర్మన్ అయిన పాలవలస రాజశేఖర్ ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందారు.. ఈ నేపథ్యంలో ఆయనకు నివాళులర్పించడానికి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలకొండ విచ్చేశారు. ముందుగా ఆయన స్వగ్రాహానికి చేరుకుని పాలవలస రాజశేఖర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుమారుడైన ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ పాతపట్నం మాజీ శాసన సభ్యురాలు రెడ్డి శాంతిని ఓదార్చారు. పెద్ద ఎత్తున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన అభిమానులు పాలకొండ తరలి రావడంతో పాలకొండ పట్నం జనసంద్రంగా మారింది. అశేష జనవాహినికి జగన్ అభివాదం చేస్తూ అభిమానులతో సెల్ఫీ ఫోటోలు దిగారు. రానున్న ఎన్నికల తరువాత కూటమి ప్రభుత్వ పాలన నుండి ప్రజలకు విముక్తి లభిస్తుందని,రానున్నది వైయస్సార్ ప్రభుత్వమేనని జగన్మోహన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అభిమానులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దుర్మార్గపు పాలన నడుస్తుందని కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటానని ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. రాష్ట్రం అభివృద్ధికి వైయస్సార్ పార్టీ దృష్టి సారిస్తే కూటమి ప్రభుత్వం విధ్వంసాలకు దృష్టి సారిస్తుందని ఆరోపించారు. కూటమీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు గడుస్తున్నప్పటికీ ఎటువంటి అభివృద్ధి నోచుకోని పరిస్థితి నెలకొంది అన్నారు.



వైయస్సార్ పార్టీ కార్యకర్తలపై ఎన్ని కేసులు పెట్టిన భయం చెందవలసిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ స్పీకర్ ,శ్రీకాకుళం జిల్లా పార్లమెంట్ పరిశీలకులు తమ్మినేని సీతారాం, జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ , మాజీ మంత్రులు ధర్మాన ప్రసాద్, సీదిరి అప్పలరాజు ,విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ చిన్న శ్రీను ,శ్రీకాకుళం జిల్లా పరిషత్ చైర్మన్ పిరియ విజయ , పేరాడ తిలక్ , రాష్ట్ర కార్యదర్శి కిల్లి వెంకట గోపాల సత్యన్నారాయణ , వైఎస్సార్సీపీ కళింగ కార్పొరేషన్ మాజీ చైర్మన్, రాష్ట్ర కళింగ సామాజిక వర్గ అధ్యక్షులు దుంపల రామారావు,ఆమదాలవలస నియోజకవర్గ సమన్వయ కర్త చింతాడ రవికుమార్ , జిల్లా అధికార ప్రతినిధి కోట గోవింద రావు, అరుకు పార్లమెంట్ మాజీ సభ్యులు గొట్టేటి మాధవి,అరుకు పార్లమెంట్ సభ్యులు తనుజ రాణి,పాలకొండ మాజీ శాసన సభ్యురాలు వి. కళావతి. కురుపాం మాజీ మంత్రి పాముల పుష్ప శ్రీవాణి,రాజాం మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు,పల్ల ప్రతాప్ ,వివిధ జిల్లాలకు చెందిన వైఎస్సార్సీపీ నాయకులు , కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు

## అన్నవరం పోలీసుల రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు




**కాకినాడ జిల్లా ఫిబ్రవరి 20: (ప్రజా జ్యోతి) స్టాఫ్ రిపోర్టర్** కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ పెద్దాపురం డి.ఎస్.పి డి శ్రీహరి రాజు ఆదేశాల మేరకు ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సూర్య అప్పారావు సూచనల మేరకు అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని నేషనల్ హైవే పై కత్తిపూడి గ్రామంలో రాంగ్ పార్కింగ్ వాహనాలు బ్రిడ్జిపై నిలపకుండా ఉండేందుకు రేడియం స్టిక్కర్ తో కూడిన టైర్లు ఉంచడం జరిగింది మరియు మండపం సెంటర్ నేషనల్ హైవే పై రేడియం స్టిక్కర్ తో కూడిన టైర్లు మరియు స్టాపర్ బోర్డులు రోడ్డుపై ఉంచి వాహనాలు యొక్క వేగాన్ని నియంత్రించే విధంగా అన్నవరం పోలీసులు చర్యలు చేపట్టారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**చెరుకుపల్లి (ప్రజా జ్యోతి)** చెరుకుపల్లి బాపట్ల జాతీయ రహదారిలో కావూరు బస్టాండ్ వద్ద రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందగా మరో యువకుడికి తీవ్ర గాయాలు అయ్యాయి గాయాలైన వ్యక్తిని హుటాహుటిన 108 వాహనం ద్వారా వైద్యశాలకు తరలించారు రేపల్లె నుంచి గుంటూరు వెళుతున్న ఆర్టీసీ బస్సు ఢీకొనడం వలన ప్రమాదం జరిగింది మృతుడు నగరం మండలం పెదమట్లపూడి పంచాయతీ లుక్కావారిపాలెంకు చెందిన అట్ల దుర్గాప్రసాద్, గా గుర్తించారు సంఘటన స్థలాన్ని ఎస్సై అనిల్ కుమార్ పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

## లక్షలాది ఉద్యోగాల సృష్టికర్త నారా లోకేష్..

లోకేష్ తో ముప్పలనేని శ్రీనివాసరావు, శేషు సుమంత్ భేటీ.



**బాపట్ల, ఫిబ్రవరి 20 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు యువ పారిశ్రామికవేత్త ముప్పలనేని శేషు సుమంత్ గురువారం అమరావతి లో ఆంధ్రప్రదేశ్ ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.ఆంధ్రప్రదేశ్ లో లక్షలాది ఉద్యోగాల కల్పన మరియు విద్యా రంగంలో విప్లవాత్మక సంస్కరణలె ధ్యేయంగా చేస్తున్న కృషిని అభినందించినట్లు ముప్పలనేని ఒక ప్రకటనలో తెలిపారు. నారా లోకేష్ బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీ గురించి ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ కీర్తిశేషులు ముప్పలనేని శేషగిరిరావు, ఆంధ్రప్రదేశ్ లోని ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలలో బాపట్ల ఒకటిగా చేసిన కృషిని గుర్తు చేస్తూ ఇంజనీరింగ్ కాలేజీ విద్యకు ఆధునికతను జోడిస్తూ కాలేజీ ని అభివృద్ధి చేయవలసిందిగా దానికి ప్రభుత్వపరంగా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చినట్లు వారు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## లంకమల్లేశ్వర స్వామిని దర్శించుకున్న రితేష్ కుమార్ రెడ్డి



**బద్వేల్,ఫిబ్రవరి 20,(ప్రజా జ్యోతి న్యూస్):** బద్వేల్ మండలం లంకమల్ల అటవీ ప్రాంతంలో వెలసిన లంకమల్లేశ్వర స్వామిని గురువారం బద్వేల్ నియోజకవర్గం టిడిపి సమన్వయకర్త రితేష్ కుమార్ రెడ్డి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా రితేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గుడి అభివృద్ధి కి ప్రజలందరూ సహకరించాలన్నారు. దేవుడి దయతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలన్నారు. శివరాత్రి సందర్భంగా భక్తుల సౌకర్యార్థం రహదారి, ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక ఏర్పాట్ల ను ఆయన పరిశీలించారు. మహాశివరాత్రి ఆహ్వాన పత్రికను ఆయన ఆవిష్కరించారు. నూతనంగా నియమితులైన ఆలయ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డిని రితేష్ కుమార్ రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమం లో దేవదాయ శాఖ అధికారి రామలింగారెడ్డి,టీడీపీ నాయకులు రామచంద్రా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల పన్నుల వసూళ్లులో నూరు శాతం లక్ష్యాలు చేరుకోవాలి : డిఎల్పిఓ జ్యోతిర్మయి.



**పాలకొల్లు, ఫిబ్రవరి 20, ప్రజాజ్యోతి ప్రతినిధి:** ఇళ్ల పన్నుల వసూళ్లలో నూటికి నూరు శాతం వసూలు చేసి, లక్ష్యాలు చేరుకోవాలని నరసాపురం డివిజనల్ పంచాయతీ అధికారి జ్యోతిర్మయి కోరారు. పాలకొల్లు మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం పాలకొల్లు, ఎలమంచిలి, ఆచంట, నరసాపురం, మొగల్తూరు మండలాల ఈవో పి ఆర్ డి లు మరియు గ్రామ కార్యదర్శుల తో సమీక్ష సమావేశంలో డిఎల్పిఓ జ్యోతిర్మయి పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లోని చెత్త నుండి సంపద తయారు చేసే కేంద్రాలను మళ్లీ పునరుద్ధరించి కోవాలని ఆమె కోరారు. అదేవిధంగా తడి చెత్త,పొడి చెత్త వేరువేరుగా సేకరించాలని చెప్పారు. ఇవన్నీ జిల్లా కలెక్టర్ ఆదేశాలని, ఎవరైనా నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తే చర్యలు తప్పవని డిఎల్పిఓ జ్యోతిర్మయి హెచ్చరించారు .ఈ సమావేశంలో ఏవో శ్రీనివాస్, పాలకొల్లు, ఎలమంచిలి, ఆచంట, నరసాపురం, మొగల్తూరు మండలాల ఈవో పి ఆర్ డి లు మరియు గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా రాతి దూలం పోటీలు





**గుంతకల్ టౌన్ ప్రజా జ్యోతి:** మండల పరిధిలోని వెంకటం పల్లి గ్రామంలో అత్యంత వైభవంగా కదిరప్ప స్వామి కొండపై రాతి దూలం పోటీలు జరిగాయి అందులో భాగంగా ఈరోజు దూలం పోటీలు అత్యంత వైభవంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం జిల్లా డాక్టర్ సెల్ అధ్యక్షులు హిమబిందు హాజరై దూలం పోటీలను ప్రారంభించారు ఈ పోటీల్లో 9 తొమ్మిది జతలు ఎద్దులు ఈ పోటీలో పాల్గొన్నాయి ఈ పోటీల్లో మొదటి బహుమతి అనంతపురం జిల్లా రూరల్ మండలం అక్కంపల్లి గ్రామం ఇంద్ర రెడ్డి 5439 ,రెండో బహుమతి అనంతపురం జిల్లా తాడిపత్రి టౌన్ రాజశేఖర్ రెడ్డి 5404, మూడో బహుమతి అనంతపురం జిల్లా పెద్దవడుగూరు మండలం లక్ష్మం పల్లి గ్రామం శివారెడ్డి 4882 నాలుగో బహుమతి నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం డి రంగాపురం రామకృష్ణారెడ్డి 4846 వీరు బహుమతులు పొందారు ఈ కార్యక్రమంలో వ్యవస్థాపకులు రామాంజనేయులు ఆలయ సిబ్బంది, ,ప్రజలు రూరల్ ఎస్సై రాఘవేంద్రప్ప పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వధూవరులను ఆశీర్వదించిన ముదునూరు




**కాకినాడ జిల్లా ఫిబ్రవరి 20: (ప్రజా జ్యోతి) స్టాఫ్ రిపోర్టర్ :** ప్రత్తిపాడు నియోజకవర్గం మానుకొండ లోవరాజు సోదరుడి వివాహ వేడుకలో పాల్గొన్న మురళిరాజు గురువారం ప్రత్తిపాడు మండలం పోతులూరు గ్రామానికి చెందిన కాకర నానిబాబు వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన ఎం.ఎం.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో పోతులూరి సర్పంచ్ బొండి రాంబాబు శెట్టి సత్తిబాబు బాబ్జి కోలా తాతబాబు బొల్లు నాగేశ్వరరావు పోకనాటి వెంకటేశ్వరరావు జువ్వల దొరబాబు తదితరులు పాల్గొన్నారు

# మహిళ భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి..

**డిజిపి హరీష్ కుమార్ గుప్తా..**
**వసతి గృహాల వద్ద సీసీ కెమెరాలు తప్పనిసరి..**
**జిల్లా ఎస్పీ తుషార్ డూడి..**




**బాపట్ల జిల్లా ఫిబ్రవరి 20:- (ప్రజా జ్యోతి) స్టాఫ్ రిపోర్టర్** మహిళా సంరక్షణ మీద ప్రత్యేక దృష్టి సారించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. డీజీపీ వివిధ జిల్లాల ఎస్పీ ఆపై స్థాయి అధికారులతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి హాజరయ్యారు పోలీస్ శాఖలో డ్రోన్ ల వాడకం మరింతగా పెంచాలని, మహిళా సంరక్షణ మీద ఎక్కువ దృష్టి సారించాలని, రోడ్డు ప్రమాదాలను తగ్గించే విధంగా ముందడుగు వేయాలని డిజిపి సూచించారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డిజిపి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో శాంతి భద్రతలు అమలుపరచడంలో నూతన ఆవిష్కరణలు, మహిళలకి ఏ విధంగా భద్రత పెంచాలి, రోడ్డు ప్రమాదాలు తగ్గించడానికి తీసుకోవాల్సిన చర్యలు, పెండింగ్ కేసులను పరిష్కరించే విధానం, డ్రోన్ల వాడకం, శివరాత్రి ఉత్సవాలు తదితర విషయాల గురించి చర్చించినట్లు తెలిపారు. జిల్లా పోలీస్ అధికారులు రానున్న లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు రాజీ అయ్యేటట్లు చూసి తద్వారా కక్షిదారులకు న్యాయం చేయాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు తరచూ జరుగుతున్న ప్రదేశాలను గుర్తించి అక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఐఎస్ఐ చిహ్నం ఉన్న హెల్మెట్ లను ధరించే విధంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని చెప్పారు కొత్త చట్టాల మీద సిబ్బందికి అవగాహన కల్పించాలని సూచించారు. డ్రోన్లను విరివిగా వాడుతూ పట్టణ ప్రాంతాల్లో ట్రాఫిక్ ప్రాంతాల్లో వాటి సేవలు ఉపయోగించుకోవాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల విచారణ త్వరితగతన పూర్తి చేయాలని తెలిపారు మహిళలు ఎక్కువగా నివాసం ఉండే ప్రాంతాలలో బాలికలు మహిళల వసతి గృహాలు వుండే ప్రాంతాలలో ఖచ్చితంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేపించి దాన్ని కమాండ్ కంట్రోల్ కు అనుసంధానం చేయాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న ఎన్డీపీఎస్ కేసుల్లో దర్యాప్తు పూర్తి చేయాలని, ఎక్కువకాలం పెండింగ్ ఉన్న కేసులకు అధిక ప్రాధాన్యతతో పరిష్కరించాలని సూచించారు. సి టి ఎన్ ఎస్ లో ఎప్పటికప్పుడు డేటాను అప్లోడ్ చేస్తూ ఉండాలని పోలీస్ స్టేషన్లో అమర్చిన సీసీ కెమెరాలు కచ్చితంగా పనిచేసే విధంగా ప్రతిరోజు చూసుకోవాలని తెలియజేశారు రానున్న శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎస్పీ ఆదేశించారు

# చిత్తడి నేలలను గుర్తించాలి




**- : ఆక్రమణకు గురైన చిత్తడి నేలలను తొలగించేందుకు కృషి చేయాలి**
**- : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,**

**అంకుశం న్యూస్ అనంతపురం, ఫిబ్రవరి 20 :** జిల్లాలో వీలైనంత త్వరగా చిత్తడి నేలలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా స్థాయి చిత్తడి నేలల పరిరక్షణ సమావేశాన్ని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఎఫ్ఓ విగ్నేష్ అప్పావుతో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆక్రమణకు గురైన చిత్తడి నేలలను తొలగించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. చిత్తడి నేలలను గుర్తించేందుకు ప్రణాళిక రూపొందించాలని, ఫేస్-1లో పైలెట్ ప్రాతిపదికన మార్చి 10వ తేదీ నాటికి జిల్లాలో 15 గుర్తించదగిన చిత్తడి నేలల కోసం నోటిఫికేషన్ ప్రతిపాదనల తయారీ మరియు సమర్పణ చేయాలన్నారు. ఫేస్-2లో ఇంటిగ్రేటెడ్ మేనేజ్మెంట్ ప్లాన్ తయారీతో పాటు 10/05/2025 నాటికి జిల్లాలో మరో 100 నోటిఫికేషన్ ప్రతిపాదనల తయారీ మరియు సమర్పణ చేసేలా చూడాలని, 3వ దశలో ఇంటిగ్రేటెడ్ మేనేజ్మెంట్ ప్లాన్ తయారీతో పాటు 10/07/2025 నాటికి మన జిల్లాలో మిగిలిన నోటిఫికేషన్ ప్రతిపాదనల తయారీ మరియు సమర్పణ చేసేందుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.

- ఈ సందర్భంగా డిఎఫ్ఓ విగ్నేష్ అప్పావు మాట్లాడుతూ చిత్తడి నేలలను రక్షించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. చిత్తడి నేలల (పరిరక్షణ మరియు నిర్వహణ) నియమం, 2017 యొక్క నిబంధనలను తెలిపారు. జిల్లాలో చిత్తడి నేలల గుర్తింపు, సరిహద్దులు, నోటిఫికేషన్ మరియు పరిరక్షణలో పాల్గొన్న ప్రక్రియను కూడా క్లుప్తంగా వివరించారు.
- ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మాలోల, ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, డ్వామా పిడి సలీమ్ భాష, సర్వే ఏడి రూప్ల నాయక్, జిల్లా పర్యాటక శాఖ అధికారి జయకుమార్ బాబు, ఫిషరీష్ డిడి శ్రీనివాస నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలు అరికట్టడమే పోలీస్ లక్ష్యం

**- ప్రజల్లో సైబర్ మోసాలపై విస్తృత అవగాహన చేయండి**
**- అన్ని వర్గాల ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి సైబర్ నేరాల అడ్డుకట్టకు కృషి చేయండి**
**- ఒకవైపు డిజిటల్ వాహనాలు... ఇంకో వైపు టాంటాం వాహనాల ద్వారా ముందస్తు జాగ్రత్తలు తెలియజేయండి**
**- ప్రజల్లో అవగాహన తేవడం, అప్రమత్తం చేయడమే మన లక్ష్యం**
**- ఇప్పటి వరకు జిల్లాలో డిజిటల్ వాహనాల ద్వారా సుమారు 50 వేల మందికి రీచ్ అయ్యాం**
**- జిల్లా ఎస్పీ పి.జగదీష్**




**అనంతపురం ఫిబ్రవరి 20:** అనంతపురం జిల్లాలో సైబర్ మోసాల అరికట్టడమే లక్ష్యంగా పోలీస్ శాఖ అనేక చర్యలు తీసుకుంటున్నదనిప్రజల్లో సైబర్ మోసాలపై విస్తృత అవగాహన చేసి సైబర్ నేరాల అడ్డుకట్టకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పోలీస్ అధికారులకు ఆదేశించారు ఈనేపథ్యంలో... జిల్లా వ్యాప్తంగా పోలీసులు ఆయా పోలీసు స్టేషన్ల పరిధిల్లోని గ్రామాలు, పాఠశాలలు, కళాశాలలు, జాతరలు, తిరునాళ్లలో సైబర్ మోసాల పట్ల అవగాహన చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఒకవైపు డిజిటల్ వాహనాలు... ఇంకో వైపు టాంటాం వాహనాల ద్వారా సైబర్ నేరాలు నిరోధించడానికి తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై విద్యార్థులు, ఉద్యోగులు... ఇలా అన్ని వర్గాల ప్రజల్లో చైతన్యం తెస్తున్నారు. నిరక్షరాస్యులకు సైతం అర్థమయ్యేలా డిజిటల్ వాహనాల ద్వారా వీడియోలు చూయించడం... టాంటాం ఆటోల ద్వారా ఆడియోలు విన్పించడం చేస్తున్నారు. "సైబర్ సురక్ష" (మన భద్రత-మన బాధ్యత) కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న అవగాహనలకు ప్రజలు, విద్యార్థుల నుండీ భారీ స్పందన లభిస్తోంది. ఈనెల 13 నుండీ ఇప్పటి వరకు జిల్లాలో డిజిటల్ వాహనాలు, ద్వారా సుమారు 50 వేల మందికి రీచ్ అయ్యారు. ముఖ్యంగా ... డిజిటల్ అరెస్టు/ ఫెడెక్స్ కొరియర్ ఫ్రాడ్స్ , ఇన్వెస్ట్మెంట్ / క్రిప్టో/ స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ ... డెబిట్ / క్రెడిట్ కార్డు ఫ్రాడ్/ UPI ఫ్రాడ్ ... పార్ట్ టైం జాబ్ / టాస్క్ /జాబ్ ఫ్రాడ్ ... APK/ లింక్ / మెసేజీ ఫ్రాడ్... AEPS ఫ్రాడ్ , ఫేక్ లోన్ యాప్ ఫ్రాడ్స్ పై ప్రొజెక్టర్ ద్వారా వీడియోలు చూయించి వివరిస్తున్నారు. సైబర్ మోసాలు ఎలా జరుగుతాయి... సైబర్ నేరగాళ్ల భారిన పడకుండా ఎలాంటి ముందు జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేస్తున్నారు. మీరు సైబర్ మోసగాళ్ళ బారిన పడ్డార వెంటనే మౌనం వీడి సైబర్ క్రైమ్ లిటోల్ ఫ్రీ నెంబర్ 1930 కు సైబర్ క్రైమ్ పోర్టల్ www.cybercrime.gov.in ఫిర్యాదు చేయాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు

## పేకాట డీఆర్వో పై చర్యలు తీసుకోరా ..? సాకే హరి



**అనంతపురం ఫిబ్రవరి 20:** ఎస్సీ ఏక సభ్య కమిషన్ చైర్మన్ జిల్లా కలెక్టర్ పక్కనే విధుల్లో పేకాట ఆడిన డిఆర్వో పై చర్యలు తీసుకోరాని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి మండిపడ్డారు.గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ను సాకే హరి కలసి తమరి సమక్షంలోనే పేకాట ఆడిన డీఆర్వో పై చర్యలు తీసుకోవాడానికి ఎందుకు అలసత్వం జరుగుతోందని సాకే హరి ప్రశ్నించారు.కలెక్టర్ సమాధానం ఇస్తూ ప్రభుత్వానికి నివేదిక పంపపామని త్వరలో చర్యలు తీసుకోబోతామని హామీ ఇచ్చారు.ఎస్సీలంటే డిఆర్వో మలోలాకు గిట్టదని జిల్లా స్థాయి అధికారి అయ్యుండి కుల వివక్షత, హేళనగా చూస్తున్న డిఆర్వో మాలోలపై ఏక సభ్య కమిషన్ చైర్మన్ జిల్లా కలెక్టర్ వెంటనే సస్పెండ్ చేస్తూ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదయ్యేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.వీరు షోకాజ్ నోటిస్ ఇచ్చి షో చేస్తూ చేతులు దులుపుకోవడం సరికాదాన్నారు.ఇప్పటికైనా కాలాయాపన చేయకుండా వెంటనే చర్యలు చేపట్టాలన్నారు.నిర్లక్ష్యం చేస్తే ఎస్సీ,ఎస్టీలతో పెద్ద ఎత్తున కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపడతామని హెచ్చరించారు.కార్యక్రమంలో ఆర్టీఐ కేపి రాజు ,జేఏసీ నాయకులు రామకృష్ణ,వెంకటేశు,రామ్ మెహన్, రామాంజనేయులు,బాబు, రామాచంద్ర, గోపాల్, తదితరులు పాల్గొన్నారు

## ప్రజలకు చేరువలో వాట్సప్ ప్రభుత్వ సేవలు

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయ ఆనంద్.**



**బాపట్ల బాపట్ల జిల్లా ఫిబ్రవరి 20: (ప్రజా జ్యోతి) స్టాఫ్ రిపోర్టర్** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ పరీక్షలను సజావుగా నిర్వహించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ జిల్లా కలెక్టర్లను ఎస్పీలను ఆదేశించారు గురువారం అమరావతి సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ పి 4 సర్వే, ఎం.ఎస్.ఎం.ఇ సర్వే, వాట్సాప్ గవర్నెన్స్ తదితర కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లు మరియు జిల్లా ఎస్.పిలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో మార్చి 1వ తేదీ నుండి మార్చి 15వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతాయని చెప్పారు రాష్ట్రంలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు రాష్ట్రంలో మార్చి 18 తేదీ ఉగాది నాటికి పి4 కార్యక్రమాన్ని ప్రారంభించాలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోబోతుందని చెప్పారు రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను ఐవిఆర్ఎస్ ద్వారా మరియు క్యూఆర్ కోడ్ ల ద్వారా ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని విజయ్ ఆనంద్ చెప్పారు రాష్ట్రంలో అన్నా క్యాంటీన్ లు దీపం గ్యాస్ పథకం మరియు ప్రభుత్వ హాస్పిటల్లో అమలు జరుగుతున్న కార్యక్రమాలను ఐవిఆర్ఎస్ ద్వారా ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని చెప్పారు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాట్సాప్ గవర్నమెంట్ ద్వారా అన్ని ప్రభుత్వ సేవలను ప్రజలు పొందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు రాష్ట్రంలో సూక్ష్మ చిన్న మధ్యతరగతి పరిశ్రమల సర్వేను మార్చి 25 నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి జిల్లా ఎస్పీ తుషార్ డూడి జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్ ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారి పి ఎర్రయ్య జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## ప్లాస్టిక్ సంచి వాడవద్దు గుడ్డ సంచులు వాడండి..

**ఎమున్సిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి.**




**బాపట్ల జిల్లా ఫిబ్రవరి 20: (ప్రజా జ్యోతి) స్టాఫ్ రిపోర్టర్ :** బాపట్ల పురపాలక సంఘ మున్సిపల్ కమిషనర్ జి రఘునాథరెడ్డి ఆదేశాల మేరకు బాపట్ల పట్టణంలో ప్లాస్టిక్ ను అధికంగా ఉపయోగించే ఫాన్సీ దుకాణాలు,హోటల్స్ రెస్టారెంట్లు బేకరీలను శానిటరీ ఇన్స్పెక్టర్ డి.శ్రీనివాసరావు ఆకస్మిక తనిఖీలు చేశారు అనంతరం దుకాణాలలో వాడుతున్న ప్లాస్టిక్ నివారణపై దుకాణ యజమానులకు ప్లాస్టిక్ వాడకం పై అవగాహన కల్పిస్తూ దుకాణాలలో గుడ్డ సంచులను ఉపయోగించాలని యజమానులకు సూచించారు.పట్టణ ప్రజలు కూడా ప్లాస్టిక్ సంచులను స్వచందంగా నిషేధించి గుడ్డ సంచులను ఉపయోగించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని ప్రజలను శ్రీనివాసరావు కోరారు ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మార్చి 15 లోగా ఫించన్ల వెరిఫికేషన్ పూర్తి

**- ఇప్పటి వరకూ 1.20 లక్షల దివ్యాంగుల ఫించన్ల వెరిఫికేషన్ పూర్తి**
**- సెర్ప్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్**

**అమరావతి, ఫిబ్రవరి 20):** రాష్ట్రంలో దివ్యాంగుల ఫించన్ల వెరిఫికేషన్ ఎంతో పారదర్శకంగా జరుగుతున్నదని రాష్ట్ర ఎమ్.ఎస్.ఎం.ఈ., సెర్ప్, ఎన్ఆర్ఐ ఎంపవర్మెంట్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్లో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు ఎనిమిది లక్షల దివ్యాంగులకు సామాజిక భద్రతా ఫించన్లు పంపిణీ చేయడం జరుగుతుందని, ఇందులో ఇప్పటి వరకూ 1.20 లక్షల ఫించన్ల వెరిఫికేషన్ పూర్తి అయినట్లు తెలిపారు. గతంలోని నియమ నిబందల ప్రకారమే ఈ ఫించన్ల వెరిఫికేషన్ జరుగుతున్నదని, అర్హులైన ఏ ఒక్కరికీ ఎటు వంటి అన్యాయం జరుగదన్నారు. ఒక జోన్ లోని వైద్యులు మరో జోన్ లో ఈ వెరిఫికేషన్ను ఎంతో పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎమ్.ఎస్.ఎం.ఈ.ల సర్వే కూడా ముమ్మరంగా సాగుతున్నదని, ఇప్పటి వరకూ 50 శాతం మేర సర్వే పూర్తయిందని, ఈ సర్వేకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తుది గడువు నిర్ణయించినట్లు మార్చి 15 కల్లా ఈ సర్వే పూర్తవుతుందని ఆయన తెలిపారు.

## 175 కేంద్రాల్లో ఏపీపీఎస్సీ

**గ్రూపు-2 మెయిన్ పరీక్షలు**
**- హాజరు కానున్న 92,250 మంది అభ్యర్థులు**
**- ఉదయం, మధ్యాహ్నం పరీక్షలు**
**- 23న నిర్వహించే పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు**
**- సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్**
**- నిర్ణీత సమయంలో రాకపోతే పరీక్షా కేంద్రంలోకి అనుమతింలేదు : ఏపీపీఎస్సీ చైర్మన్ అనురాధ**

**అమరావతి, ఫిబ్రవరి 29)** :ఈనెల 23వతేదీన నిర్వహించనున్న ఎపిపిఎస్సి గ్రూపు-2 మెయిన్ వ్రాత పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయా నంద్ చెప్పారు. ఈపరీక్షల నిర్వహణపై గురువారం రాష్ట్ర సచివాలయంలో ఎపిపిఎస్సి చైర్మన్ ఎ.అనురాధతో కలసి ఆయన అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షల నిర్వహణలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు ఆస్కారం లేకుండా అన్ని పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు తోపాటు ఇతర ఏర్పాట్లను చేయాలని కలక్టర్లు,ఎస్పిలను ఆదేశించారు.13 పాత జిల్లా కేంద్రాల్లోని 175 పరీక్షా కేంద్రాల్లో ఈపరీక్షలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై ఇప్పటికే మార్గదర్శకాలను జిల్లాలకు పంపడం జరిగిందని వాటిని పూర్తిగా పాటించాలని స్పష్టం చేశారు. ఈ పరీక్షలకు 92,250 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని పరీక్షలు సజావుగా జరిగేందుకు వీలుగా పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలని కలక్టర్లు, ఎస్పిలను ఆదేశించారు. ముఖ్యంగా పరీక్షల నిర్వహణకు సంబంధించి సోషల్

# సాంకేతిక విద్యాసంస్థల్లో మౌలిక వసతులు పెంచాలి





**ఆధునిక కాలానికి అనుగుణంగా మెరుగుపరచాలి : అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ**

**అనంతపురం, ఫిబ్రవరి 20 :** ప్రభుత్వ ఐటిఐ సాంకేతిక విద్యా సంస్థలను ఆధునిక కాలానికి అనుగుణంగా మెరుగుపరచాలని, పారిశ్రామిక సంస్థలకు అవసరాలు తీరడంతోపాటు దేశ అభివృద్ధి చెంది యువతకు ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. గురువారం అనంతపురం నగరంలోని ప్రభుత్వ ఐటిఐ బాలురు మరియు బాలికల సాంకేతిక విద్యాసంస్థలను ఎంపీ సందర్శించారు. – ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రభుత్వ ఐటిఐలో ఇండస్ట్రీ నిపుణులను తయారు చేయడంలో ఎంతో కృషి చేస్తున్నాయని, ఈ ఆధునిక కాలానికి తగ్గట్టుగా సాంకేతిక విద్యను మరింత అభివృద్ధి చేసుకుంటే విద్యార్థినీ విద్యార్థులకు ఎన్నో అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ సందర్భంగా ఐటిఐ ఉపాధ్యాయులకు ( సీనియర్ జూనియర్ ఇన్స్ట్రక్టర్లకు) మరియు విద్యార్థులకు తగు సూచనలు తెలియజేశారు. అలాగే తన వంతు ఈ ప్రభుత్వ సంస్థలకు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ సంస్థకు కాంపౌండ్ వాల్ నిధులు ఇప్పించాలని ఎంపీని ఉపాధ్యాయులు కోరినారు. తరువాత డిజిటల్ కంప్యూటర్ తరగతులు, వివిధ విభాగాలను సందర్శించారు. %ూ×% టెక్నాలజీని, టెక్స్టైల్స్ ఇండస్ట్రీని, జ్యూట్ బ్యాగుల తయారీ వంటి ఆధునాతన కోర్సులు ప్రవేశ పెట్టడానికి ప్రతిపాదనలు పంపాలని ప్రిన్సిపల్ కి తెలిపారుఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఖుష్బూ కొఠారి, ప్రభుత్వ బాలికల మరియు బాలుర ఐటిఐ సంస్థల ప్రిన్సిపాల్ రామ్మూర్తి, ఉపాధ్యాయులు నందకుమార్, గాయత్రీ దేవి, మురళీధర్, రంజిత్ కుమార్, స్థానిక నాయకులు, పాల్గొన్నారు.

# బ్యాంకర్లు విరివిగా రుణాలు అందివ్వాలి

**జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**



**పుట్టపర్తి, ఫిబ్రవరి 20:** శ్రీ సత్య సాయి జిల్లాలోనిబ్యాంకర్లు జిల్లాలోని రైతులకు, చేనేత కార్మికులకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల అర్హులైన ప్రజలకువిరివిగా రుణాలు అందివ్వాలని కలెక్టర్ చేతన్ ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధ్యక్షతన 2024,2025 ఆర్థిక సంవత్సరమున కు సంబంధించి లక్ష్యసాధన ప్రగతిపై బ్యాంకర్లు, వివిధ ప్రభుత్వశాఖల అధికారులతో సంప్రదింపుల కమిటీ జిల్లా స్థాయి సమీ క్షసమావేశం నిర్వహించి పలుసూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అన్నిశాఖల అధికారులు బ్యాంకర్లతో సమన్వయం చేసుకొని అర్హులైన వారికి రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. బ్యాంకర్ల భాగస్వామ్యంతో జిల్లాలో స్థిరమైన వృద్ధిరేటు సాధ నకు కృషి చేద్దామన్నారు. అర్హులైన వారికి స్టాండప్ ఇండియా PMEGP, చేనేత కార్మికులకు రుణాలకు అందజేయాలని తెలిపారు. PD DRDA, MEPMA మరియు బ్యాంకర్లతో కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించడానికి లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశాలు నిర్వహించుకోవాలని తెలిపారు. PM విశ్వకర్మ శిక్షణ పూర్తి చేసిన లబ్ధిదారులు 2000 మంది ఉన్నారు వారికి అర్హత మేరకు రుణాలు అందించడానికి లీడ్ మేనేజర్కు జాబితా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వచ్చే మంగళవారం లోపల నివేదికలు అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నాబార్డ్ ఆధ్వర్యంలో ఏ పథకాలు అమలు చేస్తున్నారో వాటికి సంబంధించిన సమావేశాలు త్వరలో త్వరలో నిర్వహించాలని లీడ్ బ్యాంకు మేనేజర్ ను ఆదేశించారు. బ్యాంకర్లకు ప్రతి మూడు నెలలకు కేటాయించిన లక్ష్యాలను 100% పూర్తి చేయాలిలక్ష్యసాధనలో నిర్లక్ష్యం వహించరాదు. అర్హత గల పశుసంవర్ధక మరియు మత్స్య శాఖలకు చెందిన రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డులు అందజేసేందుకు చర్యలు తీసుకోవాలని,ఇందుకు సంబంధించి కోఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేయాల్సిందిగా ఎల్డీఎం ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రిజర్వ్ బ్యాంకు ప్రతినిధి గంగాధర్ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జిఎం నాగరాజు, పట్టు పరిశ్రమ శాఖ పద్మావతి, APMIP PD సుదర్శన్, LDM రమణ కుమార్, ఉద్యానవన శాఖ చంద్రశేఖర్, మత్స్యశాఖ చంద్రశేఖర్ రెడ్డి, డిక్కీ ప్రతినిధి వెంకట్ రమణగిరిజన సంక్షేమ అధికారి మోహన్ రావు, సాంఘిక సంక్షేమ శాఖ ప్రతినిధి, శివరంగ ప్రసాద్, హ్యాండ్లూమ్స్ మరియు టెక్స్టైల్స్ శాఖ అధికారి రామకృష్ణ బ్యాంకు మేనేజర్లు, నాబార్డ్ మేనేజర్ అనురాధ ఇతర బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వి.సి.సుదర్శన్ రావు కు శుభాకాంక్షలు

**బత్తుల కోదండరామిరెడ్డి రాష్ట్ర అధ్యక్షులు ఏపీ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్**



**అనంతపురం ఫిబ్రవరి 20:** అనంతపురం జేఎన్టీయూ నూతన వైస్ ఛాన్సలర్ సుదర్శన్ రావును ఏపీ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల కోదండరాంరెడ్డి గురువారం ఉదయం జేఎన్టీయూ కార్యాలయంలో కలసి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీలు బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు తగిన సముచిత న్యాయం చేయాలని అలాగే యూనివర్సిటీ అభివృద్ధికి పాటుపడాలని విజ్ఞప్తి చేస్తూ అభినందించారు

## "ఏఎన్ఎం" ల సాధకబాదకాలు పరిష్కరించాలి

**కెవిఎన్ఎస్ అనిల్ కుమార్ అడిషనల్ డైరెక్టర్ మెడికల్ అండ్ హెల్త్ కు వినతిపత్రం అందజేత**





**అనంతపురం ఫిబ్రవరి 20:** అనంతపురం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో అడిషనల్ డైరెక్టర్ మెడికల్ అండ్ హెల్త్ విజయవాడ కెవిఎన్ఎస్ అనిల్ కుమార్ ను ఏపీ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బత్తుల కోదండరామిరెడ్డి కలసి అనంతపురం జిల్లా వ్యాప్తంగా సచివాలయంలో పనిచేస్తున్న ఏఎన్ఎంల సాధకబాదకాల పైన క్లుప్తంగా వివరించి వారి సమస్యలను పరిష్కరించాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎంపీ కృష్ణ బాబు దృష్టికి తీసుకువెళ్లాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. సచివాలయంలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు సచివాలయ అడ్మిన్లు మరియు గ్రామపంచాయతీ కార్యదర్శుల అజమాయిసీలో వారు చెప్పిన పనులు చేస్తూ వైద్యాధికారి పర్యవేక్షణలో మెడికల్ విభాగంలో చేయాల్సిన టార్గెట్లను పూర్తిచేయలేక సమయం లేనందున చాలా ఇబ్బందులు పడుతున్న విషయాలను అనిల్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఈ.భ్రమరాంబికా దేవి జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి యుగంధర్ తదితరులను వారి సందర్భంగా కలిసి జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖలో సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను వారి దృష్టికి తెచ్చి సత్వరమే పరిష్కరించాలని కోరారు.

## జేఎన్టీయూ నూతన వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ హెచ్.సుదర్శన్ రావు కు ఘన సన్మానం



**అనంతపురం ఫిబ్రవరి 20:** రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జేఎన్టీయూ యూనివర్సిటీ నూతన వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ హెచ్.సుదర్శన్ రావు ను గజమాలతో ఘన సన్మానించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రామచంద్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి నాగభూషణ, స్టీరింగ్ కమిటీ వైస్ చైర్మన్ వలగొండ రామకృష్ణ, మాట్లాడుతూ వెనుకబడిన వర్గాలకు చెందిన నూతన వైస్ ఛాన్సర్ రిజర్వేషన్ వర్గాలకు న్యాయం చేయాలని విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వర్కింగ్ ప్రెసిడెంట్ ముత్యాల రాజ్, కుమార్, చంద్రగిరి వెంకట్ నారాయణ, జేఎన్టీయూ నాయకులు వై కుల్లాయప్ప, ఉమా శంకర్ ఆధ్వర్యంలో జేఎన్టీయూ ఉద్యోగస్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వై.సి. పి. నేత పై అసభ్యకర పోస్టులు



**ధర్మవరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు**

**ధర్మవరం ఫిబ్రవరి 20:** సోషియల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులపై పోలీసులకు ఫిర్యాదు. మాజీ ముఖ్యమంత్రి వై. ఎస్.జగన్మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులపై అసభ్యకరమైన పోస్టులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ధర్మవరం పట్టణం లింగశెట్టిపాళ్యంకు చెందిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాసపల్లి సాయికుమార్ ధర్మవరం 1టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిబ్రవరి 20 వ తేదిన ఫిర్యాదు చేసారు. రాజకీయాలకు సంబంధం లేకుండా విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న అమ్మాయిల పై అసభ్యకరంగా ప్రచారం చేయడం సిగ్గుమాలిన చర్య, ఇలాంటి వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో న్యాయవాది ఫకృద్దీన్, వైస్సార్సీపీ నాయకులు గుర్రం శ్రీనివాస రెడ్డి , మాసపల్లి సాయికుమార్, చందమూరి నారాయణ రెడ్డి, షైక్ చాంద్ భాషా, చౌడప్ప తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల సంఘం నూతన అధ్యక్షులుగా పల్లెం జనార్ధన్.



**ధర్మవరం ఫిబ్రవరి 20:** పట్టణంలోని ధర్మవరం వినియోగదారుల సంఘం కార్యాలయంలో (ఎమ్మార్వో ఆఫీస్ పక్కన)నూతన కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల్లో నూతన కమిటీ అధ్యక్షుడిగా పల్లెం జనార్ధన్ ను, కార్యదర్శిగా కాకుమాని రవీంద్రబాబును, కోశాధికారిగా ఎన్ సుభాన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం పదవీ ప్రమాణ స్వీకారం కూడా నిర్వహించారు. అనంతరం ఎన్నికైన వారు మాట్లాడుతూ వినియోగదారుల సంఘం అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తామని వారు తెలిపారు.

## ధర్మవరం కాలేజ్ సర్కిల్లో "మన ధర్మవరం - మన స్వచ్ఛ సంకల్పం" కార్య క్రమం.!



**ధర్మవరం ఫిబ్రవరి 20:** ప్రతి ఒక్కరూ స్వచ్ఛ భారత్ కార్యక్రమం లో భాగస్వామ్యం అయి పర్యావరణాన్ని శుభ్రంగా ఉంచడానికి తమ వంతు సహాయాన్ని అందించాలని ఎన్డీఏ కార్యాలయ మంత్రి ఇన్చార్జ్ కగ్గోలు హరీష్ బాబు తెలిపారు. ధర్మవరం కాలేజ్ సర్కిల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో 'మన ధర్మవరం – మన స్వచ్ఛ సంకల్పం' కార్య క్రమం ఆయన ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్ బాబు మాట్లాడుతూ, "నిన్న చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ఇక్కడ అన్నదానం కార్యక్రమం నిర్వహించాం. ఇవాళ్టి ఈ శుభ్రత కార్యక్రమంలో చట్టపరమైన రీతిలో మేము చెత్తను తరలించి, పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తున్నాం" అని వివరించారు. ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం అయి పర్యావరణాన్ని శుభ్రంగా ఉంచడానికి తమ వంతు సహాయాన్ని అందించాలని హరీశ్ బాబు విజ్ఞప్తి చేశారు. తద్వారా, మన సమాజం సుసంపన్నంగా మారుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా స్వచ్ఛభారత అభియానాన్ని ప్రోత్సహించేందుకు, ప్రతి వ్యక్తి కూడా స్వచ్ఛత ప్రక్రియలో భాగస్వామ్యం కావాలని పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి కార్యాలయ సిబ్బంది, పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర, సాకే ఓబ్లేస్, జూటూరు వెంకటేష్, నబి రసూల్, సుద్దాల అంజి, తదితరులు పాల్గొన్నారు.

## హంస వాహనంపై శ్రీ కపిలేశ్వరస్వామివారి అభయం





**తిరుమల ఫిబ్రవరి 20:** తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో మొదటి రోజైన బుధవారం రాత్రి 7 నుండి హంస వాహనంపై శ్రీ కపిలేశ్వరస్వామివారు తిరుపతి పురవీధుల్లో భక్తులకు అభయమిచ్చారు. గజరాజులు ముందు నడుస్తుండగా కళాబృందాల కోలాటాలు, భజనల నడుమ వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించారు. ఆది దంపతులైన స్వామి, అమ్మవార్లు హంస మిథునం(దంపతులు)లా గోచరిస్తారు. వారి వల్లనే అష్టాదశ విద్యలు పరిణమించాయి. పాలను, నీటిని వేరు చేసే వివేకం అలవడింది. కపిలాది యోగీశ్వరుల మానస సరస్సులో హంస జంటగా స్వామి, అమ్మవార్లు భక్తులకు దర్శనమిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో దేవేంద్ర బాబు, ఏఈవో సుబ్బరాజు, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సింహ వాహనంపై యోగనరసింహుడి అలంకారంలో శ్రీ పద్మావతి అమ్మవారి కటాక్షం





**తిరుపతి ఫిబ్రవరి 20:** తమిళనాడు రాష్ట్రం చెన్నైలోని శ్రీ పద్మావతీ అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి 7 గంటలకు అమ్మవారు యోగనరసింహుడి అలంకారంలో సింహ వాహనంపై భక్తులను కటాక్షించారు. శ్రీ పద్మావతీ అమ్మవారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 16 నుండి ఫిబ్రవరి 26 వరకు వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఫిబ్రవరి 20వ తేదీన ఉదయం కల్పవృక్ష వాహనంపై, రాత్రి హనుమంత వాహనంపై ఊరేగి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో పార్థసారధి, సూపరింటెండెంట్ శ్రీమతి పుష్పలత, ఆలయ అర్చకులు ఇతర అదికారులు పాల్గొన్నారు.

# లక్షలాది నిరుద్యోగులకు ఉద్యోగ అర్హత కల్పించిన ఘనత నరేందర్ రెడ్డిదే

**నరేందర్ రెడ్డి గెలుపుకోసం శాయశక్తుల కృషి చేయాలి**

**కాంగ్రెస్ పట్టభద్రుల ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి**



**జగిత్యాల :** ఉత్తర తెలంగాణాలో లక్షలాది మంది నిరుద్యోగుల కు ఉద్యోగ అర్హత కల్పించిన ఘనత అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి దేనని మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. పట్టభద్రులు అంటే మేధావులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగ యువతకు ప్రాతినిధ్యం వహించేది పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నిక అంటూ ఆయన పేర్కొన్నారు. గురువారం జగిత్యాలలో కాంగ్రెస్ నాయకులు, పట్టభద్రులు తదితరులు లతో జీవన్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ శాసనసభ ఎన్నికలు, శాసనమండలి ఎన్నికల కౌంటింగ్, ఫలితాలు వేరువేరుగా ఉంటుందనీ,ఎవరికైతే 50 శాతం ఓట్ల కంటే ఎక్కువ ఓట్లు వస్తాయో వారే గెలిచినట్లు ప్రకటిస్తారని తెలిపారు. దేశ చరిత్రలో శాసనమండలి ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు లెక్కింపుతో గెలిచిన వ్యక్తి నేను మాత్రమేనని జీవన్ రెడ్డి చెప్పారు. పాపులారిటీ నరేందర్ రెడ్డితో సాధ్యమవుతుంది అని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం భావించి ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించారన్నారు. మెరుగైన, నాణ్యమైన విద్యా బోధన కోసం నరేందర్ రెడ్డి ఫీజు ల దగ్గర కచ్చితంగా ఉంటాడనీ చెబుతూ గతంలో విద్య కోసం గుంటూరు, నెల్లూరు వైపు వెళ్లే వారనీ,బిఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ సైతం గుంటూరు వెళ్లి చదివారని జీవన్ రెడ్డి గుర్తు చేశారు.అలాంటి సమయంలో నరేందర్ రెడ్డి శ్రీ చైతన్య, నారాయణ విద్యాసంస్థలకు దీటుగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థలను తీసుకొచ్చి విద్యార్థులకు మెరుగైన నాన్యమైన విద్యను అందిస్తున్నాడని పేర్కొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్న మొత్తం ఓటర్లలో 2/3 వంతు ఓట్లు నరేందర్ రెడ్డికి తప్పకుండా వస్థాయని ఆశభావం వ్యక్తం చేశారు. మన ప్రత్యర్థి బిజెపి పార్టీకి కొన్ని సైదాంతిక సిద్ధాంతాలు, మతతత్వ విధానాలు ఉండవచ్చు కానీ అభ్యర్థికి ఎటువంటి సిద్ధాంతాలు లేవనీ జీవన్ రెడ్డి ఆరోపించారు.బీజేపీ బలపరుస్తున్న అభ్యర్థి ఓ వ్యాపారవేత్త, ఒక రియల్ ఎస్టేట్ చేస్తాడని, విద్యావంతుడు కాదనీ విద్యావంతులను తీర్చిదిద్దల దని బీజేపీపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ లౌకిక వాదానికి, సిద్ధాంతాలకు కట్టుబడి ఉండే సెక్యులర్ పార్టీ అనీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు.మన పార్టీ అభ్యర్థికి బిజెపి పార్టీ అభ్యర్థికి నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు. మనమందరం కలిసికట్టుగా పనిచేసి నరేందర్ రెడ్డి అభ్యర్థిత్వాన్ని బలపరిచి ఎమ్మెల్సీగా గెలుపు కోసం శాయశక్తుల కృషి చేయాలనీ జీవన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్లు విజయలక్ష్మి, దేశాయ్,కొత్త మోహన్, మన్సూర్ అలీ,జగదీశ్వర్, జున్ను రాజేందర్, రెపల్లె హరికృష్ణ ముఖేష్ ఖన్నా,పుప్పాల అశోక్, బీరం రాజేష్, పరీక్షిత్ రెడ్డి, స్వామిరెడ్డి, గాజుల రాజేందర్, రఘువీర్ గౌడ్, పిప్పరి అనిత, చిట్ల లత,నేహాల్ రజిత,జయశ్రీ,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అంటేనే కరువు, కన్నీళ్లు

**కేసీఆర్ పాలన రైతులకు స్వర్ణయుగం.**

**రాష్ట్రంలో యూరియా కొరత దురదృష్టకరం.**

**జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత**



**జగిత్యాల :** కాంగ్రెస్ పాలన అంటేనే కరువు, కన్నీళ్ళకి కేరాఫ్ అని జిల్లా పరిషత్ తొలి చైర్ పర్సన్ దావ వసంత- సురేష్ అన్నారు.గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆమే మాట్లాడుతూ దేశానికి వెన్నుముక గా రైతును భావించే ఈ దేశంలో ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వ పాలనలో రైతు దుస్థితి అత్యంత దుర్భరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. సాగు చేసిన పంటలను కాపాడుకునేందుకు అవసరమైన ఎరువులు,నీరు లేక రైతులు అరిగోస పడుతున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేకపోవడం విచారకరం అన్నారు. కేసీఆర్ పాలనలో సకాలంలో ఎరువులు, విత్తనాలు, నీళ్లు, కరెంట్ అంద జేశారని గుర్తు చేశారు. జగిత్యాల సభలో ఎన్నికల సమయంలో కేసీఆర్ మాట్లాడిన పరిస్థితిలే నేడు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గొచరిస్తున్నాయని కాంగ్రెస్ కు ఓటేస్తే గోస పడుతారని, రైతులకు రుణమాఫీ, రైతు బంధు రాదని పేర్కొన్నరన్నారు. ఉమ్మడి సారంగాపూర్ మండలంలో ఇటీవల ఎండిన పంటలను చూశామని, టేలెండ్ గ్రామాలకు నీరందించే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. జగిత్యాల రూరల్ మండలం తాటిపెల్లి, మోరపల్లి లో తూములు మారమ్మత్తు చేయక నీరందే పరిస్థితి లేకపోవడంతో నీళ్లు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సహకార సంఘాల పాలకవర్గలు రైతుల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని యూరియా ఇండెంట్ కోసం డబ్బులు కట్టిన యూరియా సరఫరా చేయడం లేదన్నారు. బఫర్ స్థాక్ నిల్వలు కూడా లేక పోవడం, ఆలోచన చేయకపోవడం సరికాదన్నారు. అధికారులకు పంటల సాగు వివరాలు అందుబాటులో లేకపోవడం వల్లనే యూరియా నిల్వల పై అవగాహనా,అంచనా లేకుండా పోయిందన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అధికారులతో సమీక్ష జరిపి యూరియాను అందుబాటులో ఉంచేలా చూడాలన్నారు. కేసీఆర్ పై ఉన్న కోపాన్ని రైతులపై చూపించవద్దని వసంత విజ్ఞప్తి చేశారు. రైతు బంధావుడు రేవంత్ రెడ్డి అని చెప్పి పార్టీ మారిన ఎమ్మెల్యే, రైతులు పడుతున్న ఇబ్బందులపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. తక్షణమే రైతులకు అవసరం అయిన ఎరువులు అందుబాటులో ఉంచడంతో పాటు, పంటలు కాపాడుకునేందుకు అవసరం అయిన నీళ్లను విడుదల చేసి పంటలను రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మన్లు పత్తిరెడ్డి మహిపాల్ రెడ్డి, సందీప్ రావు జగిత్యాల బిఆరెస్ పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్, ప్రధాన కార్యదర్శి అల్లాల ఆనంద రావు, నాయకులు కమలాకర్ రావు ,కల్లూరి హరీష్,గంగారెడ్డి,ఆది రెడ్డి, తదితరులున్నారు.

# మేడిగడ్డ మర్డర్...

**కరీంనగర్ :** తెలంగాణలో దారుణం జరిగింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ నాగవల్లి సరళ భర్త రాజ లింగమూర్తిని కత్తులతో విచక్షణ రహితంగా దాడి చేసి చంపేశారు గుర్తు తెలియని వ్యక్తులు. ఆసుపత్రికి తీసుకెళ్లే లోపు ఆయన మృతి చెందాడు. మేడిగడ్డ ప్రాజెక్టులో అవినీతి జరిగిందని మాజీ సీఎం కేసీఆర్‌తోపాటు పలువురిపై భూపాలపల్లి కోర్టులో పిటిషన్ వేసిన వ్యక్తి రాజలింగమూర్తి. దీంతో మూర్తి హత్య వ్యవహారం తీవ్ర కలకలం రేపుతోంది. బీఆర్ఎస్ పెద్దలే రాజలింగమూర్తిని హత్య చేయించారంటూ కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. అసలు నిజం ఏమిటన్నది విచారణలోనే తేలనుందిమేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోవడానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని కేసు వేసిన భూపాలపల్లికి చెందిన 47 ఏళ్ల రాజలింగమూర్తి. కోర్టు అప్పట్లో కేసీఆర్, హరీష్‌రావుకు నోటీసులు జారీ చేసింది. దీంతో లింగమూర్తి పేరు తెలుగులోకి వచ్చింది .బుధవారం రాత్రి రాజలింగమూర్తి దారుణహత్యకు గురయ్యాడు. ఆయనను హత్య చేయడానికి కారణమేంటి? రాజకీయ కక్షలే కారణమా? ఏమైనా భూతగాదాలు ఉన్నాయా? ఇవే ప్రశ్నలు చాలామందిని వెంటాడుతున్నాయి. ఈ వ్యవహారంపై రకరకాల వార్తలు వెలుగులోకి వస్తున్నాయి.బుధవారం రాత్రి దాదాపు ఏడున్నర గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు రాజలింగమూర్తిపై దాడి చేశారు. తమతో తెచ్చుకున్న కత్తులు, గొడ్డళ్లతో ఆయన్ని అత్యంత దారుణంగా నరికి చంపారు. ఈయనపై గతంలో భూతగాదాల కేసులు నమోదయ్యాయి. హత్యకు సంబంధించి రకరకాల కారణాలు బయటకు వస్తున్నాయి. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు మొదలుపెట్టారు.రాజలింగమూర్తి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ నాగవెల్లి సరళ భర్త. 2019లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో భూపాలపల్లిలోని 15వ వార్డు నుంచి ఆమె బీఆర్ఎస్ తరపున కౌన్సిలర్‌గా గెలుపొందారు. ఏం జరిగిందో తెలీదుగానీ కొద్దినెలల తర్వాత నాగవెల్లి సరళను కారు పార్టీ బహిష్కరించారు.బాధితుడి కుటుంబ సభ్యులు చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి. బుధవారం రాజలింగమూర్తి తన స్వగ్రామం జంగేడులో సోదరుల ఇంట్లో జరిగిన శుభకార్యానికి వెళ్లాడు. టూ వీలర్స్‌పై భూపాలపల్లికి తిరిగి వస్తున్నాడు. అయతే తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఎదురుగా రోడ్డును దాటుతున్న సమయంలో దాదాపు ఐదుగురు గుర్తు తెలియని వ్యక్తులు క్యాంపులు ధరించి ఆయన్ని చుట్టుముట్టారు. పలు ప్రశ్నలు లేవనెత్తారని తెలుస్తోంది.ఈ క్రమంలో వాళ్ల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పట్టరాని కోపంతో తమతో తెచ్చుకున్న కత్తులు, గొడ్డళ్లతో రాజలింగమూర్తిని నరికి చంపేశారు దుండగులు. రక్తపు మడుగులో ఆయన పడిపోయాడు. బలమైన కత్తిపోట్ల కారణంగా పేగులు బయటకు వచ్చాయి. తలకు బలమైన గాయం అయ్యింది. హత్య విషయం తెలియగానే స్థానికులు ఆయన్ని వెంటనే ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు డాక్టర్లు వెల్లడించారు.రాజలింగమూర్తి హత్యపై ఆయన కుటుంబసభ్యులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దీనివెనుక మాజీ ఎమ్మెల్యే , మాజీ సర్పంచి , వార్డు మాజీ కౌన్సిలర్ కారణమని ఆరోపించారు. వారిపై చర్యలు తీసుకోవాలని రాజలింగమూర్తి భార్య సరళ, కుటుంబ సభ్యులతో కలిసి పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో రాత్రి బైఠాయించారు. నిందితులను కఠినంగా శిక్షించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు డిమాండ్ చేశారు.రాజలింగమూర్తి హత్యకు భూ తగాదాలే కారణమనే వాదన సైతం లేకపోలేదు. రెండు దశాబ్దాలుగా వరంగల్‌కు చెందిన ఓ న్యాయవాది ద్వారా భూ సమస్యలను పరిష్కరించేవాడు రాజలింగమూర్తి. గతంలో ఆయనపై పలు కేసులు కూడా నమోదయ్యాయి. ఓపెన్ కాస్ట్ గనుల తవ్వకాలతో పర్యావరణం దెబ్బతింటోందని సింగరేణిపై నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్‌లో ఫిర్యాదు చేసిన వ్యక్తి రాజలింగమూర్తి.

**విచారణకు ఆదేశించిన సీఎం**

రాజ లింగమూర్తి హత్య కేసు అనేక మలుపులు తిరుగుతోంది. ఇంతకీ ఆయనను చంపిందెరు? పగబట్టి చంపారా, రాజకీయ హత్యా? అధికార పార్టీ ముమ్మాటికీ రాజకీయ హత్యేనని చెబుతోంది. ఈ వ్యవహారంపై సీఎం రేవంత్‌రెడ్డి సీరియస్ అయ్యారు. ఈ కేసు సీఐడీకి ఇచ్చే ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోందితెలంగాణ రాజకీయాలను కుదిపేస్తోంది రాజ లింగమూర్తి హత్య కేసు. మేడిగడ్డ ప్రాజెక్టు కుంగుబాటుపై కేసు వేసిన వ్యక్తి ఆయన. బుధవారం రాత్రి దారుణ హత్యకు గురయ్యాడు. దీన్ని తెలంగాణ ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. రాజకీయ ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఈ కేసు విచారణను సీఐడీకి అప్పగించాలని నిర్ణయించింది.కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోవడానికి ముమ్మాటికీ బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని ఆరోపించారు రాజలింగమూర్తి. దీంతో భూపాల్‌పల్లి న్యాయస్థానంలో కేసు వేశారు. న్యాయస్థానం మాజీ సీఎం కేసీఆర్ సహా పలువురికి నోటీసులు జారీ చేసింది. ప్రస్తుతం ఈ కేసుపై న్యాయస్థానంలో విచారణ జరుగుతోంది.అంతలోనే రాజలింగమూర్తి బుధవారం రాత్రి దారుణ హత్యకు గురయ్యారు. ముసుగులో వచ్చిన కొందరు ఆయనపై కత్తులు, గొడళ్లతో దాడి చంపేశారు. స్థానికులు ప్రభుత్వాసుపత్రికి తరలించినప్పటికీ ఫలితం లేకపోయింది.

ఈ ఘటనపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రియాక్ట్ అయ్యారు. రాజలింగమూర్తి హత్యను

## పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించండి

**టీ పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్**

**జగిత్యాల** తెలంగాణ పెన్షనర్ల పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు ను టీ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో కలిసి పెండింగ్ బిల్లులు మంజూరు లో తీవ్రమైన ఆలస్యం జరగడం వల్ల తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న పెన్షనర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే 2024 మార్చి నుంచి రిటైర్ అయిన వారికి జీ.పి.ఎఫ్,గ్రాట్యుటీ,కమ్యూటేషన్,లీవ్ సాలరీ తదితర ప్రయోజనాల పెండింగ్ బిల్లులను మంజూరు చేయాల్సిందిగా కోరడం జరిగిందని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ అన్నారు..గురువారం జిల్లా కేంద్రంలో తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో తమ అసోసియేషన్ సభ్యులుగా ఉండి మరణించిన వారి కుటుంబ సభ్యులకు హరి ఆశోక్ కుమార్ ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బుధవారం హైదరాబాద్ లో ఆర్థిక శాఖ కార్యదర్శిని కలువగా స్పందిస్తూ దశలవారీగా ఉద్యోగుల పెండింగ్ బిల్లులు అన్నింటిని మంజూరు చేస్తామని ,ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిశాక , తప్పకుండా అంశాల వారీగా బిల్లులను చెల్లిస్తామని టీపెన్షనర్ల రాష్ట్ర నాయకులకు ఆర్థిక శాఖ కార్యదర్శి హామీ ఇవ్వడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, సహాయ అధ్యక్షుడు పి.హన్మంత రెడ్డి,ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు, ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్ రావు,, కే.సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి రాజ్ మోహన్,మెట్ పల్లి అధ్యక్షుడు వి.ప్రభాకర్ రావు,జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్, జిల్లా,డివిజన్,మండలాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అందోళనకరంగా ఎమ్మెల్యే మాగంటి ఆరోగ్యం



**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆరోగ్య పరిస్థితి విషమం వుంది. అయన ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మాగంటి ఆరోగ్య పరిస్థితి అందోళనకరంగా వుందని సమాచారం. అయన కిడ్నీ ఫెయిల్యూర్ సమస్యతో బాధపడుతున్నారు. గత నాలుగు రోజుల క్రితం ఆరోగ్య పరిస్థితి విషమించడంతో ఏఐజీలో చేరారు.

## మోస్ట్ వాంటెడ్ అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్టు

**నల్గొండ :** మోస్ట్ వాంటెడ్ అంతర్రాష్ట్ర దొంగల ముఠా ఆట కట్టించారు నల్లగొండ జిల్లా పోలీసులు. ఇటీవల హైదరాబాద్- విజయవాడ జాతీయ రహదారి వెంట ఓ దాబా ముందు ఆగిన ట్రావెల్స్ బస్సులోని ప్రయాణికుడి బ్యాగ్ నుంచి 25 లక్షల దొంగతనం జరిగింది. ఈ కేసును సీరియస్గా తీసుకున్న పోలీసులు, హోటల్ లోని సిసి కెమెరాలను పరిశీలించగా.. ఓ కారులో వచ్చిన నలుగురు దుండగులు.. ట్రావెల్స్ బస్సులోకి వెళ్లి.. రెండు నిమిషాల్లోనే బ్యాగు తో తిరిగి కారులో ఎక్కి పరారైన దృశ్యాలు కనిపించాయి. ఇది అంతర్:రాష్ట్ర దొంగల ముఠా పని అని పోలీసులు నిర్ధారణకు వచ్చారు. నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్.. నాలుగు పోలీసు బృందాలను ఏర్పాటు చేసి నిందితుల కోసం గాలింపు చేపట్టారు. ఆఖరికి మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని మన్వార్ తాలూకా, రాళ్ళ మండల్ ప్రాంతానికి చెందిన వారిగా గుర్తించారు. ప్రధాన నిందితుడు మహమ్మద్ అష్రఫ్ ఖాన్ ను అరెస్టు చేసి.. 25 లక్షల రూపాయల నగదు, ఒక కారు స్వాధీనం చేసుకున్నారు. మిగతా ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నట్లు ఎస్పీ శరత్ చంద్ర పవర్ తెలిపారు.

## బిఆర్ఎస్ తీరు, కేటీఆర్ వైఖరిపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఫైర్.

**రాజన్న సిరిసిల్ల :** ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బీఆర్ఎస్, కేటీఆర్ లపై మండిపడ్డారు. బిఆర్ఎస్ బరితెగించి వ్యవహరిస్తుంది. అధికారుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన కేటీఆర్ క్షమాపణ చెప్పాలి. సోషల్ మీడియాలో జిల్లా కలెక్టర్ మీద అనేక ఆరోపణ చేస్తున్నారు. జిల్లా కేంద్రంలోని 1000 ఎకరాల భూముల ఆక్రమణకు గురయ్యింది. వాటిని స్వాధీనం చేసుకునే ప్రయత్నంలో వ్యక్తిగత జీవితంలో తొంగి చూస్తున్నారు. ఫోన్ ట్యాపింగ్ లో మీరు వ్యక్తిగతంగా సినిమా తొంగి చూడలేదా? కలెక్టర్ పై ఎలాంటి కేసు లేదని నేను ఇవాళ మీడియాలో చూశాను. కలెక్టర్ పై కేసులు లేనప్పుడు వ్యక్తి గతంగా అవమాన పరిచినదుకు క్షమాపణ చెప్పాలి. ఎలక్షన్ కోడ్ అమలులో ఉండగా టీ పాయింట్ ఫ్లెక్స్ లో కేటీఆర్ ఉంటే తొలగించినందుకు కలెక్టర్ పై తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. పదేళ్ల అవినీతి అక్రమ పాలనలో అనేకమంది కార్యకర్తలపై కేసులు నమోదు చేసిన భయపడలేదు. ఐఏఎస్, ఐపీఎస్ ఆధికారులకు మా ప్రభుత్వం అండగా ఉంటుంది. డబుల్ బెడ్రూం లో జరిగిన అవినీతిని బయట తీస్తున్నందుకు ఆరోపణలు చేస్తున్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ అసత్య ప్రచారాలు మానుకోవాలని అన్నారు.

## ఒకరితో ప్రేమ.. మరొకరితో పెళ్లి

**పోలీస్ కానిస్టేబుల్ భాగోతం**

**ప్రియుడి ఇంటి ఎదుట ప్రియురాలి మౌన పోరాటం**

**సూర్యాపేట :** మూడేళ్లుగా.. తనను ప్రేమించనని తాను లేకుంటే జీవించలేనని మాయమాటలు చెప్పాడు. ప్రేమ ముగ్గులోకి దించి చివరకు కాదు పొమ్మన్నాడు.. మరో అమ్మాయితో పెళ్లికి సిద్ధమయ్యాడు ఓ పోలీస్ కానిస్టేబుల్. ఇది తెలిసిన ప్రేమించిన యువతి.. ప్రియుడి ఇంటి ఎదుట మౌన పోరానికి దిగింది. ఈ సంఘటన సూర్యాపేట జిల్లా నాగారం మండల పరిధిలోని లక్ష్మాపురంలో చోటుచేసుకుంది. లక్ష్మాపురం గ్రామానికి చెందిన మల్లెపాక నాగరాజు . హైదరాబాద్ అంబర్ పేట లో పోలీస్ కానిస్టేబుల్ గా పని చేస్తున్నాడు. తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన సుంకరి తిరుమలను నువ్వు లేకుంటే బ్రతకలేని చెప్పి.. ప్రేమలోకి దించినట్లు బాధితురాలు అంటుంది. మనం ఇద్దరం పెళ్లి చేసుకుందామని యువతి అనడంతో.. పెళ్లికి ఇప్పుడెందుకు తొందర.. నేను ఉద్యోగం ఇప్పిస్తా.. కొన్ని డబ్బులు ఖర్చుయితాయని చెప్పి.. యువతి దగ్గరి నుంచి డబ్బులు సైతం తీసుకున్నాడట. తీరా నాగరాజు వేరొక యువతితో పెళ్లికి సిద్ధమయ్యాడని తెలిసి.. ప్రియుడి ఇంటికి చేరుకోగా ఇంట్లో ఎవ్వరూ లేకపోవడంతో.. గ్రామస్తుల సహకారంతో ఇంటి ఎదుట మౌన పోరాటం చేస్తోంది సదరు యువతి. తనకు న్యాయం చేయాలని బాధితురాలు అంటుంది.

## ఉపాధి కూలీగా మారిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్

**ఇల్లెందు :** ఆయన ఒక మధ్యతరగతి సాధారణ కుటుంబంలో పుట్టారు. ఉన్నత చదువులు చదివి జిల్లా కలెక్టర్ అయ్యారు. విధి నిర్వహణలో భాగంగా ఉపాధి కూలీ పనులను పరిశీలించడానికి వచ్చారు. చూసి ఊరికే ఉండకుండా ఉపాధి కూలీలతో కలిసి పలుగు పట్టి మట్టిని తవ్వి, పారతో మట్టిని తట్టలో ఎత్తి మోశారు. ఆయనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ . గురువారం ఉదయం కలెక్టర్ జితేష్ పాటిల్.. టేకులపల్లి మండలంలోని సులానగర్, చింతలంక, కోయగూడెం, చంద్రు తండా, కొత్త తండా గ్రామపంచాయతీలలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలతో కలిసి పలుగు పారా పట్టి పారం పాండు పనుల్లో పాల్గొన్నారు. స్వయంగా మట్టిని తట్టలోకి ఎత్తి దానిని మోశారు.

# కొబ్బరి ఆరోగ్య ప్రయోజనాలు



కొబ్బరి అనేది మన వంటింట్లో ముఖ్యమైన పదార్థం. దాదాపు ప్రతి వంటకంలోనూ కొబ్బరి ఉపయోగిస్తాం. కొబ్బరితో చట్నీలు, కూరలు, స్వీట్స్ రుచి పెరుగుతాయి. అయితే ఇది కేవలం రుచి కోసం మాత్రమే కాదు ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. కొబ్బరిలో ఫైబర్, ఐరన్, మాంగనీస్, కాపర్ వంటి అనేక ముఖ్యమైన ఖనిజాలు ఉంటాయి. ఇవి శరీరానికి అవసరమైన న్యూట్రియంట్స్‌ని అందిస్తూ ఆరోగ్యాన్ని మెరుగుపరచే శక్తిని కలిగి ఉంటాయి. ప్రతిరోజూ కొబ్బరిని ఒక నిర్ణీత పరిమాణంలో తీసుకుంటే అనేక ప్రయోజనాలు కలుగుతాయి. కొబ్బరిలో సహజసిద్ధమైన హెల్దీ ఫ్యాట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి శరీరంలో ఇన్సులిన్ సున్నితత్వాన్ని పెంచుతాయి. కొబ్బరిలోని ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరిచి రక్తంలో గ్లూకోజ్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. కొబ్బరి నూనె కూడా డయాబెటిస్ ఉన్నవారికి మేలు చేస్తుందని పరిశోధనలు చెబుతున్నాయి. కొబ్బరిలో లారిక్ యాసిడ్, యాంటీ బాక్టీరియల్, యాంటీ వైరల్ గుణాలు ఉంటాయి. ఇవి శరీరంలోని రోగనిరోధక వ్యవస్థను బలపరిచే పాత్ర పోషిస్తాయి. కొబ్బరి తినడం వల్ల శరీరం సంక్రమణలకు గురి కాకుండా రక్షితంగా ఉంటుంది. కొబ్బరిలో మీడియం చైన్ ట్రైగ్లిసరైడ్స్ ఉండడం వల్ల ఇవి త్వరగా జీర్ణమై శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. అలాగే కొబ్బరి తినడం వల్ల ఆకలి నియంత్రణలో ఉంటుంది. దీనివల్ల అధికంగా తినకుండా ఉండగలుగుతాం. ముఖ్యంగా బెల్లీ ఫ్యాట్ తగ్గించడానికి ఇది సహాయపడుతుంది. కొబ్బరిలో ఉండే సహజ ఖనిజాలు మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. ఇది మెమొరీ పెంపొందించడంలో సహాయపడుతుంది. కొబ్బరిని తినడం వల్ల ఒత్తిడి తగ్గి మానసిక ప్రశాంతత పెరుగుతుంది. కొబ్బరిలో ఫైబర్ అధికంగా ఉండడం వల్ల జీర్ణక్రియ సక్రమంగా సాగుతుంది. దీని వల్ల మలబద్ధకం సమస్య తగ్గుతుంది. గట్ హెల్త్ మెరుగుపడి ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా పెరుగుతుంది. కొబ్బరిలోని హెల్దీ ఫ్యాట్స్ చర్మాన్ని మృదువుగా, కాంతివంతంగా మార్చడానికి సహాయపడతాయి. కొబ్బరి నూనెను జుట్టుకు అప్లై చేస్తే పొడిబారిన జుట్టు మృదువుగా మారుతుంది. జుట్టు ఊడడం తగ్గి దృఢంగా పెరుగుతుంది.

## వాడే పసుపులో సీసం కలుస్తుందా?
# ఇంట్లోనే ఇలా చెక్ చేసుకోండి



రోజూ చిటికెడు పసుపును పాలతో తీసుకోవడం వల్ల ఎన్నో లాభాలున్నాయని ఆయుర్వేదం చెప్తోంది. కొందరు పసుపును ముద్దగా చేసుకుని కడుపులోకి తీసుకుంటారు. ఇలా చేయడం వల్ల ఎన్నో రకాల జీర్ణ సమస్యలు, ఇన్ఫెక్షన్ల నుంచి మనల్ని మనం కాపాడుకోవచ్చని చెప్తారు. కానీ, అదే పసుపు మీ ప్రాణాలను తీసే పదార్థంగా కూడా మారుతుందని మీకు తెలుసా? కల్తీ పసుపును వెంటనే గుర్తించి దాని నుంచి సేఫ్ గా ఉండటం మంచిదని ఆహార నిపుణుల హెచ్చరిస్తున్నారు. మార్కెట్లో అనేక రకాల కల్తీ ఆహార పదార్థాలు అందుబాటులో ఉన్నాయి. కల్తీ పసుపును వాడేవారిలో ప్రమాదకర స్థాయిలో లెడ్ అనే సీసం, క్రోమియం లోహాలు వచ్చి చేరుతున్నాయి. సీసం శరీరంలోకి ప్రవేశిస్తే తర్వాత అది రక్తం, కాలేయం, మూత్రపిండాలు, ఊపిరితిత్తులు, గుండె, ఎముకలు, దంతాలు వంటి అవయవాల్లోకి చేరి, పేరుకుపోతుంది. చిన్నారులు, గర్భిణులకు ఇది మరింత ప్రమాదకరం. దీన్ని నివారించడానికి, ప్రజలు కొన్ని ప్రత్యేక ఉపాయాలను అనుసరించడం ద్వారా ఇంట్లో వాటిని తనిఖీ చేయవచ్చు. దీని కోసం ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ చాలా సమాచారాన్ని అందించింది, ఇందులో పసుపు పొడిలో కల్తీని కనిపెట్టే టిప్స్ కూడా ఉన్నాయి. ఒక గ్లాసులో పసుపు పొడి వేసి, కొన్ని పదార్థాలతో కలపడం ద్వారా దాని స్వచ్ఛతను కనిపెట్టేయొచ్చు. కల్తీని గుర్తించడానికి ఆ శాఖ అనేక పద్ధతులను సూచించింది. మార్కెట్లో కల్తీని గుర్తించడం కష్టం, కానీ ఇంట్లోనే కొన్ని టెస్టులతో దీన్ని సులభంగా చెక్ చేసుకోవచ్చు. పసుపు పొడిలో పసుపు మట్టి (సుద్ద) కలిపే అవకాశం ఉందని ఆహార భద్రతా అధికారులు చెప్తున్నారు. దీన్ని తనిఖీ చేయడానికి, ఒక గాజులో పసుపు నీటిని కలపండి. నీరు కింది నుండి పైకి పసుపు రంగులోకి మారితే, ఆ పసుపు స్వచ్ఛమైనది. కొన్ని దుమ్ము కణాలు పేరుకుపోతే, కల్తీ అయ్యే అవకాశం ఉంది. ఇలా ఇంట్లోనే సులభంగా పసుపు స్వచ్ఛతను చెక్ చేసుకోవచ్చని వారు చెప్తున్నారు. మార్కెట్లో ఆహార పదార్థాల కల్తీ పెరుగుతోంది, ముఖ్యంగా పసుపు పొడి, పసుపు మట్టి ఇతర కల్తీ పదార్థాలు వంటి రుబ్బిన సుగంధ ద్రవ్యాలలో పసుపులో కలుపుతున్నారు, ఇది ప్రజలకు అనేక ఆరోగ్య సమస్యలను కలిగిస్తోంది.

# మేకపాలు చేసే మేలు..



మేకపాలను పూర్వం ఎన్నో విధాల చికిత్సల్లో ఉపయోగించేవారు. బలహీనంగా ఉన్నవారికి వీటినే తాగించేవారు. క్రమేణా వీటి ప్రయోజనాలపై అవగాహన లేకపోవడం వల్ల డైలీ లైఫ్ లో వీటి వాడకం తగ్గిపోయింది. పోషకాల లేమితో బాధపడేవారైనా.. అరుగుదల మందగించినా సరే ఎన్నో రకాల సమస్యలకు మేక పాలను వాడుకోవచ్చు. ఇవి సులభంగా జీర్ణం కావడమే కాదు. ఆరోగ్యానికి ఎన్నో రకాలుగా మేలు చేస్తాయి. పాల ఎలర్జీ ఉన్నవారు సైతం వీటిని భేషుగ్గా తీసుకోవచ్చు. మేకపాలలో గాయాలను మాన్పించే గుణం ఉంది. గాంధీజీకి రోజూ మేకపాలు తీసుకునే అలవాటు ఉండేది. వీటిని తాగమని అందరినీ ఆయన ప్రోత్సహించేవారట. శరీరానికి పూర్తి పోషణ అందించే ఆహారాలలో ఇవి కూడా ఒకటి. మేక పాలల్లో ఎముకలు, దంతాల ఆరోగ్యానికి అవసరమైన పోషకాలు మెండుగా ఉన్నాయి. ఇందులో కాల్షియం, ఫాస్పరస్ వంటివి మీ శరీరంలో పోషకాల లేమిని తగ్గిస్తాయి. మేకపాలల్లో విటమిన్ ఎ, బి, డిలు అధిక మొత్తంలో ఉన్నాయి. ఇవి మొత్తం మీ శరీర ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సాయపడతాయి. ఇదొక మంచి ప్రొటీన్ సోర్స్ గానూ ఉపయోగపడుతుంది. ఇందులో ఈ విటమిన్లతో పాటుగా కాల్షియం, పొటాషియం, ఫాస్పరస్, మెగ్నీషియం, విటమిన్ ఎలు పుష్కలంగా ఉంటాయి. ఈ పాలలో ఉండే ప్రొబయోటిక్స్ కారణంగా పొట్ట ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. తరచుగా డయేరియా, పేగుల్లో సమస్యలు వంటివి ఎదుర్కొనే వారు మేకపాలను తీసుకోవాలి. అలాగే ఇది మీ ఇమ్యూన్ సిస్టంను బలపరిచి, కొలెస్ట్రాల్ స్థాయిని కూడా అదుపులో ఉంచుతుంది. చాలా మందికి పాల పదార్థాలతో అలర్జీ ఉంటుంది. పాలల్లో ఉండే లాక్టోస్ పడకపోవడం వల్లే ఇలా జరుగుతుంది. అయితే సాధానణ పాలతో పోలిస్తే ఇందులో లాక్టోస్ లెవెల్స్ చాలా తక్కువగా ఉంటాయి. సున్నితమైన జీర్ణవ్యవస్థ కలిగినవారు ప్రొటీన్ కోసం ఈ పాలను తాగొచ్చు. ఎంత తిన్నా తిన్నది ఒంటికి పట్టకుండా కండ పుష్టి లేకుండా ఉంటారు కొందరు. అలాంటి వారు మేకపాలు తాగడం వల్ల ఈజీగా బరువు పెరుగుతారు. ఇందులో ఉండే ఎక్స్ ట్రా కేలరీలు హెల్తీ వెయిట్ గెయిన్ ను ప్రమోట్ చేస్తాయి. మేక పాలలో ఉండే ప్రొటీన్ల కారణంగా ఇన్ఫ్లమేషన్ తగ్గుతుంది. దీని కారణంగా కొందరిలో ఆస్తమా, ఆర్థరైటిస్, అలెర్జీల సమస్య ఎదురవుతుంది. వారందరికీ ఇదొక మంచి పరిష్కారంగా చెప్పొచ్చు. కాల్షియం, పొటాషియం, ఫాస్పరస్, మెగ్నీషియం వంటి విటమిన్లు అధిక మొత్తంలో ఉండటం వల్ల మేకపాలు గుండె జబ్బులను నివారించడంలో సాయపడతాయి. అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారిలో గుండె జబ్బులతో పాటు ఎన్నో రకాల వ్యాధుల ముప్పు ఉంటుంది. కొలెస్ట్రాల్ తగ్గించుకుని జీవనశైలిని మార్చుకోవాలనుకునే వారు కచ్చితంగా మేకపాలను డైట్‌లో చేర్చుకోవాలి.

# పియర్ ప్రయోజనాలు బోలేడు



ఈ పండు మలబద్ధకం నుండి ఉపశమనం కలిగిస్తుంది. పియర్ యొక్క తొక్కలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి ఈ పండును పొట్టు తీయకుండా తినడం మంచిది. పియర్‌ఫ్రూట్‌ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మెదడు ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో ఫైబర్, ప్రొటీన్లు పుష్కలంగా ఉంటాయి. బరువు తగ్గాలనుకునే వారు క్రమం తప్పకుండా పియర్ ఫ్రూట్స్‌ని రోజువారీ ఆహారంలో చేర్చుకోవటం వల్ల మంచి ఫలితం ఉంటుందని చెబుతున్నారు. పియర్ ఫ్రూట్..రుచిలో ఎంతో అద్భుతంగా ఉండే.. ఈ పండు ఆరోగ్యానికి కూడా దివ్యౌషధంగా పనిచేస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇది అనేక రకాల వ్యాధుల నుండి రక్షిస్తుంది. ఇందులో విటమిన్ సి, కార్బోహైడ్రేట్, ఫైబర్, కాపర్, జింక్, పొటాషియం, కాల్షియం మొదలైన పోషకాలు పియర్‌ఫ్రూట్‌లో పుష్కలంగా ఉన్నాయి. పియర్ ఫ్రూట్‌గా లేదంటే, జ్యూస్ కూడా తీసుకొచ్చునని చెబుతున్నారు. ఫైబర్ అధికంగా ఉండే పియర్ తీసుకోవడం వల్ల బరువు అదుపులో ఉంటుంది. బేరిని రోజూ తీసుకుంటే ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తుందో తెలుసుకుందాం. పియర్స్‌లో రాగి సమృద్ధిగా ఉంటుంది. ఇది థైరాయిడ్‌ను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఇందులోని పోషకాలు థైరాయిడ్ రోగులకు మేలు చేస్తాయి. విటమిన్-దీ3, విటమిన్- దీ6 బేరిలో తగినంత పరిమాణంలో ఉంటాయి. ఇది మెదడు అభివృద్ధికి సహాయపడుతుంది. పియర్ పండు మలబద్ధకం, మధుమేహం సమస్యలకు దివ్యౌషధంగా పనిచేస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇది చర్మం, జుట్టుకు కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. పియర్‌లో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఇందులో ఫైబర్ కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది అధిక రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. ఒక పియర్‌లో 6 గ్రాముల ఫైబర్ ఉంటుంది. ఇది మీ రోజువారీ అవసరంలో 21 శాతం. పియర్‌లో పెక్టిన్ పుష్కలంగా ఉంటుంది. ఇది కడుపు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఈ పండు మలబద్ధకం నుండి ఉపశమనం కలిగిస్తుంది. పియర్ యొక్క తొక్కలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి ఈ పండును పొట్టు తీయకుండా తినడం మంచిది. పియర్‌ఫ్రూట్‌ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మెదడు ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో ఫైబర్, ప్రొటీన్లు పుష్కలంగా ఉంటాయి. బరువు తగ్గాలనుకునే వారు క్రమం తప్పకుండా పియర్ ఫ్రూట్స్‌ని రోజువారీ ఆహారంలో చేర్చుకోవటం వల్ల మంచి ఫలితం ఉంటుందని చెబుతున్నారు.

## వీళ్లు పుట్టగొడుగులు తింటే యమ డేంజర్!



పుట్టగొడుగులు..మంచి పోషకాలు నిండివున్న అద్భుతమైన ఆహారంగా చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. పుట్టగొడుగులను పోషకాల పవర్ హౌస్ అని కూడా పిలుస్తారు. ఇందులో మన శరీరానికి అవసరమైన విటమిన్లు, విటమిన్ డి, విటమిన్ బి, సెలీనియం, పొటాషియం అంటే ఖనిజాలు, బీటా గ్లూకాన్స్ తో పాటు మన రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేసే అనేక ఇతర సమ్మేళనాలు కూడా ఉంటాయి. కాబట్టి పుట్టగొడుగులను తీసుకోవడం వల్ల మన శరీరం వ్యాధులు ఇన్ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుందని చెబుతున్నారు. కానీ, పుట్టగొడుగులు తినటం కొందరికి సరైనది కాదు అని హెచ్చరిస్తున్నారు. పుట్ట గొడుగులను ఇప్పుడు అందరూ తింటున్నారు.

# బిజినెస్

## 'ఎక్స్' ప్రీమియం ప్లాన్ రెట్టింపు



ట్విట్టర్‌ను ఎలన్ మస్క్ స్వాధీనం చేసుకున్న తర్వాత దాన్ని పూర్తిగా వాణిజ్యపరంగా మార్చే పనిలో పడ్డారు. 'ఎక్స్' తన ప్రీమియం ప్లస్ ధరల్ని మరోమారు పెంచుతూ మస్క్ నిర్ణయం తీసుకున్నారు. భారత్‌లోనూ సబ్‌స్క్రిప్షన్ ప్లాన్ ధరల్ని రెట్టింపు చేశారు. గత మూడు నెలల్లో ఈ ప్లాన్ ధరల్ని పెంచడం రెండో సారి కావడం గమనార్హం. తమ గ్రోక్ 3 ఎఐ మోడల్ సామర్థ్యాలు వినియోగించాలంటే 'ఎక్స్'లో ప్రీమియంం సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాల్సి ఉంటుందని ఇంతక్రితం ఆ సంస్థ తెలిపింది. ఈ క్రమంలోనే భారత్‌లో నెలకు రూ.1,750 ఉన్న ప్లాన్ ధరలను తాజాగా.. రూ.3,470కి పెంచింది. ఇక ఏడాది ప్లాన్ ధర రూ.18,300 నుంచి రూ.34,340కి చేర్చింది. రెట్టింపైన ధరలపై వినియోగదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోన్నారు. 2023 అక్టోబర్‌లో తొలిసారి ప్రీమియం ప్లస్ సబ్‌స్క్రిప్షన్ తీసుకొచ్చి.. తొలుత ప్లాన్ ధరను రూ.1,300గా ప్రకటించింది. గతేడాది డిసెంబర్‌లో దాని ధరను రూ.1,750కి చేర్చింది. ఎక్స్‌లో బేసిక్, ప్రీమియం, ప్రీమియం ప్లస్ పేరిట మూడు రకాల ప్లాన్లు అందిస్తోంది. బేసిక్ ప్లాన్ ధర నెలకు రూ.244గా, ప్రీమియం ప్లాన్ ధర నెలకు రూ.650గా ఉంది.

## ఎల్ఐసి నుంచి కొత్త 'స్మార్ట్ పెన్షన్ ప్లాన్'



ప్రభుత్వ రంగంలోని లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎల్ఐసి) స్మార్ట్ పెన్షన్ పథకాన్ని ప్రారంభించింది. ఈ కొత్త ప్లాన్‌ను ఫైనాన్షియల్ సర్వీసెస్ సెక్రటరీ ఎం నాగరాజు, ఎల్ఐసి సిఇఒ, ఎండి సిద్ధార్థ్ మొహంతి ఆవిష్కరించారు. పాలసీదారులకు ఈ పథకం పెన్షన్, ఉమ్మడిగా వివిధ రకాల ఆప్షన్స్ అందిస్తుందని ఎల్ఐసి వెల్లడించింది. ఈ పాలసీ నిబంధనల ప్రకారం పాక్షిక లేదా పూర్తి ఉపసంహరణకు అనేక నగదు ఆప్షన్స్ అందుబాటులో ఉన్నాయని ఎల్ఐసి వెల్లడించింది. స్టాక్ మార్కెట్ల ఒడిదుడుకులకు సంబంధం లేదని.. సొమ్ముకు గ్యారంటీ ఉంటుంది. సింగిల్ ప్రీమియంతో జీవితాంతం పెన్షన్ పొందడానికి వీలుంది. వార్షికంగా, ఆరు నెలలు, మూడు నెలలు, నెలవారీ యాన్యుటీ చెల్లింపులు పొందొచ్చు. కొన్ని షరతులకు లోబడి పాక్షికంగా లేదా పూర్తిగా ఉపసంహరించుకునే సదుపాయం ఉంది. అత్యవసరంలో రుణం పొందవచ్చు. 18 నుంచి 100 ఏళ్లలోపు వారు ప్లాన్‌ను తీసుకోవచ్చు. నెలవారీ, మూడు నెలలు, ఆరు నెలలు, ఏడాదికోసారి చొప్పున పాలసీదారుడు యాన్యుటీ చెల్లింపుల ఆప్షన్ ఎంచుకోవచ్చు. కాగా.. కనీస పెట్టుబడి రూ.1 లక్షగా నిర్ణయించింది. పాలసీ తీసుకున్న తర్వాత నెల నుంచే పెన్షన్ వచ్చేలా ఆప్షన్ ఎంచుకోవడానికి వీలుంది.

# టెస్లా కార్లకు వాడబోయే మేడిన్ ఇండియా టైర్లు

భారతదేశంలో టెస్లా కార్ల అమ్మకాలకు గ్రీన్ సిగ్నల్ వచ్చిన విషయం అందరికీ తెలిసిందే. టెస్లా కార్లు వేగం విషయంలో తన ప్రత్యేకతను చాటుకుంటూ ఉంటుంది. ఈ నేపథ్యంలో టెస్లా కార్లకు భారతీయ కంపెనీ టైర్లను వాడనున్నారు. చాలా కంపెనీలు టెస్లాకు టైర్లను సరఫరా చేసేందుకు ప్రయత్నించినా ఆ అవకాశం భారతీయ కంపెనీ సీయట్‌కు దక్కింది. అమెరికన్ ఎలక్ట్రిక్ వాహన తయారీదారు అయిన టెస్లా భారతదేశంలో తన వ్యాపార ప్రయాణాన్ని ప్రారంభించే దిశగా అడుగులు వేస్తోంది. టెస్లా భారతదేశంలో ఇప్పటికే నియామకాలను ప్రారంభించింది. ఏప్రిల్ నుంచి టెస్లా కార్ల విక్రయాలు భారత్‌లో షురూ కానున్నట్లు తెలుస్తోంది. ముందుగా ఢిల్లీ, ముంబైలలో టెస్లా కార్ షోరూమ్‌లు ఏర్పాటు చేయాలని టెస్లా నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. దీంతో మరికొన్ని మాసాల్లోనే టెస్లా కార్లు భారత ఎలక్ట్రిక్ వాహనాల మార్కెట్‌లోకి ఎంట్రీ ఇవ్వనున్నాయి. టెస్లా ప్రపంచంలోనే అత్యుత్తమ ఎలక్ట్రిక్ వాహనాలను తయారు చేస్తుందనే విషయం అందరికీ తెలిసిందే. ఆటోపైలట్, డాగ్ మోడ్, లూడిక్రస్ ప్లస్ మోడ్ వంటి ఫీచర్లు వినియోగదారులను ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా టెస్లా కార్లు స్పీడ్ విషయంలో ప్రత్యేక ఫ్యాన్ బేస్ ఉంది. అయితే ఇంత స్పీడ్ వెళ్లే టెస్లా కార్లకు భారతీయ కంపెనీ అయిన సీయట్ టైర్లను సరఫరా చేయనుంది. ఈ విషయాన్ని ఆర్‌పీజీ చైర్మన్ హర్ష్ గోయెంకా ఎక్స్‌లో ఒక పోస్ట్ పోస్ట్ చేశారు.



టెస్లా కంపెనీ టైర్ల విషయానికి వచ్చేసరికి చాలా కంపెనీల టైర్లను ఉపయోగిస్తుంది. టెస్లా అధిక పనితీరు గల వాహనం కాబట్టి కారులో ఉపయోగించే టైర్లు దాని ఎలక్ట్రిక్ పవర్‌ట్రెయిన్, అధిక టార్క్‌ను గరిష్ట భద్రత వంటి విషయాన్ని దృష్టిలో పెట్టుకుని టైర్లను ఎంపిక చేస్తూ ఉంటారు. టెస్లా టైర్లు ఎక్కువ రోజులు పని చేసేలా మందపాటి సైడ్‌వాల్‌లతో అధిక నాణ్యత రబ్బరుతో తయారు చేసే రేడియల్ టైర్లను ఉపయోగిస్తుంది. అనేక కంపెనీలు టెస్లా కోసం టైర్లను రూపొందించి అభివృద్ధి చేశాయి. వీటిలో పిరెల్లి, హాంకూక్, కాంటినెంటల్ ఉన్నాయి. 50 శాతం కంటే ఎక్కువ టెస్లా కార్లలో మిచెలిన్ టైర్లు ఉంటాయి. టెస్లా ఆమోదిత టైర్లు సైడ్‌వాల్‌పై టీ–మార్క్‌తో ఉంటాయి. టెస్లా స్పెసిఫికేషన్ల ప్రకారం మోడల్ పురోగతిని టీ–మార్క్ సూచిస్తుంది. ఈ నేపథ్యంలో మన దేశంలో తిరిగే టెస్లా కార్లకు భారతీయ కంపెనీ టైర్లనే వాడే అవకాశం ఉంది.

# మార్కెట్‌లోకి నయా ఈవీ స్కూటర్



భారతదేశంలోని ఆటోమొబైల్ మార్కెట్‌లో ఎలక్ట్రిక్ వాహనాల ట్రెండ్ బాగా నడుస్తుంది. ముఖ్యంగా టూవీలర్ మార్కెట్‌లో ఈ జోష్ భారీగా ఉంది. అయితే ఎక్కువ మంది ప్రజలు ఈవీ బైక్‌ల కంటే ఈవీ స్కూటర్లనే ఇష్టపడుతున్నారు. ఈ నేపథ్యంలో దేశంలో మరో కంపెనీ తక్కువ ధరతో నయా ఈవీను మార్కెట్‌లోకి లాంచ్ చేసింది. ప్రముఖ కంపెనీ బ్యాట్‌ఆర్‌ఈ ఎలక్ట్రిక్ మొబిలిటీ ప్రైవేట్ లిమిటెడ్ భారత మార్కెట్లో కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్‌ను విడుదల చేసింది. ఎల్‌ఓఈవీ ప్లస్ పేరుతో లాంచ్ చేసిన ఈ స్కూటర్ ధర రూ.69,999గా ఉంటుంది. ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ అధీకృత డీలర్ల వద్ద కొనుగోలుకు సిద్ధంగా ఉన్నాయి బ్యాట్ ఆర్‌ఈ ఎల్‌ఓఈవీ ప్లస్ స్కూటర్ మూడు రైడింగ్ మోడ్‌లతో ఆకట్టుకుంటుంది. ఈ స్కూటర్ ఎకో మోడ్‌లో గంటకు 35 కిమీదూసుకు పోతే కంఫర్ట్ మోడ్ 48 కిలోమీటర్ల వేగంతో దూసుకువెళ్తుంది. అయితే స్పోర్ట్స్ మోడ్‌లో మాత్రం సాధారణ స్కూటర్లలా గంటకు 60 కిలో మీటర్ల వేగంతో వెళ్లవచ్చు. స్కూటర్‌కు సంబంధించిన ఇన్ఫర్మేటివ్ స్పీడోమీటర్ ఆకట్టుకుంటుంది. బ్యాట్ ఆర్‌ఈ ఎల్‌ఓఈవీ ప్లస్ అమరాన్ బ్యాటరీతో వస్తుంది. 2 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్‌తో, 13 ఏఎంపీ ఛార్జర్ ఈ స్కూటర్ ప్రత్యేకతలు. అలాగే బ్యాటరీ, ఛార్జర్ రెండూ ఐపీ 67 రేటింగ్‌తో వస్తుంది. ప్రీమియం బ్యాటరీ 21700 సెల్స్‌ను ఉపయోగిచడం వల్ల దీర్ఘకాలిక పనితీరుతో వస్తుందని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. ఈ బ్యాటరీను కేవలం 2 గంటల 30 నిమిషాల్లోనే పూర్తిగా చార్జ్ చేయవచ్చు. అలాగే బ్యాటరీ, ఛార్జర్ రెండింటి పై 3 సంవత్సరాల వారంటీను కంపెనీ అందిస్తుంది. బ్యాట్ ఆర్‌ఈ ఎల్‌ఓఈవీ ప్లస్ క్రూయిజ్ కంట్రోల్, ఎల్‌ఈడీ ల్యాంప్స్ హిల్ హెల్డ్ అసిస్ట్, సీఏఎన్ – ఎనేబుల్డ్ కమ్యూనికేషన్ సిస్టమ్ వంటి లక్షణాలతో వస్తుంది. పార్కింగ్ మోడ్, 12 అంగుళాల అల్లాయ్ వీల్స్, కంబైన్డ్ డిస్క్ బ్రేక్ సిస్టమ్, శారీ గార్డ్ వంటి ఫీచర్లతో వస్తుంది. బ్యాట్ ఆర్‌ఈ ఎల్‌ఓఈవీ ప్లస్ స్కూటర్ 180 మి.మి గ్రౌండ్ క్లియరెన్స్‌తో వస్తుంది. బ్యాట్ ఆర్‌ఈ ఎల్‌ఓఈవీ ప్లస్ ఐదు రంగులతో అందుబాటులో ఉంటుంది. స్టార్ట్ బ్లూ, స్టార్మీ గ్రే, ఐస్ బ్లూ, మిడ్నైట్ బ్లాక్, పెర్ల్ వైట్ కలర్స్‌లో కొనుగోలుకు సిద్ధంగా ఉంటాయి. అమరాన్ అందించే అధునాతన బ్యాటరీతో నడిచే అత్యంత ఫీచర్లతో కూడిన తమ స్కూటర్ ఆకట్టుకుంటుంది. బ్యాట్ ఆర్‌ఈ ఎలక్ట్రిక్ మొబిలిటీ సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ నిశ్చల్ చౌదరి పేర్కొన్నారు. ఈ స్కూటర్ పట్టణ ప్రజలను దృష్టిలో పెట్టుకుని డిజైన్ చేశామని వివరించారు.

# స్పోర్ట్స్

# టీమిండియా ఓడినా.. 2027 వరల్డ్‌కప్ వరకు అతడే కెప్టెన్

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మను ఉద్దేశించి భారత మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. వన్డే వరల్డ్‌కప్–2027 వరకు హిట్‌మ్యాన్ సారథిగా కొనసాగే అవకాశం ఉందని అభిప్రాయపడ్డాడు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో రోహిత్ అసాధారణ విజయాలు సాధించాడన్న కైఫ్.. అతడు సమీపకాలంలో రిటైర్ అయ్యే ప్రసక్తి లేదని పేర్కొన్నాడు. కాగా టీమిండియా ప్రస్తుతం చాంపియన్స్ ట్రోఫీ–2025 తో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. పాకిస్తాన్ వేదికగా బుధవారం ఈ మెగా టోర్నీ మొదలుకాగా.. దుబాయ్‌లో భారత జట్టు తమ మ్యాచ్‌లన్నీ ఆడనుంది. తొలుత గురువారం బంగ్లాదేశ్‌తో తలపడనున్న రోహిత్ సేన.. ఆ తర్వాత ఫిబ్రవరి 23న పాకిస్తాన్, మార్చి 2న న్యూజిలాండ్‌లతో మ్యాచ్‌లు ఆడుతుంది.

### ఇదే ఆఖరి ఐసీసీ టోర్నీ?

ఇదిలా ఉంటే.. 37 ఏళ్ల రోహిత్ శర్మకు ఇదే ఆఖరి ఐసీసీ టోర్నీ కానుందంటూ సురేశ్ రైనా, ఆకాశ్ చోప్రా వంటి మాజీ క్రికెటర్లు అభిప్రాయపడుతున్నారు. అయితే, మాజీ బ్యాటర్ మహ్మద్ కైఫ్ మాత్రం ఇందుకు భిన్నంగా స్పందించాడు. చాంపియన్స్ ట్రోఫీ టోర్నీలో టీమిండియా ఓడిపోయినా రోహిత్ శర్మ భవిష్యత్తుకు ఢోకా ఏమీ ఉండబోదని జోస్యం చెప్పాడు.



### కోచ్‌లకే ఇబ్బంది.. రోహిత్ సేఫ్

ఈ మేరకు 'ఎక్స్' వేదికగా.. "కెప్టెన్‌గా రోహిత్ శర్మ సాధించిన విజయాలు అందరికీ సాధ్యం కాకపోవచ్చు. వన్డే ప్రపంచకప్–2023 ఈవెంట్లో టీమిండియాను ఫైనల్‌కు చేర్చాడు. ఆ తర్వాత మనవాళ్లు ఎక్కువగా వన్డే క్రికెట్ ఆడలేదు. ఆ దేవుడి దయ వల్ల ఇలా జరుగకూడదు.. కానీ ఒకవేళ టీమిండియా గనుక చాంపియన్స్ ట్రోఫీలో గొప్పగా రాణించకపోతే కోచ్‌లు మాత్రమే ఇబ్బందుల్లో పడతారు.

### అప్పటి దాకా అతడే కెప్టెన్

అయితే, రోహిత్ శర్మకు మాత్రం ఎలాంటి సమస్యా ఉండదు. టెస్టుల్లో చోటు విషయంలో స్పష్టత లేదు గానీ.. వన్డేల్లో మాత్రం అతడి స్థానాన్ని ఎవరూ ప్రశ్నించలేరు. ప్రస్తుతం అతడు ఫామ్‌లో ఉన్నాడు. ఇంగ్లండ్‌తో వన్డేల్లో విధ్వంసర సెంచరీ బాదాడు. జట్టుకు అద్భుతమైన క్లీన్‌స్వీప్ విజయం అందించాడు. బ్యాటర్‌గా వన్డేల్లో అతడి రికార్డు గొప్పగా ఉంది. సారథిగా విజయాల శాతం కూడా ఎక్కువే. అందుకే ఈ టోర్నమెంట్లో టీమిండియా కాస్త చెత్తగా ఆడినా.. ఓడినా జట్టులో అతడి స్థానం పదిలంగానే ఉంటుంది. 2027 వన్డే వరల్డ్‌ప్ వరకు అతడు కొనసాగుతాడు" అని మహ్మద్ కైఫ్ తన అభిప్రాయాలను పంచుకున్నాడు.

### చాంపియన్స్ ట్రోఫీ–2025లో పాల్గొంటున్న భారత జట్టు

రోహిత్ శర్మ(కెప్టెన్), శుబ్‌మన్ గిల్(వైస్ కెప్టెన్), విరాట్ కోహ్లి, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్(వికెట్ కీపర్), రిషభ్ పంత్(వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, మహ్మద్ షమీ, అర్ష్‌దీప్ సింగ్, రవీంద్ర జడేజా, వరుణ్ చక్రవర్తి.

## రంజీ సెమీ ఫైనల్.. శతక్కొట్టిన యశ్ రాథోడ్.. భారీ ఆధిక్యం దిశగా విదర్భ



ముంబైతో జరుగుతున్న రంజీ సెమీ ఫైనల్–2లో విదర్భ జట్టు భారీ ఆధిక్యం దిశగా దూసుకుపోతుంది. నాలుగో రోజు లంచ్ విరామం సమయానికి విదర్భ సెకెండ్ ఇన్నింగ్స్‌లో 6 వికెట్ల నష్టానికి 227 పరుగులు చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో లభించిన 113 పరుగుల ఆధిక్యం కలుపుకుని ప్రస్తుతం విదర్భ 340 పరుగుల లీడ్‌లో కొనసాగుతుంది. యువ బ్యాటర్ యశ్ రాథోడ్ (110 నాటౌట్) ఈ సీజన్‌లో ఐదో సెంచరీతో కదంతొక్కి విదర్భను భారీ ఆధిక్యం దిశగా తీసుకెళ్తున్నాడు. యశ్ రాథోడ్‌కు జతగా దర్శన్ నల్కండే (4) క్రీజ్‌లో ఉన్నాడు. 147/4 స్కోర్ వద్ద నాలుగో రోజు ఆటను ప్రారంభించిన విదర్భ.. కెప్టెన్ అక్షయ్ వాద్కర్ (52) సహా రెండు వికెట్లు కోల్పోయి 80 పరుగులు జోడించింది. విదర్భ రెండో ఇన్నింగ్స్‌లో అథర్వ్ తైడే 0, ధృవ్ షోరే 13, దనిశ్ మాలేవార్ 29, కరుణ్ నాయర్ 6, అక్షయ్ వాద్కర్ 52, హర్ష్ దూబే 1 పరుగు చేసి ఔటయ్యారు. ముంబై బౌలర్లలో షమ్స్ ములానీ 3, తనుశ్ కోటియన్ 2, శార్దూల్ ఠాకూర్ ఓ వికెట్ పడగొట్టారు. అంతకుముందు విదర్భ తొలి ఇన్నింగ్స్‌లో 383 పరుగులకు ఆలౌటైంది. ధృవ్ షోరే (74), దినిశ్ మాలేవార్ (79), యశ్ రాథోడ్ (54) అర్ధ సెంచరీలతో రాణించగా.. కరుణ్ నాయర్ (45), కెప్టెన్ అక్షయ్ వాద్కర్ (34) ఓ మోస్తరు స్కోర్లు చేశారు. అథర్వ తైడే 4, పార్థ్ రేఖడే 23, హర్ష్ దూబే 18, భూటే 11, యశ్ ఠాకూర్ 3 పరుగులు చేసి ఔట్ కాగా.. దర్శన్ నల్కండే 12 పరుగులతో అజేయంగా నిలిచాడు. ముంబై బౌలర్లలో శివమ్ దూబే ఐదు వికెట్లతో రాణించగా.. షమ్స్‌ములానీ, రాయ్‌స్టన్ డయాస్ తలో రెండు, శార్దూల్ ఠాకూర్ ఓ వికెట్ తీశారు. అనంతరం బరిలోకి దిగిన ముంబై తొలి ఇన్నింగ్స్‌లో 270 పరుగులకే ఆలౌటైంది. స్టార్ బ్యాటర్లు, టీమిండియా ప్లేయర్లు అజింక్య రహానే (18), సూర్యకుమార్ యాదవ్ (0), శివమ్ దూబే (0) దారుణంగా విఫలమయ్యారు. ఆకాశ్ ఆనంద్ (106) అద్భుతమైన పోరాటపటిమ కనబర్చి సూపర్ సెంచరీతో ముంబై పరువు కాపాడాడు. ఆకాశ్ ఆనంద్‌కు సిద్దేశ్ లాడ్ (35), శార్దూల్ ఠాకూర్ (37), తనుశ్ కోటియన్ (33) కాసేపు సహకరించారు. విదర్భ బౌలర్లలో పార్థ్ రేఖడే 4, యశ్ ఠాకూర్, హర్ష్ దూబే తలో 2, దర్శన్ నల్కండే, భూటే చెరో వికెట్ పడగొట్టారు. రంజీల్లో ముంబై 49వ సారి ఫైనల్‌కు చేరాలంటే ఈ మ్యాచ్‌లో తప్పక గెలవాలి.

## పాకిస్తాన్ చెత్త రికార్డు.. చాంపియన్స్ ట్రోఫీ చరిత్రలోనే తొలిసారిగా..




భారీ అంచనాలతో చాంపియన్స్ ట్రోఫీ బరిలోకి దిగిన పాకిస్తాన్ క్రికెట్ జట్టుకు ఆదిలోనే పరాభం ఎదురైంది. న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో అరవై పరుగుల తేడాతో చిత్తై ఓటమితో ఈ టోర్నమెంట్‌ను ఆరంభించింది. అంతేకాదు.. బుధవారం నాటి ఈ మ్యాచ్ సందర్భంగా రిజ్వాన్ బృందం టోర్నీ చరిత్రలోనే అత్యంత చెత్త రికార్డు ఒకటి నమోదు చేసింది. గత చాంపియన్స్ ట్రోఫీ–2017 ఎడిషన్‌లో విజేతగా నిలిచిన పాకిస్తాన్ ఈసారి ఈ ఐసీసీ ఈవెంట్ నిర్వహణ హక్కులు దక్కించుకుంది. వన్డే వరల్డ్‌కప్–2023లో కనీసం సెమీస్ చేరకపోయినా డిఫెండింగ్ హోదాలో ఈ మెగా టోర్నీకి అర్హత సాధించింది. ఆస్ట్రేలియా, భారత్, సౌతాఫ్రికా, న్యూజిలాండ్, అఫ్గనిస్తాన్, బంగ్లాదేశ్, ఇంగ్లండ్‌లతో కలిసి ఇందులో భాగం కానుంది.

### యంగ్, లాథమ్ సెంచరీలు

ఈ క్రమంలో ఆరంభ మ్యాచ్‌లో భాగంగా గ్రూప్–'ఎ'లో ఉన్న పాకిస్తాన్– న్యూజిలాండ్ కరాచీ వేదికగా తలపడ్డాయి. ఇందులో టాస్ గెలిచిన పాక్ కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ తొలుత బౌలింగ్ ఎంచుకోగా.. ఆరంభంలో కాస్త తడబడ్డా.. ఆ తర్వాత కివీస్ బ్యాటర్లు దంచికొట్టారు. ఓపెనర్ విల్ యంగ్ 113 బంతుల్లో 107 పరుగులతో దుమ్మురేపగా.. వికెట్ కీపర్ బ్యాటర్ టామ్ లాథమ్ అద్భుత అజేయ శతకం(104 బంతుల్లో 118లి రన్స్) సాధించాడు. ఇక ఆఖర్లో గ్లెన్ ఫిలిప్స్ 39 బంతుల్లో 3 ఫోర్లు, నాలుగు సిక్సర్ల సాయంతో 61 పరుగులతో చెలరేగాడు. ఫలితంగా న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో ఐదు వికెట్లు నష్టపోయి 320 పరుగులు సాధించింది. ఇక భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్తాన్‌కు కివీస్ బౌలర్లు ఆది నుంచే చుక్కలు చూపించారు. విలియం ఓరూర్క్ ఓపెనర్ సౌద్ షకీల్(6), వన్‌డౌన్ బ్యాటర్, కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్(3)లను సింగిల్ డిజిట్ స్కోర్లకే పరిమితం చేశాడు.

### పాక్ చెత్త రికార్డు

ఈ క్రమంలో మరో ఓపెనర్ బాబర్ ఆజం క్రీజులో నిలదొక్కుకునే ప్రయత్నంలో స్లో ఇన్నింగ్స్ ఆడాడు. ఫలితంగా ఈ వన్డే మ్యాచ్ పవర్‌ప్లే(తొలి పది ఇన్నింగ్స్)లో రెండు వికెట్ల నష్టానికి కేవలం 22 పరుగులే చేసింది పాకిస్తాన్. తద్వారా చాంపియన్స్ ట్రోఫీ చరిత్రలో పవర్‌ప్లేలో అత్యధికంగా మూడుసార్లు.. 25 కంటే తక్కువ సోర్లు నమోదు చేసిన తొలి జట్టుగా నిలిచింది. ప్రపంచంలో ఈ చెత్త రికార్డు సాధించిన టీమ్‌గా పాక్ చరిత్రకెక్కింది. ఇక పాకిస్తాన్‌కు సొంతగడ్డపై వన్డే చరిత్రలో పవర్‌ప్లేలో ఇదే అత్యల్ప స్కోరు కావడం గమనార్హం.



## అలా చేస్తే నన్ను విమర్శించే హక్కు మీకుంది

మాస్ కా దాస్ విశ్వక్ సేన్ ఇటీవలే లైలా మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. రామ్ నారాయణ్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద పెద్దగా రాణించలేకపోయింది. ఈ మూవీలో విశ్వక్ సేన్ లేడీ గెటప్‌లో అభిమానులను అలరించారు. అయితే ఈ చిత్రం రిలీజ్‌కు ముందే వివాదానికి దారి తీయడంతో కలెక్షన్లపై తీవ్ర ప్రభావం పడింది. దీంతో బాక్సాఫీస్ వద్ద వసూళ్ల విషయంలో తీవ్రంగా నిరాశపర్చింది. ఈ నేపథ్యంలో హీరో విశ్వక్ సేన్ తాజాగా ఓ లేఖ విడుదల చేశారు. అభిమానులు ఆశించిన స్థాయిలో సినిమాలు చేయలేకపోయానని ట్విటర్ వేదికగా వెల్లడించారు. విశ్వక్ సేన్ తన లేఖలో రాస్తూ..'అందరికీ నమస్కారం.. ఇటీవల నా సినిమాలు అందరూ కోరుకున్న స్థాయికి చేరుకోలేకపోయాయి. నా చివరి సినిమాకు వచ్చిన నిర్మాణాత్మక విమర్శలను పూర్తిగా అంగీకరిస్తున్నాను. నన్ను నమ్మి, నా ప్రయాణానికి మద్దతిచ్చిన నా అభిమానులకు.. నాకు ఆశీర్వాదంగా నిలిచిన వారికి హృదయపూర్వక క్షమాపణలు. నా ప్రాధాన్యం ఎప్పుడూ కొత్తదనం తీసుకురావడమే. కానీ.. ఆ ప్రయత్నంలో మీ అభిప్రాయాలను నేను గౌరవిస్తున్నా. ఇకపై నా ప్రతి సినిమా క్లాస్.. మాస్ ఏదైనా సరే అసభ్యత ఉండదు. నేను ఒక చెడు సినిమా తీస్తే.. నన్ను విమర్శించే హక్కు మీకు ఉంది. ఎందుకంటే, నా ప్రయాణంలో ఎవ్వరూ లేని సమయంలో నన్ను ప్రేమతో ముందుకు నడిపించింది మీరే' అని రాసుకొచ్చారు. 'అంతేకాకుండా నా కెరీర్ ప్రారంభం నుంచి నేను ఎంచుకున్న కథలను మీరు ఎంతగా ప్రేమించారో తెలుసు. ఇకపై కేవలం సినిమా మాత్రమే కాదు.. నా ప్రతి సన్నివేశం కూడా మీ మనసుకు తగిలేలా ఉండాలని నిర్ణయించుకున్నా. అంతే కాకుండా, నా మీద విశ్వాసం ఉంచిన నిర్మాతలు, పంపిణీదారులందరికీ నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. అలాగే నా కథానాయకులు, దర్శకులు, రచయితలు నాకు వెన్నెముకగా నిలిచి.. నన్ను మలిచిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు. మీ అందరి నిర్మాణాత్మక విమర్శలకు ధన్యవాదాలు.



## తారక్ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్.. నీల్ మొదలెట్టాడు

ఎన్టీఆర్ దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో ఓ సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. గతేడాది పూజా కార్యక్రమాలతో ఈ సినిమా మొదలైంది. అయితే ఇప్పటిదాకా సెట్స్ మీదకు వెళ్లలేదు. అయితే తాజాగా ఈ సినిమా షూటింగ్ మొదలు కాబోతుందని, ఎన్టీఆర్ లేని సన్నివేశాలు చిత్రీకరిస్తారని, వచ్చే నెల మొదటివారంలో ఎన్టీఆర్ సెట్‌లో అడుగుపెటతారని వార్తలొచ్చాయి. తాజాగా ఈ సినిమా రెగ్యులర్ షూట్ మొదలైనట్లు చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది.

"భారతీయ సినిమా చరిత్రలో ఒక మార్క్‌ని క్రియేట్ చేసేలా ఈ మట్టి ఎట్టకేలకు తన పాలనను స్వాగతించింది. ఎన్టీఆర్ – నీల్ సినిమా అధికారికంగా మొదలైంది. ప్రేక్షకులను అలరించేందుకు సరికొత్త యాక్షన్, వినోదం సిద్ధమవుతోంది" అని టీమ్ పేర్కొంది. చిత్రీకరణకు సంబంధించిన ఫొటోలు సైతం పంచుకుంది. ఫొటోలో ప్రశాంత్ నీల్ యాక్షన్ సన్నివేశాన్ని డైరెక్ట్ చేస్తూ కనిపించారు. ఎన్టీఆర్ ఇంకా ఈ చిత్రీకరణలో భాగం కాలేదని తెలుస్తోంది. తారక్ హీరోగా నటిస్తున్న 31వ చిత్రమిది. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. పీరియాడిక్ మాస్ యాక్షన్ డ్రామాగా రూపొందనుంది. రుక్మిణీ వసంత్ హీరోయిన్‌గా సందడి చేయనుంది. టొవినో థామస్ కీలక పాత్రలో కనిపించనున్నారు. వచ్చే ఏడాది జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రానుందీ సినిమా.



## డాకు మహారాజ్ బ్యూటీకి అన్యాయం? నిజమేంటంటే?

సంక్రాంతి హిట్ బొమ్మ డాకు మహారాజ్ మరికొద్ది గంటల్లో ఓటీటీలోకి రానుంది. నందమూరి బాలకృష్ణ హీరోగా నటించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ.150 కోట్లకు పైగా రాబట్టింది. థియేటర్‌లో అదరగొట్టిన ఈ చిత్రం శుక్రవారం (ఫిబ్రవరి 21న) ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో రిలీజ్ కానుంది. అయితే ఇటీవల ఓటీటీ రిలీజ్ డేట్ పోస్టర్‌లో ఊర్వశి రౌతేలాను మిస్ చేయడంతో ఫ్యాన్స్ ఫైరయ్యారు. దీంతో మరో పోస్ట్‌లో ఊర్వశి రౌతేలా సహా డాకు మహారాజ్ మూవీలో నటించిన ప్రధాన పాత్రలు అందరూ ఉండేలా జాగ్రత్త తీసుకున్నారు.

ఊర్వశి రౌతేలా ఈ మూవీలో కేవలం ఐటం సాంగ్‌లో ఆడిపాడటమే కాకుండా ఓ కీలక పాత్రలోనూ నటించింది. ప్రతి ప్రమోషనల్ ఈవెంట్‌కూ హాజరైంది. సినిమా కోసం ఎంతో కష్టపడ్డ ఆమెకు మరోసారి భంగపాటు ఎదురుకానుందట! ఆమె నటించిన సీన్లు ఓటీటీలో కనిపించవంటూ ప్రచారం జరుగుతోంది. ఊర్వశి నటించిన సన్నివేశాలను నెట్‌ఫ్లిక్స్ నిర్దాక్షిణ్యంగా తొలగిస్తోందని రూమర్లు వ్యాపిస్తున్నాయి. ఈ ప్రచారంపై అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సినిమా కోసం ఎంతో కష్టపడిందని, ప్రతి ప్రమోషన్‌కు హాజరైందని, అలాంటి తనకు ఎందుకింత అన్యాయం చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు. అయితే ఆ ?ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని తెలుస్తోంది. థియేటర్‌లో ఉన్న ఫుటేజ్ మొత్తాన్ని యథాతథంగా ఓటీటీలోనూ విడుదల చేస్తున్నారట. అంటే ఊర్వశితో బాలయ్య నటించిన సన్నివేశాలు, డ్యాన్స్ స్టెప్పులు ఓటీటీలోనూ చూడొచ్చన్నమాట! డాకు మహారాజ్ సినిమా విషయానికి వస్తే.. బాబీ డైరెక్ట్ చేసిన ఈ చిత్రంలో ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్, బాబీ డియోల్ ప్రధాన పాత్రలు పోషించారు. తమన్ సంగీతం అందించాడు.






## తొలి సినిమానే ప్రయోగం.. యంగ్ డైరెక్టర్ సాహసం!

సాధారణంగా తొలి సినిమా అంటే సేఫ్ జోన్‌లో ఉండేందుకు ట్రెండింగ్ సబ్జెక్ట్‌ను ఎంచుకొని పాత పద్దతినే ఫాలో అవుతారు నూతన దర్శకులు. కానీ కొద్ది మంది మాత్రమే తొలి సినిమాతోనే ప్రయోగం చేస్తారు. ఆ లిస్ట్‌లోకి యంగ్ డైరెక్టర్ గంగ సప్తశిఖర కూడా వస్తాడు. ఆయన దర్శకత్వం వహించిన తొలి సినిమా 'ది డెవిల్స్ చైర్ జబర్దస్త్ ద్వారా జనాల్లోకి వెళ్లిన అదిరే అభి హీరోగా నటిస్తున్నాడు. ఈ హారర్ సినిమా కోసం అప్డేటెడ్ ఏ ఐ టెక్నాలజీ ఉపయోగించాడట డైరెక్టర్. కాన్సెప్ట్‌తో పాటు మేకింగ్ కూడా డిఫరెంట్‌గా ఉండబోతుందట. గతంలో ఆయన తెరకెక్కించిన షార్ట్ ఫిలిమ్స్ ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో పాటు పలు అవార్డులను తెచ్చిపెట్టాయి. లిమిటెడ్ బడ్జెట్‌లో డిఫరెంట్ కాన్సెప్ట్ ఓరియెంటెడ్ ఫిలిమ్స్ తియ్యగల సత్తా ఉన్న దర్శకుడిగా గుర్తింపు పొందాడు. 'ది డెవిల్స్ చైర్'ని కూడా అదే తరహాలో డిఫరెంట్‌గా తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతుంది. హీరోగా నటించిన అభి కూడా దర్శకుడి ప్రతిభపై ప్రశంసలు కురిపించాడు.'ది డెవిల్స్ చైర్ అనే టైటిల్ అన్ని భాషలకు యాప్ట్‌గా ఉంటుంది. మనిషికి ఉండే దురాశ మీదే ఈ చిత్రాన్ని తీశాం. మంచి కాన్సెప్ట్‌తో పాటు మంచి సందేశం ఇచ్చేలా దర్శకుడు గంగ సప్తశిఖర ఈ చిత్రాన్ని తీర్చిదిద్దాడు. ఈ చిత్రం అందరినీ భయపెట్టేలా ఉంటుంది' అని అన్నారు. 'ది డెవిల్స్ చైర్'చూసిన ప్రతీ ఒక్కరినీ హంట్ చేస్తుంది. డెవిల్ మీ ఇంటికి వస్తుంది. మంచి కంటెంట్‌తో ఈ చిత్రం రాబోతోంది. కావాల్సినంత డ్రామా, వినోదం ఉంటుంది' అని దర్శకుడు గంగ సప్త శిఖర అన్నారు. ఫిబ్రవరి 21న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ చిత్రంతో పాటు %ఔ/హ% అనిర్వేష్ చిత్రానికి కూడా గంగ సప్తశిఖర దర్శకత్వం వహించారు. జబర్దస్త్ రాంప్రసాద్ ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రం విడుదలకు సిద్ధంగా ఉంది.

## రెహమాన్ ప్లస్సా మైనస్సా



దేశవ్యాప్తంగా సంచలనాత్మక వసూళ్లతో దూసుకుపోతున్న చావా విషయంలో కొంత అసంతృప్తి రేగుతున్న అంశాల్లో ఏఆర్ రెహమాన్ సంగీతం ఒకటి. చాలా ముఖ్యమైన ఎపిసోడ్స్ సరైన రీతిలో ఎలివేట్ అయ్యేలా బిజిఎం ఇవ్వలేకపోయారని మ్యూజిక్ లవర్స్ అభిప్రాయపడుతున్నారు. మెచ్చుకుంటున్న వాళ్ళు లేకపోలేదు కానీ ఆయన స్థాయి ఇందులో లేదన్నది ప్రధానంగా వినిపిస్తున్న కామెంట్. హిస్టారికల్ బ్యాక్ డ్రాప్ ఉన్న సినిమాలకు రెహమాన్ బెస్ట్ ఏదని చెప్పుకోవాల్సి వస్తే ముందుగా గుర్తొచ్చేది జోధా అక్బర్. పాటలు, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ దేనికవే సాటి అనేలా దర్శకుడు అశుతోష్ గోవరికర్ విజన్ ని నిలబెట్టాయి. అంతకు ముందు జుబేదా, కొచ్చాడయన్, మంగళ్ సింగ్, పొన్నియిన్ సెల్వన్, మోహెంజదారో లాంటి చారిత్రాత్మక సినిమాలకు సంగీతం అందించిన రెహమాన్ దేనికీ అవుట్ స్టాండింగ్ ఆల్బమ్ ఇవ్వలేదనేది ఒక వర్గం వాదన. ది లెజెండ్ అఫ్ భగత్ సింగ్ లాంటి ఒకటి రెండు మాత్రమే కొంత వర్కౌట్ అయ్యాయి. అయినా వింటేజ్ రెహమాన్ మనకు వినిపించి సంవత్సరాలు గడిచిపోతున్న టైంలో చావాకు ఇచ్చింది డీసెంట్ వర్కనే చెప్పాలి. కాకపోతే మళ్ళీ మళ్ళీ వినాలనిపించేలా పాటలు లేకపోవడం కొంత నిజమే అయినా మూడు దశాబ్దాల తర్వాత కూడా లెజెండరీ మ్యుజిషియన్ నుంచి ఇంతకన్నా ఆశించడం కరెక్ట్ కాదు. ఇదంతా పక్కనపెడితే ఏఆర్ రెహమాన్ నెక్స్ట్ చేయబోయే సినిమా రామ్ చరణ్ 16. మూడు సాంగ్స్ రికార్డింగ్ కూడా అయిపోయింది. అసలే టాలీవుడ్ స్ట్రెయిట్ సినిమాలకు హిట్ ఇవ్వలేదనే నింద రెహమాన్ మీద ఎప్పటి నుంచో ఉంది. సూపర్ పోలీస్, గ్యాంగ్ మాస్టర్, నాని, నీ మనసు నాకు తెలుసు, కొమరం పులి, సాహసం శ్వాసగా సాగిపో లాంటివన్నీ సోసోగా ఆడాయి. ఏ మాయ చేశావే మాత్రమే హిట్ అయ్యింది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com